# ప్రకటన.

సమస్త విద్యలకు నాలవాలంబై, సమస్త దేశముల వారిచేతను కొనియాడబడుచున్నది మన మాతృభాషయగు సంస్కృతభాషయె.

అట్టి మనభాష మనకు దురవగాహమైపోవుటయు నందరకును విశదమె. ఇందుకు గారణమేమన! మనదేశము విదేశజనాధీనమై యుండుటచేతను, ఈభాషాజ్ఞాన ముపాధిసంపాదనకు సాధనము కాక పోవుటచేతను, మనలో చాలమంది కుపాధులు తక్కువగనుండుట చేతను, పాశ్చాత్యవిద్యాగంధము ప్రబలినకొలది ప్రభుసమ్మతములైన శాసనముల కుపపత్తినిఁ జెప్పినగాని ఆశాసనములను గౌరవించు లోకము కాకపోవుటచేతను అట్టి క్లిష్టవిషయములకు యుక్తాయుక్తముగ నుపపత్తిని జెప్పు పండితులరుదై పోవుటచేతను, సమస్త విద్యారత్న గర్భయగు మనభాషయు, అందలి గంభీరార్థావ బోధకములగు మన సనాతన ధర్మములన్నియు, క్రమశః క్షీణించుచున్నవి. జనులందరును స్వతంత్రులై యథేచ్ఛగ సంచరించుచున్నారు.

ఇట్టి చిక్కును తొలగించుటకై మేమొక సంఘముగనేర్పడి, పండితుల సహాయమును దీసికొని, “ శ్రీ లలితా గ్రంథమాలా ” యను పేరున కొన్ని ముఖ్య గ్రంథములను, దేశభాషలలో ప్రకటించ జూచుచున్నాము. అట్టి సందర్భములో మాకుదొరికిన గ్రంథములలో ఈ మణిద్వీపమనునది మొదటిది. ఇదియు మాయుద్యమమున కనుకూలించునదియె. కనుక దీనిని ముందు ప్రచురించితిమి.

దీనియందు, మనవిద్యలన్నియు శ్రుత్యనుసారముగ ప్రస్తుత నాగరికుల కనుకూలించునటుల యుక్తా యుక్తముగ వివరించబడినవి. దీనినిగురించి పండితులందరును వారి వారి ఆమోదపూర్వకమైన

యాశీర్వచనముల నిచ్చియున్నారు. వాటిలో కొన్నిటి నిందు ప్రచురించితిమి. చూచినమీఁదనే విశదముకాఁగలవు.

దీనిఉత్పత్తి. ఈగ్రంథకర్త 1908 సంవత్సరములో మైసూరు గ్రామములో తానుద్యోగ ప్రతిబంధితుఁడై యుండు కాలములో తన విరామకాలమును గ్రంథరచనకై వినియోగించుచూ " My leasure hours " అను పేరున దీనిని వ్రాసెను

తరువాత " Sketch book " అనుపేరున 1920 సంవత్సరములో Burdwan, Bengal Presidency లో క్షేటకదర్శనమను గ్రంథమును వ్రాసెను.

ఇది జ్యోతిశ్శాస్త్రమందలి జాతకభాగమునుగూర్చి చెప్పునట్టి నిదర్శనగ్రంథము, ఆంధ్రతాత్పర్యసహితము, దీనియందు గ్రహవిభాగము, కేంద్రకోణవిభాగము, భావవిభాగము, రాశివిభాగము, మొదలగు నంశములన్నియు అనుభవసిద్ధముగ బహు స్పష్టముగ జెప్పబడియున్నవి. ఇది పెద్ద వృత్తములతో శాస్త్రమంతయు ముఖస్థముగ నుండునటుల నూతనముగ వ్రాయబడినది. ఉత్తరకాలామృతమును పోలియుండును దీనియందుదాహరణముగ నీయబడిన అనేకవందల జాతకములను భవములోనున్నవి నిదర్శనముగ నీయబడియున్నవి. దీనియందుగల విశేషమిదియొకటి. ఇట్టి నిదర్శనములుగ నీయబడిన జాతకములు లేకపోవుటచేతనే యీశాస్త్ర మపయశస్సు పాలగుచున్నది. అట్టి లోపము నివర్తించుటకే ఈగ్రంథకర్త ఈగ్రంథమును తిర్గి వ్రాసెను.

మూఁడవది " అసందర్భ సంధ్యాసందర్భము " ఇదిసంధ్యావందనముపై చక్కని విమర్శ. దీనికిదివరకు భాష్యము లెన్నియో గలవుగాని విమర్శలేదు. అట్టిలోపమును భర్తీచేసి, దాని యావశ్యకతను తేటతెల్లముగ జెప్పును. దీనినామూలాగ్రముగ చూచినవారెవరును సంధ్యావందనముచేయక యుండరని మాదృఢనమ్మకము.

మరియు సర్వతంత్ర స్వతంత్రుడగు ఈ గ్రంథకర్త తాను చిన్నతనమునుండియు అభ్యసించుచు వచ్చిన శాస్త్రములనన్నిటిని, సుఖబోధకముగ నుండునటులను, శాస్త్రబాహుళ్యము లేకుండగను, యుక్తియుక్తముగను, విరళముగను తెనిగించెను. వాటిలో, సాంఖ్య సూత్రములును, వేదాంతసూత్రములును, యోగసూత్రములును, ధర్మసూత్రములును మొదలైనవి కలవు. వాటినన్నిటిని ప్రచురించ వలయునని మేముకోరగా, లోకములో గ్రంథములు తక్కువాయెనా యని విసుకుజెంది పరిత్యజించితినని చెప్పిరి. వీటినిగూడ మేము క్రమముగ ప్రచురింప జూచుచున్నాము.

కనుక, విద్యాభిమానులైన ధనాధికులందరును, మాకుదోడ్పడి మాప్రయత్నము నిరంతరాయముగ సాగించి ధర్మసంస్థాపనచేయ ప్రార్థించుచున్నాము.

ఈమా ప్రథమోద్యమమునందు వాక్సహాయమును, ధనసహాయమును చేసిన మామిత్రవర్గమున కెంతయు కృతజ్ఞులము.

ఈపుస్తకములను కోరువారు ఈక్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

Apply to :—

**JAMMALAMADAKA BROTHERS,**

PUBLISHERS OF

**Sri Lalita Grandha Mala Series,**

*(RAMARAOPETA)* **COCANADA.**

*East Godavari District.*

# OPINIONS

I heard portions of the work Manidwipam kindly read out to me by the author Brahmasri Jammalamadaka Suryanarayana Sastriar.

The story is taken from the Devi bhagavatam and the author has given it a new & interesting setting. The similes adopted by him are apt and taken from mordern sciences. The author is to be congratulated in expounding high philosophical truths in such flowing and easy verse. I have no doubt that the book deserves the cereful perusal of all interested in Indian Philoscphy.

VIZIANAGRAM.
30—6—1931.

(Sd.) P. V. RAMANUJA SWAMI, M. A.,
*Principal,*
Mhaarajah's Sanskrit College:

---

I have read with great interest the work entitled "Manidwipa" written in verse by my friend Brahmasri Jammalamadaka Suryanarayanasastriar, Though an Engineer by profession, he is a sound and good Sanskrit scholar. He has a knowledge of yoga and Mantra-sastras which is not orddinarly found. Like the eminent poet Lord Tennyson he attempted to give a poetic expression to current scientific ideas and his success in putting flowing and melliflous verse abstruse philosophic and scientific truths is noticeable. In these days when Hindus do neither find time nor have a desire to study Sanskrit, it is rare to find a scholar-poet of his attainments. He deserves the heartiest congratulations of all interested in Sanskrit studies, for writing this charming work "Manidwipa".

VIZIANAGKAM:
3—4—1931

(Sd.) K. Raugachari, M. A. B. L.,
Prof. Maharajah's College
&
Member of the Senate, Academic Council,Andhra University.
& Municipal Chairman,

"'MANIDWIPA' by M. R. Ry. J. Suryanarayana garu is an allegorical poem in Sanscrit, setting forth the need of practical worship and not mere theoretic knowledge of the Supreme. It is written in flowing, easily-understood, sanscrit verse. The style is attractive; and the descriptions picturesque. The metaphors the author employs are not conventional, but modern and novel, often revealing the author's knowledge of modern science and wide observation and experience of men and things. The central theme of the work is 'Advaitic' philosophy, treated in a popular way, with 'Devi', as the central figure and 'Siva', her supreme Consort, the expounder of the problem of life and means of final beatitude. In my view, the auther has succeeded in bringing INDIAN PHILOSOPHY from her lofty and sometimes unreachable heights, to within the grasp of the young and the curious, who should find 'Manidwipa'. an entertaining work, teaching the lofty truths of the 'Upanishads', and making them understandable witout effort. Sanscrit, though the most appropriate medium for the author's thoughts, is not probably within the grasp of many. In a Telugu version, "MANIDWIPA" is bound to be a very popular, useful and instructive work.

Vizianagaram } (sd.) N. Venkataraman, M. A.
19—6—31 } Professor of Philosophy, Maharajah's College,

---

ఇయం మణిద్వీపవర్ణనా మయాదృష్టా. అభ్యర్హితా ఏవ విషయా స్సర్వత్ర దృశ్యంతే. బుద్ధిమద్భి ర్దేశీభక్తైశ్చ అవశ్య మస్యాః ప్రచారః కర్తవ్యః

విజయనగరం } ముడుంబై నరసింహాచార్యస్వామి,
22-5-1919 } వీరు విజయనగరాస్థాన పండితులు.

శ్రీమత్పరదేవతాయైనమః.

బ్రహ్మశ్రీ జమ్మలమడక సూర్యనారాయణ శాస్త్రిగారిచే వ్రాయబడిన మణిద్వీపమను, సంస్కృతికావ్యము నామూలాగ్రముగ జూచితిమి. కవిత్వము ధారాళమై, భావగాంభీర్యము గలదియై, రసవంతమై, మృదుపద గుంభితమై యలరారుచున్నది. గ్రంథమును జదువునప్పుడు, హృదయమునాకర్షించి, మణిద్వీపమున జేర్చి పరదేవతాదర్శనానందమును కలిగించుటలో నతిశయోక్తి లేదు. ఈగ్రంథము సందేహావిషయములై యున్న, యనేక శాస్త్రాంశములను, నిర్మలముగా చర్చించి, యనుభూతమార్గము నుపదేశింపుచున్నది. గ్రంథములోని ప్రత్యంశము వీరు స్వానుభవముచే సాధించినదేగాని, శుకానువాదముగాజెప్పిన దించుకేనియులేదు. ఈగ్రంథమభ్యాసకులకు, నుపాసకులకు చింతామణియనవచ్చును. శాస్త్రార్థములను సులభముగా హృదయమున కంటునట్లుచేయుట వీరికి సహజము. యేక్లిష్ట విషయమయినను నేర్పున సరళధారలో వ్రాయుట వీరిసొమ్మని చెప్పవచ్చును. ఇది పూర్వసుకృతఫలముగాని తెచ్చిపెట్టికొనినది కాకపోవుటచేతనే సర్వాత్మనా శోభిల్లుచున్నది.

బొబ్బిలి
22-4-31

ఆకెళ్ళ సూర్యనారాయణశాస్త్రి
సంస్కృతపాఠశాలాప్రధానోపాధ్యాయులు.

సాహిత్యశిరోమణి

కొల్లూరి మహాదేవశర్మ
సహోపాధ్యాయులు.

బ్రహ్మశ్రీ జమ్మలమడక సూర్యనారాయణగారు శ్రీమద్దేవీ భాగవతమందలి మణిద్వీపవర్ణన ననుసరించి రచించిన 'మణిద్వీపమను' గ్రంథమును, నేనామూలచూడముగ జదివితిని. ఇందు బ్రధానముగ యోగశాస్త్రముయొక్కయును, మంత్రశాస్త్రముయొక్కయును, సంగీతశాస్త్రము మొదలగు నితరశాస్త్రములయొక్కయును, ననేక సాంప్రదాయములను సయుక్తికముగ వీరు చేర్చిరి. దీని మూలమున నీ గ్రంథము విద్వజ్జనగోష్ఠిలో బ్రశంశనీయత గాంచునని నేతలంచుచున్నాను.

విజయనగరం
15-7-31.

మహామహోపాధ్యాయ
తాతా సుబ్బారాయుడుశాస్త్రి

సంస్కృతకళాశాలా ప్రధానోపాధ్యాయులు.

శ్రీమద్బ్రహ్మజమ్మలమడక వంశ భూషణైర్బ్రహ్మశ్రీ సూర్యనారాయణశాస్త్రిభిర్విరచితం మణిద్వీప నామక మతిమనోహరం కావ్యరత్నం, కృపయా తైరేవస్వయం సాదరంశ్రావితం. సరళమృదులభణితిరస్యకవేస్సర్వత్రాస్మిన్కావ్యే పరిస్ఫురతి. మంత్రశాస్త్రప్రతిపాదితాని బహూని శ్రీవిద్యారహస్యాని, నవేదాంతార్థవిరుద్ధానీతి సమర్థయితుం కృతప్రయాసో యం కవిః. కౌలాచారధర్మపద్ధతేరపి సమాదరణీయతా తత్రతత్రసూచితా. 'కౌళోధర్మః కస్యనానప్రియంభవతీ'తి వాక్యమిదానీం స్మృతిపథమవతరతి.

సుప్రసిద్ధ దర్శన విముఖానాం కేషాంచి దాధునికా నామపి తత్వమార్గదర్శనే సాక్షాన్మణిదీప ఏవేయం మణిద్వీప ఇతివక్తవ్యం.

అస్యకావ్యస్యాంధ్రానువాదః కర్తవ్య స్సంస్కృతభాషానభిజ్ఞానామాంధ్రాణాం సుఖబోధాయేతివిజ్ఞాపయె

పార్వతీపురం
10-5-35.

మహోపాధ్యాయః
ఆచంట వెంకటరామ సాంఖ్యాయనశర్మ,
ప్లీడరు.

శుభం.

సుధాబ్ధౌ నందనోద్యానే మణిద్వీపస్య మధ్యగాం
బాలార్కమండలాభాసాం చతుర్బాహుం త్రిలోచనాం
పాశాంకుశశరాం చాపం ధారయంతీం శివాంభజే॥

ఇహఖలులోకే సకలజగజ్జన నావనాది లీలాంతరంగః శ్రీ పరమేశ్వరః మహామోహాంధకూప చంక్రమణపర్యాకుల లోకానుగ్రహ జిఘృక్షయా శ్రీమచ్ఛంకరాచార్యసర్వ్యా ద్యాత్మనా నిజాంశేనావతీర్య శ్రీమచ్ఛారీరకమీమాంసోప నిషద్గీతాసహస్రనామస్తోత్ర సనత్సుజాతీయభాష్యాదిప్రణయనవ్యాజేన సాధుజనాన్ కృతార్థయన్, తత్రతత్ర దేవతాయతనయంత్రోద్ధారాదిభిరనితరసాధ్యైః కర్మభి రఖిలజగతాం విస్మయమాదధానో నిఖిలబుధజనాభివంద్యదేవతాస్తోత్రకదంబకలనేన ప్రణతజనాన్కృతార్థయన్ పరమపురుషార్థసంపాదనధురీణాన్ ముముక్షూణాం శ్చానందయన్నాస్తే।

అద్యఖలు శ్రీమత్కౌండిన్యసగోత్ర జమ్మలమడకోపనామకసూర్యనారాయణశర్మవర్యాః

సైవేహవాణీ జనతాపహారిణీ। సుధారిణీ సంసృతి సింధు తారిణీ।
యానంతనామావళి పుణ్యహారిణీ సకలత్సదైర్యద్యపిసావికారిణీ॥

ఇత్యభియుక్తోక్తిమవష్టభ్య రసాత్మక కావ్యస్యైవ కావ్యత్వేన ధర్మప్రాప్తిశ్చ శ్రీమత్పరమేశ్వర చరణారవింద స్తవాదినాకావ్యేన.

‘ఏకశ్శబ్ద స్సుప్రయుక్త స్సమ్యక్ జ్ఞాతస్స్వర్గేలోకే కామధుగ్భవతీతి వేదవాక్యైశ్చ, సుప్రసిద్ధైవేతి నిశ్చిత్య శ్రీమన్మణిద్వీప వర్ణనద్వారా శ్రీమత్పరాభట్టారికాం పరమేశ్వరీమారాధ్య స్వయంతీర్త్వా పరాంస్తారయితుకామాః మణిద్వీపవర్ణనాత్మికాం స్తుతిమతల్లి

కాంసమచీకరన్. సాచేయంస్తుతిః మృదుపదబద్ధాఅర్థగాంభీర్యయుక్తా పఠనశ్రవణమననాదినా భక్తాన్పురుషార్థేషు ప్రవర్తయంతీపరమేశ్వరీం ప్రీణయతి—తస్మాదుపాదేయమేవ మణిద్వీపవర్ణనం. తచ్చేదంవినా ముద్రణం సకలవిద్వద్భక్తజనమనోగోచరం నభవతీతిమయాతత్రతత్ర సంశోధ్యముద్రాపయిత్వా ప్రకాశితం

ప్రార్థయే విద్యారసికాన్ మహాశయవరా న్గుణదృష్ట్యా౽త్రన యనార్పణానుగ్రహద్వారా గ్రంథకర్తు ర్మమచ పరిశ్రమసఫలీకరణా యేతి శం.

విజయనగరం. }
30-3-31. }

రుద్రాభట్ల రామశాస్త్రి.
సంస్కృతపాఠశాలోపాధ్యాయులు.

---

ఓం

మహాశయాః !

పర్యవేక్షితోఽయం మయా మణిద్వీపాఖ్యో గ్రంథః. అస్యచ మహాపురాణాంతర్గత దేవీభాగవత ప్రతిఖ్యాత మితివృత్తం. కలిగత పరదేవతావిషయక రతిభావస్య ప్రాధాన్యేన వివక్షణా ధ్వనిత్వం. పరమేశ్వరీదివ్యాభిభూతే ర్మణిద్వీపముక్తిమండపాదే ర్యత్రవిషయస్య సత ప్రమోపనిబద్ధా త్సత్కావ్యత్వం. పునశ్చ సాంఖ్యయోగాది దర్శనవిష యాశ్చ కౌశలేనోపనిబద్ధా భూయసా దృశ్యంతే.

తాదృశానాంచ విషయాణాం లోకానుగుణ్యేన సన్నివేశద ర్శనా త్కావ్యనిర్మితి హేతుభూత లోకశాస్త్రకావ్యాద్యవేక్షణాదిక మతినిపుణ మున్నేతుం శక్యతే.

ఉమామహేశ్వర సంవాద ముఖేనోపక్రమా త్పురాణచ్ఛా యాచ దృశ్యతే.

అతస్సదిదం కావ్యం జీయా దాచంద్రతారక మిత్యేశం.
ఇత్థంనివేదయితా సంస్కృతకళాశాలా వ్యాకరణాలంకారా ధ్యాపకః.

సౌమూరోపనామకో వెంకటశాస్త్రి.
విజయనగరం, 15-3-31.

---

శ్రీయుత జమ్మలమడక సూర్యనారాణాభిధ స్తత్వదర్శీ చిర కాలానుష్ఠితా౽నశనవ్రతపూర్వకపరదేవతారాధనః శ్రీపరదేవతాప్రసాదలబ్ధతత్వజ్ఞానో లోకానుజిఘృక్షయా 'మణిద్వీపాఖ్యం గ్రంథ మకరోత్. కృత్వాచ ఆపరితోషాద్విదుషా మిత్యాద్యభి యుక్తోక్త్యా విద్వత్పరితోషపూర్వక సాధుత్వ నిర్ణయాయమహ్యామిమ మదాత్ ..................... తేనాహ్యమందానందకందళితహృదయారవింద స్తతోప్యధికతర పాండిత్యప్రదానేన పరమేశ్వర స్తమనుగృహ్ణాత్వితి శతకృత్వ స్సహస్రకృత్వ స్సంప్రార్థయె.
ఏవంవిజ్ఞాపయితా సంస్కృతకళాశాలాన్యాయమీమాంసా౽ధ్యాపకః
గంటి సూర్యనారాయణశాస్త్రి,
విజయనగరం, 20-3-31.

శ్రీ జమ్మలమడక సూర్యనారాయణశాస్త్రిణా విరచితం 'మణి ద్వీపం' నామగ్రంథమహం ...................................
ఏతద్గ్రంథరచనాతు అత్యుదారాశయపరిపూర్ణతయా గ్రంథకర్తురేవవ్యాఖ్యా మపేక్షతఇతి మదాశయః. ఏతద్గ్రంథద్వారా శ్రీశాస్త్రి వర్యశ్చ పరంఖ్యాతింగత్వా పుత్రపౌత్రాభివృద్ధ్యాచిరంవర్ధతు.
విష్ణుదాసః, దివాన్బహద్దూర్,
విజయరాపురపు అనంతరామః
Retired Dewan of Vizianagram Samasthanam.
4-4-31.

## శ్రీమత్పర దేవతాయైనమః.

## మణిద్వీప వివరణముం గూర్చిన పలుకు.

బాల్యమాదిగ నాకుఁ బరిచితులును బూజ్యులును నగు బ్రహ్మశ్రీ జమ్మలమడక సూర్యనారాయణ శాస్త్రిగారి కృతమగు నీమణిద్వీపమును వీరు ప్రారంభించిన దాదిగ నేను జూచుచునే యుంటిని. నేను విద్యాసముద్రులు బ్రహ్మశ్రీ భమిడిపాటి అచ్యుతరామసోమయాజి పూజ్యపాదములతో దర్శన గ్రంథముల నభ్యసించిన పిమ్మట నీగ్రంథకర్త ప్రీతిభావిశేషము నాకు బోధపడినది. వీరి త్రివిధమయమను ప్రవర్తనము సమన్వయజ్ఞానము సత్యద్యోతములగుటచే నీమణిద్వీపగ్రంథములో వీరనుభవపూర్వకముగ వ్రాసిన విషయములను వీరిముఖముననే గ్రహించి జ్ఞానవిద్యయందలి సందేహములను దొలఁగించుకొని శాస్త్రవిషయముల ననుభవమున నెఁ దెచ్చుకొని ధన్యుఁడనైతిని.

ప్రజోత్పత్తి సంవత్సరారంభమున మేముభయులము బ్రహ్మశ్రీ మహోపాధ్యాయ ఆచంట వేంకటరాయసాంఖ్యాయనశర్మ గారిని దర్శించి తత్సమ్ముఖమున నీగ్రంథమును వినిపించితిమి. వారు చాలసంతోషించి దీని కాంధ్రమున వివరణమువ్రాయ నన్నాజ్ఞాపించిరి. గ్రంథకర్తయుద్దేశమునదియే కాని శుకానువాదముగ శాస్త్రముల నభ్యసించిన నేనీమహాకార్యమునకుఁ దలపడుట సాహసకృత్యమని భయపడితిని. హాస్యాస్పదుఁడ నగుదునేమో యని సంశయించితిని. కాని గ్రంథకర్త నాకు బోధించినరీతిని వారి వాక్యములనే సందర్భముగఁ గూర్చితిని. నేనూహించి వ్రాసినదింతయు లేదు. ఆయనుభవమును నాకు లేదని ఘంటాపథముగఁ జెప్పఁగలను. కావున నేనుభయపడనక్కఱలేకపోయెను. వీరి గ్రంథమునందు మాయకు

బ్రహ్మమునకుఁగల సంబంధము, ఉపాసనయందు మంత్రములకుఁగల ప్రాముఖ్యము, యోగాభ్యాసావశ్యకత, పరదేవతోపాసనయందలి ప్రాశస్త్యము, పరదేవతాస్వరూపము, మణిద్వీప నిర్మాణమునకు, శరీర నిర్మాణమునకు గల సంబంధము, షట్చక్రముల స్వభావము బంధత్రయావశ్యకత, పూజావిధానము, జపవిధానము, కుండలినీపర శక్తుల కభేదనిరూపణము, జీవేశ్వరుల విభాగము, మొదలగు నంశము లను తమతీవ్రతపస్సుచేఁ బూర్ణపట్టాభిషిక్తులయి స్వానుభవమునకు దెచ్చుకొని వాసినే లోకోపరార్థము తమకుఁగల సంగీత, చిత్రలేఖన కర్మవిద్యలందలి (Engineering)యమేయ వైదుష్యమున హృదయ యంగమముగ బోధించి ప్రకటించిరి. ఈవివరణమందలి విమర్శన మంతయు గ్రంథకర్తదే. భాషాదోషములు మాత్రమునాయవి. అంద ఱకు సులభముగ బోధపడుటకయి వాడుకలోనున్న ప్రయోగముల నక్కడక్కడ నట్లేవ్రాసితిని. కావున పండితులు క్షమింతురుగాక! ఈగ్రంథమును బాలకుల కప్పగింపఁబడుచున్నది, కావున దీనిప్రశస్తిని వారేగ్రహింపవలయును గాని నేను చర్చించివ్రాయుట యుక్తముగా నుండదని ఇంతటితో ముగించుచున్నాడను.

ఇట్లు విధేయుడు,

బుర్రా బాలకృష్ణశాస్త్రి,
ప్రధానాంధ్రోపాధ్యాయుడు,
బొబ్బిలి సంస్థానం హైస్కూలు.

బొబ్బిలి.
3–5–1931

శ్రీలలితాంబికాయైనమః.

# అవతారిక.

ఈగ్రంథము దేవీభాగవతమునందు ద్వాదశస్కంధములో 10, 11, 12 అధ్యాయములు మణిద్వీపవర్ణనమని వ్యాసమహర్షిచే వర్ణింపబడియున్నది. దానిని నేను 1900 సంవత్సరమాదిగఁ బారాయణచేయుచు అనుష్టుప్శ్లోకములలోనున్న యీభాగమును పెద్దవృత్తములుగా వ్రాయఁబూనితిని. లోకములో పారాయణార్థమైన, ఉపనిషత్తులు, భగవద్గీతలు మొదలైన గ్రంథము లనేకములున్నప్పటికిని నేను వానినన్నిటిని వదలి దీనినే యేల పారాయణ మొనర్చితినో పెద్దలకు కొంత సూక్ష్మముగా మనవిచేయుచున్నాను.

## ఉపనిషత్తులు.

---

శిక్షావల్లి :— దీనియందు మనము నడచుకొనవలసిన రీతిని (సత్యంవద—ధర్మంచర—స్వాధ్యాయాన్మాప్రమదః—మాతృదేవోభవ—పితృదేవోభవ— అనియు— సయఏషోంతరహృదయ ఆకాశః—

అని యీఅనువాకమందు ఉపాసనాపద్ధతిని గూర్చెను సూత్రప్రాయముగ వర్ణించియున్నారు. కనుక దానియభిప్రాయము మనము తెలిసికొని ఆప్రకారము నడుచుకొనవలసినదేకాని ఆమాటలను నిత్యము పారాయణ చేయుటవలన లాభమేమి ?

ఆనందవల్లి:— దీనియందు బ్రహ్మానందము, మనుష్యానందముకన్న నెంతఘనమైనదో ఆసంగతి క్రమముగా చక్కని పద్ధతిని చెప్పఁబడినది. గనుక అట్టి మహావైభవము మనకెట్లు ప్రాప్తించునో దానికై ప్రయత్నించవలయునే కాని "బ్రహ్మానందము గొప్పది, గొప్పది" అని యనుకొనిన లాభమేమి! ?

భృగువల్లి :— దీనియందు వరుణుడను మహర్షి తన కుమారునకు బ్రహ్మోపదేశము చేయుకాలమందు అతని యధికారతారతమ్యమును బరిశీలించుచు గ్రమక్రమముగా, నీదురవగాహమైన బ్రహ్మతత్వము నుపదేశించిరి. అందువలన అట్టి ప్రజ్ఞ మనకును గలుగునట్లు ప్రయత్నించవలయునేగాని వరుణమహర్షి భృగుమహర్షికి బ్రహ్మతత్వమిట్లుపదేశించెనని మనము మూడువేళలను పారాయణ చేసినందువలన లాభమేమున్నది ?

ఇఁక భగవద్గీతలు :— ఇదియును ఉపనిషత్తులతోఁ దుల్యమైన గ్రంథమే అయిన దీనియందలి విశేషమేమో పరిశీలించి చూతము. ఇది భారతమునందు శ్రీకృష్ణభగవానుడు యుద్ధఘట్టమున భీష్మద్రోణాచార్యులనాటి గురు సంఘమునంతను నిర్మూలించవలసినతఱి, దుఃఖాక్రాంతుడై నిశ్చేష్టుడైన అర్జునునకుపదేశించిన యుద్ధగ్రంథము. దీనిలో "చంపెడివారెవరు! చంపబడెడిదెద్ది! మరణమననేమి! మానవుడేమిచేయవలయును!" అను సంగతులను స్పష్టముగా బోధచేసి క్షత్రియధర్మమైన యుద్ధమందు నియోగించి యుద్ధమును సాంతముగా జేయించినాడు కనుక మనమున్నూ అట్టిదులోచి

క్తమైన కర్మలనాచరించవలయునేగాని శుష్కాలాపములు చేసినందు వలన లాభమేమున్నది?

యోగవాసిష్టము:— ఇదియును రాజ్యకాంక్షనువదలి పిచ్చి వానివలె కూర్చుండిపోయిన రామచంద్రునికి వశిష్టమహర్షి "మానుషైర్నదయత్నేన యాతా దేవేంద్రముచ్యతాం" అను మొదలైన మాటలను మరికొన్ని చిత్రమైన కథలను బోధించి రాజ్యమందు నియోగించి రామాయణ కథనంతటిని సాంతముగ నడిపించినారు. కనుక మనమున్ను వాటిలోని సంగతులనెల్ల నామూలాగ్రముగ నెరిగి యాప్రకారమాచరించవలయునేగాని పారాయణమాత్రాన మనకెట్టి లాభమును కలుగదు. అయిన లోకములో చాలమంది పెద్దలీ యుపనిషదాది గ్రంథములు నిత్యము పారాయణ చేయుచుండుట మనము చూచుచునేయున్నాము. దీనికెట్టి యర్థమునులేదా! కలదు. వానిని నిత్యము పారాయణచేయుటవలన వానిలోని సంగతి సదా స్ఫురించి యావిధముగా మనము నడచుకొనునట్లు చేయగలదను నట్టి నమ్మకముతోడనే వారట్లాచరించుచున్నారు గాని కేవల పారాయణ మాత్రముననే ప్రత్యేక ఫలమున్నదని చెప్పంగూడదు.

అయిన పారాయణకర్హమైన గ్రంథములెవ్వి? భగవన్నామ సహస్రములు చరిత్రరూపకమగు రామాయణాదులును పారాయణ చేయవచ్చును అట్టి సందర్భములో ఈమణిద్వీప మెందులకు నేను స్వీకరించితినో చెప్పెదను. ఇది పరదేవతయొక్క పురవర్ణన దీని యందు గలప్రాకారములును అందందుగలతోటలు మహాపద్మాటవి మొదలైనవి. నామనస్సున కధికాహ్లాదకరముగా నున్నందున దీనినే నేను పరిగ్రహించితిని. ఉపాసనాకాండయందనేక పురుషవిద్యలుండ నీపరదేవతా రూపమునేల ఉపాసించవలయునో దానినిగూడ కొంత విమర్శించిచూతము.

బహుజన్మార్జిత కర్మ వాసనావాసితమైన మనస్సునకుఁ బ్రీతి బంధహేతువగు అవిద్యయే బ్రహ్మ తత్త్వ సాక్షాత్కారము కాకుండ అవరోధమును గలిగించుచున్నది. దాని నివృత్తి కొఱకే పరదేవతను మనమందరము నారాధించితీరవలెను. యీవిషయము నేనువ్రాసిన' అసందర్భసంధ్యా సందర్భమందు' విపులముగ విస్తరించ బడినది. పంచదశీయు అదె. ఈవిషయమును బహుస్పష్టముగా 3 వ అధ్యాయమందు ' సాధ్యం బ్రహ్మనకర్మభిః ' అనికూడ చెప్పితిని గనుకనే మనభాష్యకర్తయగు శ్రీజగద్గురు శంకరాచార్యులవారు అద్వైత మతస్థాపకులైనప్పటికిని పరదేవతనే మిక్కిలిగా నారాధన చేసి పీఠత్రయమందును శ్రీచక్రస్థాపనచేసి ఆతంత్రమంతయుఁ జక్కగానడిపించిరి. వ్యాస సూత్రములలో 3 అధ్యాయము 3 పాదమందు వాసనావిషయమేకలదు. కనుక యిదతప్పమనకు వేరుదారిలేదు. దీనిననుసరించియే విశ్వామిత్రమహర్షి మనసంధ్యా వందనమందు స్త్రీరూపముగ'ధ్యానముచేసి, తత్సవితుర్వరేణ్యం ధీమహి' అనివిరుద్ధముగా సంధ్యావందన కల్పనచేసినారు.

తరువాత రెండవది యోగశాస్త్రము. దీని ప్రాముఖ్యమును విశేషించి వ్రాయనక్కరలేదు. ఏమనగా ఏకర్మను ప్రారంభించ బోవునపుడును " పునఃప్రాణానాయమ్య " అని ప్రాణాయామము చేయనిదే ప్రారంభించుటలేదు కనుక దీనినినేనెట్లు సేవించితినో యీ ప్రకారము కూడ దీనియందు సూక్ష్మముగఁ గలదు అట్లుకాదేని

" యథాసింహో గజోవ్యాఘ్రో భవేద్వశ్యశ్శనైశ్శనైః।
తథైవసేవితోవాయు రన్యథాహంతి సాధకం॥ "

అనినట్లు దీనిని చూచి లోకులు భయపడి పరిత్యజించి ప్రాణానాయమ్య అనియొక్కసారి వదులుగా ముక్కుపట్టుకొని వదిలివేయుచున్నారు. ప్రాణాయామములేనిదే యేకర్మయును చేసినలాభములేదు.

మరియు బ్రహ్మసూత్రములయందు వ్యాసులవారు "ఏతేన యోగప్రత్యుక్తః" అనె సూత్రముచే నీమతమునుఖండించి పిమ్మట వారే దానికి భాష్యము వ్రాసినారు దీని తాత్పర్యమేమో బుద్ధిమంతులూహించి తెలుసుకొనవలెను.

# విషయ సూచిక.

త్రికూటములకుసమానముగా 3అధ్యాయములేర్పరుపఁబడినవి దీనిమూలగ్రంథముకూడ 3 అధ్యాయములె. 1 ప్రథమాధ్యాయ మందు ఆపరదేవత శంకరుని కోరి యీమణిద్వీపనిర్మాణము చేయిం చుకున్నట్టు నీలకంఠదీక్షితులవారి వ్యాఖ్యానమువల్ల తెలియుచున్నది. ఇందు 18 ప్రాకారములు మహారాజాధిరాజ వైభవముతో బహు చక్కగా నాయాభాగములు వేర్వేరుగా విభజింపబడియుర్చబడినవి తరువాత మహాపద్మాటవీ వర్ణనము బహు చమత్కారముగా (Fngeering feats) చెప్పబడినది. ఆపైని చింతామణి గృహ వైభవమంతయుఁ గన్నులకగుపడునట్లు చెప్పఁబడినది.

2 అధ్యాయమందు పరదేవతాపరమేశ్వరులయొక్క సంవాద రూపకముగనుండును. ఇందు మన శాస్త్ర సాంప్రదాయములన్ని యు గలవు. ముఖ్యగా జగద్వ్యమర్శనము చేయబడినది. అందు మంత్రశాస్త్రము యోగశాస్త్రము, కర్మవిపాకము, గర్భోపనిషద్ర హస్యములునూ పంచాగ్నివిద్య క్రమమున్ను బహువిపులముగ నున్నవి.

3 ఈ అధ్యాయము నిదిధ్యసనాధ్యాయము. దీనియందు సమస్తశాస్త్రంబులున్నూ బ్రహ్మతత్వమును దెలిసికొనుటకెట్లుమనకు పచరించునో ఆసంగతియును బ్రహ్మశక్తులయొక్క పరిశీలనమును కర తలామలకములవలె కనుపరుపబడినవి.

ఇదిగాక మన హిందూదేశమునకు గర్భభూమియనిపేరు. ఇట్టి పుణ్యభూమియందు పాశ్చాత్యవిద్య ప్రబలినకొలది మనవిద్యలన్నియు నశించుచున్నవి. జనులందరు సోమరులై ఉపాధులులేని కారణము చే సేవలనుక్షింభరులై పండితులు సహితము మననశీలురుగాక ఉద్యోగ ప్రతిబంధితులై కాలము గడిపి వేయుచుండుట కడు శోచనీయము గ నుండుట గాంచి నేనీగ్రంథము ప్రచురింపఁబడుట కంగీకరించితిని. ఇదిగాక పాశ్చాత్యవిద్య ప్రబలినకొలది ఆవిద్యాధికులందరు మనమత సాంప్రదాయములను తెలిసికొనుటకు మన గ్రంథరాజములన్నియు సంస్కృతభాషలోనే యుండుటచేతను వాని రహస్యములన్నియు నామూలాగ్రము గఁ దెలుసుకొనఁజాలక ఉపనిషిత్తు చేయకపోయినేని "మూర్ధా తేవిపతిష్యతి" అని ఉపనిషత్తులయందుగల బెదిరింపులను లక్ష్యపెట్టక Dam nonesence అని కొట్టివేసి యిచ్చవచ్చినట్లు ప్రతిమనుజుడు నొక్కొక్క మతము ను గల్పించుకొని ఉన్న ధర్మములను విడనాడి చెడిపోవుచుండుట కడుంగడు నాకు దుఃఖహేతువైనది. ఇంతేగాగ ఆడుదానికి పురుషునితో సమానహక్కులుండవలెనను చిత్రవిచిత్రములైన కల్పనలనుచేసి యథేచ్ఛగా ప్రశంసించుచున్నారు. ఈవిషయము నాయీగ్రంథమందు సిద్ధాంతము చేయబడినది. చూచితీరవలెను. వీనినన్నిటిని జూచియే, పూర్వము వలె ఆదరించిన లాభములేదనికనిపెట్టి మన మత గ్రంథములందుఁగల గూఢములైన విషయము లన్నిటిని యుక్తి యుక్తముగా విస్తరించితిని గాని నాదొక క్రొత్తమతము కాదు. మన మతగ్రంథము లన్నియు అగాధజలముగల మహాసముద్రమువలెనే నా కగుపడుచున్నవి. అందులకే నాయీపుస్తకముఖపత్రమునందు 'మణిభిశ్శాస్త్రసింధుజైః' అనివ్రాసితిని. ఇది వ్యర్థపదముకాదు. నాగ్రంథము లయందు దేచటను అట్టివి గానరావు. అందువలన, నేను మంత్రశాస్త్రము యోగశాస్త్రము, మొదలగువాని ఆవశ్యకతను మాటలకు సాధ్యమైనంతవరకు వ్రాసితిని. గనుక బుద్ధిమంతులగువారు నాయీగ్రం

మునామూలాగ్రముగఁజూచి దీనితత్త్వమును గనిపెట్టి వారివారి కులోచిత ధర్మములను విడనాడక, సన్మార్గప్రవర్తకులై చెలంగెదరుగాక! నాయీప్రయత్నము నిర్విఘ్నముగా కొనసాగుటకు హేతుభూతుడై చిరకాలమునుండి నన్ను కంటికి రెప్పవలె కాపాడుచు, కష్టసుఖములన్నిటిలోను సానుభూతుడైయున్న నామేనమామగారైన బ్ర॥శ్రీ పెండ్యాల వెంకట్రామయ్యగారికి, మిక్కిలి కృతజ్ఞుడను.

ఇట్లు
గ్రంథకర్త

శ్రీలలితాంబికాయైనమః.

# ప్రస్తావన.

---

సుధాకూపారాంత స్త్రిదశతరుహేమాద్రి విలస
న్మణిద్వీపే చింతామణివిరచితాఁ నందభవనే।
విరాజచ్చిద్రూపం సకలజగదాధారమమలం
శరీరాభ్యామేకం పరమశివయోర్నౌమి సతతం॥

తా॥ సుధాసముద్రముయొక్క మధ్యను దేవతావృక్షములతోను, బంగారు కొండలతోను, నిండియున్న మణిద్వీపమందుఁ, జింతామణులతోఁ గట్టఁబడిన ఆనందభవనమున రాజిల్లుచు సమస్తలోకములకు ఆధారమై, అతిమంగళకరమై చిద్రూపమై, రెండు శరీరములతోఁజేయబడిన పార్వతీ పరమేశ్వరుల యేకాకారమును నేనునమస్కరించుచున్నాను. అనగా జీవేశ్వరులని తాత్పర్యము. యీవిషయము అద్వైత మతానుసారముగా గ్రంథాంతమందు సర్వమతసమ్మతముగా సిద్ధాంతము చేయఁబడినది.

శివాభ్యాం పత్రాభ్యాం హృదికవనచూతాంకురమిదం
తదీయవ్యాసంగా త్ప్రకృతికఠినం విఘ్నతిమిరం।
హఠాదూర్ధ్వంభిత్వా గతమిహ గురూద్బోధజలము
ఘనాఁసారైర్భూయా దపిసుమఫలాలంకృతతరుః॥

తా॥ ఇప్పుడీకవిత్వమనెడి మామిడిమొక్క పార్వతీపరమేశ్వరులనెడి రెండాకులతో వారివిషయమై నేను చేసిన సేవాబలముచే, నైసర్గికమైన, విఘ్నాంధకారమును, పగులగొట్టుకొని, బయలువెడలినది.

మఱియును గురూపదేశములనేడి వర్షపాతముచే క్రమశః పెరుగు చున్నది. ఈ పైని పుష్పములతోను ఫలములతోను అలంకరించబడిన మహావృక్షమై శోభిల్లుఁగాక.

యద్వైనచాకాశముపాగతాఘనా
వృథైవజల్పంతిహి వాయుతాడితాః
తద్వైవవాచాలతయా వదామ్యహం
కథామృతం వ్యాసమహర్షికల్పితం॥

తా॥ ఆకాశమందుఁజేరిన మేఘములు గాలిచేఁగొట్టబడి యెట్లు నిర్హేతుకముగా గర్జించుచున్నవో అట్లనే నేనును, వ్యాసమహర్షిచేఁ జెప్పఁబడిన యీసత్కథను చూచి వృథాప్రలాపమును గావించు చున్నాను.

అచేతనశ్చాపి శివస్య తాండవే
ననాదసూత్రాణి కరాహతః పురా
అరణ్యవాసీ చనిరక్షరోపివా
సకాళిదాసో భవసుత్తమః కవిః॥

తా॥ పూర్వము శివునియొక్క తాండవకాలమందచేతనముకూడ పరమోత్కృష్టమైన వ్యాకరణ సూత్రములను బలికెను. మొదట అరణ్యవాసిగానుండి అక్షరాభ్యాసమైన నెఱుఁగని కాళిదాసు మహా కవియని పేరుపొందెను.

నిరంతరం నిత్యమనన్యధీశ్వరం
తమో స్మృర్యాం కృతవానతంద్రితః
కృపాచజాతా మయిపామరేఽధునా
నకింభవేయం కవిరప్యనావిలః॥

తా॥ విరామములేకుండ చిరకాలమునుండి నిత్యమును సోమరి తనములేక వారి పూజను నేనుజేసితిని. ఇప్పుడు వారిదయ పామరుడ నైనప్పటికి నాయందమితముగ గలిగినది. అందుచే నేనుగూడ స్వేచ్ఛమైనకవి నెందుకుగాకూడదు ! అట్లు కాదేని నేనేమి! కవిత్వము చెప్పుటేమి ?

తయోః ప్రభావా త్ప్రథితాభవంతివై
నిరామయాః స్థావరజంగమాశ్చతే
ఇతోఽధికాభక్తి రనన్యచింతనా
భవేత్తయోర్జన్మ శతేషు వామమ॥

ఆపార్వతీపరమేశ్వరులయొక్క ప్రభావముచేత లోకములోని అచేతనములును చేతనములును, నిర్బాధకమైనవియును, ప్రతిష్టకలవి యును అగుచున్నవి. అందువలన, నాకు ఎన్ని జన్మములు కలిగి నప్పటికిని వాని అన్నిటిలోను వీరియందు యింతకంటెను అధికమైన భక్తి కలుగుగాత మని ప్రార్థించుచున్నాను.

గోదావరీజలపవిత్రిత భూనివాసం
శాంతాలయం గ్రహగణైకనిబద్ధలక్ష్యం
శ్రీవేంకయార్య మపితాత మఖండదీక్షం
కామేశ్వరీం చజననీం ప్రణతోస్మి నిత్యం॥

తా॥ గోదవరిజిల్లా కాపురస్థులు బహు శాంతస్వరూపులు సదా గ్రహసంచార మందుంచబడిన దృష్టికలవారు (అనగా వీరికి జ్యోతి శ్శాస్త్రమందుబూర్ణప్రజ్ఞకలదు ) అట్టి శ్రీమాతండ్రిగారైన వెం కయ్యగారిని, తల్లిగారైన కామేశ్వరమ్మగారిని నిత్యము నమస్కరిం చుచున్నాను.

తాదృక్ప్రశస్త జననీజనకప్రసూత
స్సంసేవ్య సాధుజనసంఘ మసానిధన్యః
స్వాత్యాం సుజాతఘనశుక్తిగతోదబిందుః
కింమౌక్తికం నహిభవేదపి కుంఠితాంగం॥

తా॥ అట్టి తలిదండ్రులకు జనించిన నేను సజ్జనసేవచేసి ధన్యుడనైతిని. స్వాతివాన ముత్యపుచిప్పలోపడి వంకరకలిగిన కలుగుగాక! ముత్యముకాకమానునే!

ఆదౌసర్వరసాన్వితం యదకరోత్కావ్యం పురాణోముని
ర్యన్మానసం పఠనాత్పునాతి పతితాన్ప్రాయో దదాతీప్సితం
యద్వాసిష్టకథామృతం స్ఫుటమగాద్బ్రహ్మేతి సర్వంజగ
త్తైవాల్మీకికృతే చతౌమునివరౌ శ్రీరామచంద్రం స్తువే॥

తా॥ ఆదియందు, అనగా ఛందోబద్ధమైన కావ్యము లేనినాడు నవరసభరితమైన మహాకావ్యమునే మహామహుడు రచించెనో, దేని యొక్క పారాయణ పాతకులను పావనులనుగాఁ జేయుచున్నదో, యేవసిష్ఠకథామృతము సర్వము బ్రహ్మమని అతిస్ఫుటముగాఁజెప్పెనో, అట్టి వాల్మీకి మహర్షిచే రచింపబడిన రెండుగ్రంథములను ఆవాల్మీకి వసిష్ఠులనుభయులను శ్రీరామచంద్రుని స్తోత్రము చేయుచున్నాను.

భోభోః! పండితపుంగవాః! సవినయా విజ్ఞాపనా శ్రూయతాం
ధ్యానేధావతిమేమనః ప్రతిదిశం త్యక్త్వా భవాన్యాఃపదం
తస్మాదస్య జయాయ కల్పితమిదం తన్నిగ్రహప్రగ్రహం
వైదుష్యం మమనాస్తి పద్యరచనే మత్సాహసంక్షమ్యతాం॥

తా॥ పండితులకొక విజ్ఞాపన. ఏమన ! నామనస్సు నెంతకాలము నుండి ప్రత్యాహారముచేసి దేవీపదధ్యానమందుంచుటకుఁ బ్రియ

త్నించినను దానిదుర్గుణమునుమాని స్థిరముగ నుండుటలేదు. అందు లకీగ్రంథరచన యను కళ్ళెములను తగిలించిపట్టుటకు బ్రయత్నించిన పనిగాని, నాపాండిత్యపరీక్షను వెల్లడిచేయుటకుగాదు. గనుక యీ సాహసకృత్యమునకు నన్ను క్షమించెదరుగాక.

భోభోః! పండితపుంగవాః! సవినయా విజ్ఞాపనా శ్రూయతాం
గ్రంథస్యాస్యహిపాఠకాచ్ఛహృదయే తైస్తై ర్వినారంజ కైః
కృత్స్నంద్వీపమిదం సకాననదీప్రాకార శైలోదధి
స్స్వర్జచ్చిత్రిక మాలిఖామి పఠనా దేషాప్రతిజ్ఞామమ॥

పండితులకింకొక మనవి.ఏమన! నాయీగ్రంథమును బఠించు వారిస్వచ్ఛమైనహృదయ ఫలకమందు రంగులు, కుంచలు మొదలైనవి లేకుండగనే యీమణిద్వీపమునంతను అరణ్యములు, నదులు, ప్రాకార ములు, సుధాసముద్రముతోను శాశ్వతమైన యొక చిత్తరువును వ్రాసెదనని ప్రతిజ్ఞచేయుచున్నాను.

భోభోః! పండితపుంగవాః! సవినయా విజ్ఞాపనా శ్రూయతాం
జన్మానేక సహస్రసంసృతిరసావైశ కలుబ్ధేంద్రియైః
పాషాణై రభిభూతచండకిరణం చైతన్యచింతామణిం
ద్వీపస్య స్మరణా ల్లభేత సుకృతీ త్యేషా ప్రతిజ్ఞామమ॥

పండితుల కింకొక విజ్ఞాపన యేమన! వేలకొలది జన్మముల నుండి సంసారసౌఖ్య వాసనలకుఁ జిక్కి విడువలేక యానందించు స్వభావముగల ఇంద్రియములనెడి పాషాణములచేఁ గప్పబడినను నామణిద్వీపముయొక్క స్మరణమాత్రముననే స్వయంప్రకాశమాన మైన ఆత్మచింతామణిని వారు శీఘ్రముగఁ బొందగలరని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

# మ ణి ద్వీ పే.

## ప్రథమోధ్యాయః

అథ కథాప్రారంభః.

శ్రీమాతా ప్రేమరూపా సకలమునిగణై స్స్రగ్ధరై సిద్ధసాధ్యైః
స్రష్ట్రాద్యై ర్లోకపాలై రహమహమికయా సాంగనైర్గానదక్షైః
సానందం సేవ్యమానా కనకమణిమయై ర్భూషణై ర్ద్యోతితాంగీ
హేమాంభా మంజులెషా వికసితవదనా చంద్రమౌళింబభాషే॥

దయామయస్వరూపురాలగు ఆజగజ్జనని యొకానొక కాలమందు, బంగారు దేహకాంతికలదై చక్కని దుస్తులను ధరించి, నవరత్న స్థగితమైన యాభరణములచే ప్రకాశింపబడుచున్న దేహకాంతికలదై తమస్త్రీజనముతోఁగూడుకొనియున్న విద్యాధరులు మొదలగువారి తోడను బ్రహ్మాది దేవతలతోడను, సేవించబడుచున్నదై మందహాస వికసితవదనారవిందయై చంద్రమౌళితో నిట్లనియె.

కాంతారోద్యానభాగై ర్వివిధఫలధరైః పుష్పవద్భి ర్విశాలైః
కాసారై ర్నిమ్నగాభి ర్నవనిధిసహితైః పర్వతై రున్నతాగ్రైః
ప్రాసాదై శ్చిత్రచిత్రై ర్ద్విజనరనివహై ర్వాహనై ర్జంతుయూథై
ర్లీలార్థం వాసయోగ్యాంవిరచయవసతింసర్వసంపత్సమృద్ధాం॥

సమస్త ఫలములు, పుష్పములు, కలిగి విశాలములైన అరణ్యములు, తోటలు, సరస్సులు, నదులు, నవనిధులతోకూడి యెత్తైన పర్వతములు, చిత్ర విచిత్రములగు మేడలు, చిత్ర చిత్రములగు వాహనములు, చిత్ర చిత్రములగు జంతుసమూహములు, వేయేల సర్వసంపత్సమృద్ధికలిగిన నాకు వాసయోగ్యమైన యొకస్థానమును వినోదార్థము కట్టించవలయునని పరమశివునికోరెను.

భూతేశశ్శూలపాణి ర్విధిహరిదివిజై శ్శిల్పిభి శ్చిత్రకారై
ర్ద్వీపేస్మి న్దుగ్ధసింధౌ మణిగణబహుళై గోపురారామసాలైః
వైకుంఠాత్సత్యలోకాత్సులలితనగరం స్వస్యలోకాత్సమాస్థా
త్క్రీడార్థం లోకమాతు స్సరభసముచితం నిర్మమే దీప్యమానం॥

తా॥ అంతట పరమశివుడు శూలముధరించి బ్రహ్మాది దేవతల చేతను విగ్రహములు చెక్కనేర్చిన పనివాండ్రచేతను చిత్రకారుల (Artists) చేతను యీ సుధాసముద్రమందలి మణిద్వీపమందు గోపురములు, తోటలు, ప్రాకారములు కలిగి వైకుంఠముకంటెను సత్యలోకముకంటెను, తన కైలాసముకంటెను మనోహరమ. వసతిని లోకమాతయగు పరదేవతయొక్క వినోదార్థము శీఘ్రము గట్టించెను.

ఆస్తే తత్పరిత స్సుధాబ్ధిరమరై రాసేవ్యమానో న్వహం
నిష్కూజ ద్ద్రయమానపత్రినివహ వ్యాకీర్ణ దిగ్మండలః।
యాతాయాత సువర్ణపోతజవనా లోలోర్మి మాలాకుల
స్తీరేస్మి న్సువిశాలరత్నపులినె మోదంతనోత్యాశుగః॥

ఆమణిద్వీపమును జుట్టుకొని దేవతలచే సేవింపఁబడుచు ట్టిన్ని ధ్వనిచేయుచుండా విలాసముగా నెగురుచున్న (షికారు) ప సంఘముకలిగిన ఆకాశముతోఁగూడినట్టి ద్వీపమునకు జనులను

దాటించుచున్న బంగారుపడవల వేగముచే బయలుదేరుచున్న తరంగమాలికలు కలిగినట్టి సుధాసముద్రము కలదు. దాని ఒడ్డున రత్నముతోఁగూడి విశాలమైన సైకతమందు గాలి సుఖమును గలుగుజేయుచున్నది.

దుర్గ్రాహ్యో వరణో స్తి మానసఇవాఽయోధాతునా నిర్మితో
రక్షార్థం నివసంతి యుద్ధనిపుణా ద్వారేషు నక్తం దివం।
లోకానా మవనేచ శిక్షణవిధౌ దక్షాశ్చ భూమీశ్వరా
శ్శాంతానేవ సకౌతుకాన్ బుధవరాం స్త్రైపేషయంత్యం తరం॥

ఇది యినుముతోఁ జేయబడిన మొదటిప్రాకారము దీనియందు యుద్ధమందు నిపుణతకలిగి లోకములను రక్షించుటకును శిక్షించుటకును గూడ సమర్థులైన రాజు లాయాద్వారములయందు దీనిరక్షణకొరకు రాత్రి బగళ్లు కాచుకొనియున్నారు వీరు శాంతులైనట్టి మహానుభావులైన పెద్దలనె లోపలికి పంపించుచున్నారు.

అన్యః కాంస్యమయోస్తి భూరుహలతావృందై రవంధ్యైస్సదా
గుంజన్మత్తమధువ్రతై ర్మృగవరై ర్వీడోద్భవై స్సేవితః।
రత్నస్వర్ణవినిర్మితాష్టశిఖర ప్రాసాదబద్ధధ్వజ
వ్యాప్తః కామిజనాశ్రయోస్తి వినదత్స్రోతస్వినీశీతలః॥

ఇది కంచుతో జేయఁబడిన రెండవప్రాకారము. ఇందు దట్టముగాఁ బెరిగిగొడ్డువికానివృక్షములతోనులతలతోనురొదచేయుచున్న తుమ్మెదలతోను మృగములతోను బక్షులతోఁను గూడియున్నది.

మరియు రత్నములతోను బంగారుతోనుఁగట్టబడిన 8 బురుజులయందు నెగురుచున్న జెండాలతోనిండి గలగల ధ్వనిచేయుచున్న నదీశీతలోదకముచే జల్లనై కాముకులకు వాసయోగ్యమైయున్నది.

ఉద్యద్భానుసహస్రకాంతిసదృశ స్తామ్రాకుల శ్శోభతే
3 భార్యాభ్యాం తమలంకరోతిశతధా భృత్యై ర్వసంతస్సమం
వాటీకల్పలతా కులా పరభృతైః పారావతై రాశ్రితా
గాయంత్యత్ర సురాంగనా శ్శృతిసుఖం తూర్యస్వనై స్సం
ధ్యయోః॥

ఉదయించుచున్న వేయిసూర్యులకాంతితో సదృశమగు కాంతిగల రాగిప్రాకారము మఱియొకటికలదు. దానిని వసంతుడు మధుశ్రీ మాధవశ్రీ యనెడు నిద్దరు భార్యలతోడను తనపరివారముతోడ ననేక విధములుగా నలంకరించుచున్నాడు. ఇచ్చట, కల్పలతలతో నిండిన తోటయొకటి కలదు. దీనియందు రెండువేళల శ్రోత్రమనోహరముగా, 'ఢంకానౌబత్తులను" దేవతాస్త్రీలు వాయించుచున్నారు. 6 ఋతువులకు 12 మాసములు భార్యలుగా మూలమందు జెప్పబడియున్నది.

సాలః సీసవినిర్మితే ఽస్త్యపి శుచి స్సంతానవాటీవిభు
4 ర్ధారాయంత్ర కశోరనాళసలిలై స్సంతర్పయన్భూరుహాన్।
తేషాం కేచి దనూనకోరకసుమైః కేచిత్ఫలై ర్గుంఫితాః
క్రీడంత్యాశుమృగాంగనా స్సశిశుకా ఛాయాశ్రితావీరుధాం॥

ఈప్రాకారముసీసముతో నిర్మింపబడినది. గ్రీష్మర్తువిందుగల సంతానవాటికను నీటి పంపులతో చెట్లను దడుపుచున్నది. ఆ చెట్లు విశేషముగా, మొగ్గలతో, పుష్పములతో, ఫలములతో నిండియున్నవి. ఆడుమృగములు, తుప్పలమొదట నీడయందు చేరి తమపిల్లలతోగూడ నాడుచున్నవి Lead is not a good conductor.

క్ష్మాభృన్మధ్యఘనాటవీముపగతాః ప్రావృడ్ఘనారీతికే
సాలే విద్యుదపాస్తగాఢతిమిరా గర్జంతివిద్యుత్సమం।
5 ఆసారేణవనం నిరంతరదళం సించంతి తచ్చాందనం
నద్యస్తాః ప్రవహంత్యఖండితరయా నార్యోయథా ఖండితాః॥

పర్వతపంక్తులమధ్యనున్న సీయిత్తడిప్రాకారమందు వర్షాకాలమేఘములు తమ మెరుపులచేత చీకటులఁదొలఁగించుచు మెఱయునప్పుడెల్ల గర్జనచేయుచున్నవి. అచ్చటి చందనవనమును తడుపుచు నాకు రాలకుండఁ గాపాడుచున్నవి. నదులును ఖండితానాయికలవలె నఖండ వేగముకలవై ప్రవహించుచున్నవి. కొండలమధ్యఁ బెరిగినంత దట్టముగ నితరచోట్ల నడవిపెరుగజాలదు అట్టిదట్టమైన అడవి యున్నచోటగాని, మేఘములుచేరవు. చందనవనము, విశేషవర్షపాతముగలచోట్లగాని యితరచోట్లఁబెరుగ జాలదు. ఖండితానాయికా లక్షణములు యిక్కడి నదులకు సరిగాఁబట్టియున్నవి. కావున వ్రాయనక్కరలేదు.

సమ్రాపుష్పభరేణ భూజవితతి ర్యాంతిప్రసన్నానిలాః
6 క్రీడాయోగ్యసరిత్తటాని సికతాకీర్ణాని దృశ్యంతివై।
నిత్యంయచ్ఛతి పుష్పదామపిటకా న్మందారవాటీభవా
హేమాద్యుత్తమపంచలోహఘటిత ప్రాకారమధ్యేశరత్॥

ఇది బంగారుమొదలైన పంచలోహములతోను గట్టించినప్రాకారము. ఇందు శరదృతువునాయకుడై నిత్యమునూ పువ్వులదండలను దయారుచేసి పరదేవతాఽలంకారార్థము గంపలతో నంపుచుండును. చెట్లన్నియుఁ బుష్పములతో వంగియున్నవి. వాయువుచల్లగావీచుచున్నది. నదీతీరము లిసుకకలిగి విహారార్హమైయున్నవి.

7 సౌధే రౌప్యమయే తథేందునికరజ్యోత్స్నాసముద్భాసితే
శాలశ్శ్వేతమనోజ్ఞపుష్పనివహామోదేన సంవాసితాః।

నీరంధ్రోన్నతపారిజాతగహనే హేమంతసౌధాంతరే
తంత్రీవాదన లాలసాశ్చలలితాం గాయంతి దివ్యాంగనాః॥

వెండితో జేయఁబడిన యీప్రాకారము, శరత్కాల చంద్రులవంటి కాంతికలిగియున్నది. ఇండ్లనియుం దెల్లనిపుష్పములచే నలంకరించఁబడినవై, పరిమళింపఁజేయఁబడుచున్నవి. దట్టమైన పారిజాతారణ్యమందున్న, హేమంతమున కనుకూలించు మేడయందు, దేవతాస్త్రీలు, వీణలతో లలితాంబికను గానముచేయుచున్నారు. దీనినిబట్టి యేయేరంగు గల లోహములతో నేయేప్రాకారములు కట్టబడినవో ఆయారంగుల పుష్పము లందుగలవు. (This is up to date system of decoration.)


8 నిత్యాభ్యాసవశీకృతై స్థిరతరై ర్జాలంధరాద్యైస్త్రిభిః
ఖెచర్యా దిభిరుద తేంద్రియమనః ప్రేతాసనాఽధిష్ఠితాం।
కూటస్థాం కులయోగినీ మవిరతంధ్యాయంత్యబద్ధస్పృహా
స్సిద్ధాః పుష్కరచుంబిహేమశిశిర ప్రాకారకుంజస్థితాః॥

ఇదిశిశిరుని బంగారుప్రాకారము. ఇందునిత్యాభ్యాసముచే స్వాధీనమై స్థిరమైన, జాలంధర బంధ, ఉడ్యాణబంధ, మూలబంధములతోను, ఖేచరీమొదలగు, దశవిధముద్రలతోను శాంతింపఁబడిన మనః ప్రేతములనెడి సింహాసనాసీనురాలై దాగలివ నిర్వికారమై, మూలాధారము మొదలాజ్ఞా చక్రమువరకును, బ్రసరించుచున్న యీపరదేవతను నిత్యమారాధించుచున్న సిద్ధులుకలరు. ఇంతవరకులోహప్రకారములు. ఇందు దహరింపఁబడిన యోగశాస్త్రసాంప్రదాయములు 3వఅధ్యాయమందు విస్తరింపఁబడినవి.

ప్రాసాదాశ్శుభపుష్పరాగరచితాః ప్రాకారమధ్యంగతాః
9 తేష్వింద్రాగ్నియమా స్తథైవనిరృతి స్వస్వాంగనాస్త్రాయుధాః।

సంత్యన్యే వరుణాఽనిలా చధనదో రుద్ర స్స్వకోణం గతః
ప్రాగాద్యష్ట దిగీశ్వరాశ్చ దనుజ త్రాసం వినారక్షితాః॥ 12

పుష్పరాగ మాణిక్యములచే గట్టబడిన ఈ ప్రాకారమందు, రాక్షసబాధలేక అష్టదిక్పాలకులు, తమతమస్త్రీలతోడను, ఆయుధములతోడను, ఈక్రిందిరీతిని సుఖముగానున్నారు.




సంఖ్యాతీత గజోష్ట్రసింహ తురగం సంతర్పితం జగ్ధిభిః
సంగ్రామోచిత యాన శస్త్రనివహం శ్వేతాతపత్రధ్వజం।
సేనానాయక మంత్రిపుంగవగణం సైన్యంతు యుద్ధోత్సుకం
ప్రాసాదే ఘనపద్మరాగరచితే సజ్జంభవంత్య స్వహం॥ 13.

పద్మరాగ మాణిక్యములతోఁ జేయఁబడిన దీ ప్రాకారము. ఇచ్చట లెక్కలేని, యేనుగులు, లొట్టిపిట్టలు, సింహములు, లెస్సగా బలిసినవై యున్నవి. అవియుఁగరిడీయందు, యుద్ధమందు నుత్సాహముకల, యుద్ధభటులును, సేనాధిపతులును, మంత్రిలును, డేరాలు అస్త్రములును, ఖడ్గములును, శ్వేతాతపత్రములును, జెండాలును, గలవు. ఇది సేనలు వానిసామగ్రియు నుండుస్థలము.

రథ్యాచిత్రితపంకజై స్తతఇతస్సంఘీకృతా ౭వోకసైః
పంచాస్యేభ మరాళసుందర శిలాలంకార శృంగాటకైః।
ప్రాలేయాంబు జలాశయై ర్జలచరై ర్గోమేధికైః కుట్టిమైః
సంపుల్లోరు కదంబ చంపకసుమైః క్రీడావనం రాజతే॥ 14

ఇది గోమేధిక మాణిక్యములతో నిర్మించబడిన పరదేవతా క్రీడావనము. ఇదిబాటలయందుగల పద్మములతోను (వీటియందనేక రంగులుగల రాళ్లతో బద్మాకారములుగాఁ జిత్రించఁబడినవి) అక్కడక్కడ గుంపులుగాఁగూర్చఁబడిన చెట్లతోను (Crotons) చతుష్పదములయందుంచబడిన సింహము, ఏనుగు, హంసమొదలగు రాతి బొమ్మలతోను, శీతలోదకములుగల సరస్సులతోను, వాటియందు గల మత్స్యములతోను, గోమేధికపు రాళ్లచే కట్టబడిన కట్టడములలతోను, లెస్సగావికసించిన కదంబ, చపంకపుష్పములతోను రాజిల్లుచున్నది.

ధిక్కుర్వంతి లతాప్రసూన పిహితా స్తేమండపా వేదికా
శ్చండాంశోరపిదీధితిం శతముఖై ర్హీరాశ్మభి ర్నిర్మితాః।
గీర్వాణప్రమదాః కళాసుకుశలా స్తత్ర ద్రుహా ౭రామగా
దేవ్యారాధనయుక్త వస్తునికరా న్సంపాదయంత్యా దరాత్॥ 15

ఈ వజ్రములతో గట్టబడిన ప్రాకారమందలి మండపములను అరుగులును (Seats) లతలతోను, పుష్పములతో డనుఁగప్పబడినవై నప్పటికి సూర్యకాంతిని ధిక్కరించుచున్నవి. యిక్కడనున్న, 64 విద్యలయందు పూర్ణులైనదేవతాస్త్రీలు వారివారి గృహములయందు పరదేవతా పూజార్థమై నవస్తువులను సంగ్రహము చేయుచున్నారు. ఇదివారిదాసీజనముండు స్థలము.

వైడూర్యోపలమందు గాను నిహితాన్హేమాంగభూషాంచితా
న్నామ్యాఽవర్ణమనోహరాం శ్చతురగాన్ స్వక్షద్వీపేంద్రాన్సుధైః।
13 ఆశుండాంతవిలిప్తధాతుపటలైర్గ్రైవేయకైర్దామభి
స్సజ్జీకృత్య విమానయానశకటాం స్తిష్ఠంతి తేసాదినః॥ 16

వైడూర్యపు పలకరాళ్లతోఁగట్టఁబడిన, గుఱ్ఱములసాలలో నుంచఁబడి మంచిసుళ్లుకలిగి, బంగారపుసామానులచే (జీనులు)నలంకరించఁబడిన గుఱ్ఱములను, మఱియునేనుఁగులపై వేసెడి ముఖములు పచ్చడములతోను తుండముల చివరభాగములపరకు వేయఁబడిన రంగులతోను గంఠమందుంచఁబడిన పూసలదండలతోను అలంకరించబడిన ఐరావతములను ఆకాశమందు వెళ్లునట్టి విమానములను, మనుష్యులచే మోయఁబడినట్టి సవారీలు, టంజనానులను, జంతువులచే లాగఁబడునట్టి బండ్లను, యీ యానోఖరులు సామగ్రినంతటిని సిద్ధపఱచి యీపరదేవత యాజ్ఞకై నిరీక్షించుచుందురు.

యత్రారామగృహాంతరప్రభృతయో నీలోపలైశ్చిత్రితా
స్తంనీలోత్పలసన్నిభం పరిజనాక్రాంతం సమాయ్యస్నతం।
14 మేధాద్యా నివసంతి షోడశమహారూపా శ్శివాయాః కళా
ప్రాణిభ్యో వితరంతిశక్తిముచితాం తాభ్య శ్చశశ్వన్నమః॥ 17


ఇక్కడితోటలు, గృహములు, ఇంద్రనీల మాణిక్యములతో నిర్మించఁబడినవి నల్ల కలువరంగుగల ఈప్రాకారమునకు నమస్కరించు చున్నాను. ఇక్కడ 1 కరాళీ 2 వికరాళీ, 3 ఉమా, 4 సరస్వతీ, 5 శ్రీ, 6 దుర్గా, 7 ఉషా, 8 లక్ష్మి, 9 శృతిః, 10 స్మృతి, 11 ధృతి, 12 శ్రద్ధా, 13 మేధా, 14 మతి, 15 కాంతి, 16 ఆర్యా అనె పరదేవతయొక్క 16గురు శక్తులు, ప్రాణులకందరకు వారి వారి కుచితశక్తుల నిచ్చు చున్నారు. గనుక వారికి మాటి మాటికి నా నమస్కారశతము లర్పించుచున్నాను.

హారిద్వార గవాక్ష మండప ముఖ ప్రాలంబి ముక్తావళీ
మధ్యానద్ధ సువర్ణ రత్న శకలజ్యోతిచ్ఛటా భాసురే।
ఆస్తీర్ణారుణ కంబళాసనయుతె సామ్రాజ్య యుక్తాః ప్రియా
మంత్రిణ్యోష్ట వసంతిమౌక్తికమయె రాజ్యాంగ చింతాపరాః॥ 18

ఇదిమౌక్తికప్రాకారము. ఇందలి ద్వారముల యందును, గిటికీలయందును, మండప ముఖములయందును, వ్రేలుచున్న బంగారుపూసలు, నవరత్నపు పూసలచే గూర్పఁబడిన పరజాలున్నా. (Door curtains) పరచబడిన రక్తకంబళ్లుగల మేడలయందు, రాజ్యాంగాలోచన చేయుచు 8 మంత్రిణీలు మహారాజువైభవముతో వాసము చేయుచున్నారు. (all offices are located here)

దుర్గే మారకతే భవంతి విపులాఃరామాశ్రితాష్టద్రుహా
గాయత్ర్యా విధిరస్తి పూర్వసదనె రత్యా స్మరఃపశ్చిమె।
ఆగ్నేయాది చతుర్దశె ష్వధనదో లక్ష్మ్యా ధశౌరిః పున
స్సావిత్ర్యా చకపాలభృద్గిరిజయా తుష్ట్యాగజాస్యఃక్రమాత్॥ 19

మరకతప్రాకారము, షట్కోణముగా నున్నది. దీనియందు క్రిందఁ కనుపరచిన రీతి నాయాదేవతలు వారి వారి భార్యలతో నున్నారు.




సస్యాఢ్యా పృథివీ విభాతి సరితాం తోయం చనిష్కల్మషం
చండాంశో నహిచండతా చపవనో నీత్వాతు పుష్పాసవం।
మందంవాతి సమస్తఖేటభువన గ్రాహాక్షమం నిర్మలం
వ్యోమాప్యత్రవసెస్తి భూతనివహా స్తస్మిన్ప్రవాళేశుభ॥ 20

ఈప్రవాళ ప్రాకారమందాపరదేవతకు స్వాధీనమై పంచభూతములు నీక్రిందిరీతి నున్నవి.

పృథివి, సస్యసమృద్ధి కలిగియున్నది.

నదులలోని నీరున్ను స్వచ్ఛమైయున్నది.

సూర్యకాంతి దుర్భరముగా లేదు.

వాయువు పుష్పాసవమును వహించి మెల్లగవీచుచున్నది.

సమస్తగ్రహగణమును భూమినికూడ ధరించుచున్న మహాకాశము స్వచ్ఛమై విలసిల్లుచున్నది.

ముక్తావిద్రుమ చంద్రకాంతమణిభిః కుడ్యేషు శృంగేషుయా
వల్లర్య స్సుమకోరకాణి విహగాః కంఠీరవా శ్చిత్రితాః।
తేషాంకాంతిభి రింద్రచాపసదృశై ర్వ్యాప్తం నభశ్శోభతే
తంవిద్యానిలయం భజేసుకృతినాం స్థానం జగన్మండనం॥ 21

జగత్తున కలంకారభూతమై పుణ్యపురుషుల స్థానమై యలరు నిది విద్యాలయము. (Library.) దీనిగోడలయందును బురుజుల యందును ముత్యములతోడను, ప్రవాళముల తోడను, చంద్రకాంతమణులతోడను, లతలు, పుష్పములు, మొగ్గలు, పక్షులు, సింహములు, మొదలైన చిత్రములయొక్క కాంతులచే దిక్కులన్నియు, నింద్రధనుస్సులచే వ్యాపింపబడినట్లు కాన్పించుచున్నవి. దీనినినేను సదాసేవించు చున్నాను.

## మహాపద్మాటవీవర్ణనం.

శైలాగ్రచ్యుత సానుపాతశిథిల స్రావై రఖండోదకై
ర్గంభీరోస్తి జలాశయోతిమధురై రాపూర్యమాణో నిశం।
నీరంయాతి సఫేనకం కలకలం పూర్ణాధికం నిర్గమా
ద్దిష్ట్యాభాతి తదంబుసంభవమహా పద్మాటవీ విశ్రుతా॥ 22

ఈజలాశయము, కొండలశిఖరమునుండి, క్రిందిచరియలపై తెంపులేకుండగఁ బడుచున్న మధురోదకములచే నిత్యము నిండింపఁ బడుచున్నది. అధికమైననీరు పొర్లు కళింగలద్వారా కల కల ధ్వని చేయుచు బోవుచున్నది. ఇందున్నదియే సుప్రసిద్ధ మహాపద్మాటవి.

సంత్యస్మిన్నభ సంగమాః కటురవం త్యక్త్వాఽ బ్జపత్రేష్వహో
హ్రీం హ్రీం హ్రీమితి ఘోషయంతి మధుపాః పంకెరుహా
స్వాదినః।
ముక్తాభూరిమ మహర్నిశం సపృథుకా బుద్ధ్వా మరాళా స్తటె
స్నాత్వా చంచుపుటెన పత్రనివహం సంశోధయంత్యాతపె॥ 23

ఓహో! యీసరస్సున, పక్షులు విశేషధ్వనిచేయక తామర పత్రములయందు నిలబడియున్నవి. తుమ్మెదలు, పంకజముల నాస్వాదించుచు హ్రీంకారధ్వని చేయుచున్నవి. (దీని తాత్పర్యము మంత్రశాస్త్రవేత్తలకే తెలియతగినది.) హంసలు తమపిల్లలతో ముత్యముల గుంజునుతిని, సరస్సు నందీతలాడి యొడ్డున నెండలో రెక్కలను ముక్కులతో సవరించుకొనుచున్నవి.

తత్రాఽఖాతజలె సురాసురగణా స్త్రీపుత్తలీనిర్గమై
రాసాధాగ్రకక్షేణ వారిపిసరై ర్వ్యాలోలపుష్పచ్ఛదైః।
ముక్తారత్నకుశేశయప్రతతిభిః ప్రాసాదమత్యద్భుతం
చక్రుశ్చిత్రసమాకులం మృగమదాఽమోదై శ్చవిభ్రాజితం॥. 24

ఇదె చింతామణిగృహము, ఇది యీ యగాధజలము గల సరస్సునందుఁగట్టఁబడినది. ఆడబొమ్మలవలన నెగురఁ గొట్టబడుచున్న, సీటితుంపరలతోడను గదలుచున్న పుష్పమాలికల చేతను ముత్యములతోడను రత్నములతోడను, చిత్రింపఁబడిన, లతలతోడను బద్మములతోడను నందందమర్చబడిన బొమ్మలతోడను, పునుగుజవ్వాది మొదలైన పరిమళద్రవ్యముల తోడను, సురాసురగణముల త్యద్భుతముగా నీ సౌధము నామూలాగ్రముగ నలంకరించిరి.

చత్వార శ్శుభమండపా విరచితా శ్చింతామణి ప్రస్తరై
స్తత్త్రోరగతా కృపారసమయీ లోకానవత్యన్వహం।

మార్గాస్సంతి చదుర్దళేషు సలిలం తర్తుం చతుస్సంక్రమా
ద్వాభ్యామేవవిశంతి తత్రవిబుధా ద్వాభ్యాం బహిర్యాంతిచ ॥25

చింతామణులచే గట్టఁబడిన యీసౌధమందు నాల్గుమండపములుకలవు. వీటియందు సింహాసనాసీనురాలై యాజగజ్జనని దయతో లోకములును సంరక్షించు నాలోచనచేయుచుండును. దీనిచుట్టునుగల నీటిని దాటుటకు నాల్గు వంతెనలుకలవు. వీనిలో రెండు దేవతలు లోనికిఁజోవుటకును, రెండుబయటకు వెడలుటకును నిర్ణయింపబడినవి. 1 శృంగారమండపము, 2 ముక్తమండపము, 3 జ్ఞానమండపము, 4 ఏకాంతమండపము, అను వీనివిమర్శమందు చెప్పబడును.

శాణోల్లీఢపృథూపలాచ్ఛమణిభి ర్యామండపాశ్చిత్రితా
స్తత్త్కాంతి కలాపముద్రితమభూ త్సాధోముఖం నిర్మలం।
కౌశేయాంబర కేతుపంక్తి పటలై స్సర్వేపి తేమండితా
స్తచ్చింతామణి మందిరస్య సకలం సంకల్పసిద్ధం ఖలు॥ 26

సానలపై ననుపుచేయఁబడిన చింతామణులచే గట్టఁబడిన యీసౌధముయొక్క ప్రతిబింబముచే నీరంతయు నాసౌధపురంగు కలిగి విలసిల్లుచున్నది. మరియుఁ బట్టుబట్టలతోఁ గట్టఁబడిన జెండాలెల్లడను నెగురుచున్నవి. ఇఁకచెప్పెడిదేమి. ఈ చింతామణి గృహమున సమస్తము సంకల్ప మాత్రముననే సిద్ధమగుచున్నవి.

ఇది ప్రథమోఽధ్యాయః

# అథ ద్వితీయోఽధ్యాయః.

దైన్యై స్తద్వనమందిరైః పరిజనై ర్బృందారకై స్సంకులం
నిర్దిశ్యాహ శివోఽంతరీపమఖిలం నిర్మాపితం యత్నతః।
జ్ఞాత్వా ఛందముదీరితస్య సుభగా ప్రాగ్వ్యోమయానంగతా
తేనైషా కృతకౌతుకా తదఖిలం ద్రష్టుం ప్రతస్థే స్వయం॥ 1

ఇట్లు మందిరములు, వనములు, సేవకులు, దేవతులతో కూడిన ద్వీపమును నిర్మించి దానిఁగూర్చి విస్తరముగాఁ బరమశివుఁడు దేవితోఁపలికెను. అంతటనామె దానిఅభిప్రాయమును దెలిసికొని, ఆక్షణమే యాకాశ విమానముపై నెక్కి కామేశ్వరునిచే ఉత్సాహపరుపబడినదై, ఆయననుగూడి, ఆకట్టడములను జూచుటకు బయలు దేరెను.

ఏలాంభోరుహ నారికేళ కదళీఖర్జూరపూగాదయో
ద్రాక్షాదాడిమనింబచూతపనసా స్తాంబూలవల్ల్యాదయః।
జాతీచంపక పారిజాతవకుళాఽశోకాః కదంబాదయ 2
స్సన్త్యాఢ్యాః కుసుమాన్వితాశ్చ లలితే! వంధ్యా నసంత్యుద్భిదః॥

ఓ లలితా! యిక్కడ, ఏలకులు, పద్మములు, కొబ్బరిచెట్లు, అరటిచెట్లు—కర్జూరపుచెట్లు—పోకచెట్లును ద్రాక్ష—నిమ్మ—వేప—మా

మిడి—పనసలు—తములపాకుతీగెలు మొదలైనవియు—జాజి, చంపక, పారిజాత, పొగడ, అశోక, కదంబ మొదలయిన పూలచెట్లును, ఫలించెడివన్నియు ఫలములతోడను బుష్పించెడివన్నియు పుష్పముల తోడను కూడుకొనియున్నవిగాని గొడ్డుచెట్లన్నవి లేవుసుమా! అని దేవితో శంకరుడు చెప్పుచున్నాడు. రెండు శ్లోకములతో నుద్యానవనవర్ణన చేయబడినది.

చూతంపశ్య శిలీముఖైః శ్శుకకులైః పుంస్కోకిలై ర్నాదితం
తన్మూలె నవమల్లికాం చ వికసత్పుష్ప ద్రవస్యందినీం
శాఖాభిః పరివేష్టితాపి నిబిడం దార్గ్వాయునాభర్త్స్యతె
గాఢాలింగన విహ్వలాంగలతికా రుష్టా నవోఢా యథా॥ 3

శుకములచేతను, గోయిలలచేతను, ధ్వనిచేయబడుచున్న యీమామిడిచెట్టును దానిమొదట పుష్పద్రవమును వెలిబుచ్చు నవమల్లికను జూడుము. అది మామిడిచెట్టుయొక్క కొమ్మలచే కౌగలించుకొనబడి నప్పటికి గాలిచేకొట్టబడినదై, కోపముతో ప్రియుని కౌగిలినుండి, తప్పించుకొని, పారిపోవుచున్న నవోఢవలెనున్నది చూడుము! చూడుము!

మిత్రప్రేమ లసత్కరాగ్రవిదలత్పత్రత్రుటత్కంచుకా
మీనాస్ఫాలితపంకజోరుముకుళ ప్రస్పందివక్షోరుహా
క్రోశత్పత్రికులోరుపత్రవిసరవ్యాధూత భృంగాలకా 4
రమ్యోద్యానమహీప్రియెవ విరహే మోదంతనోత్యుత్సుకా॥

మిత్రుడనగా=సూర్యుడనియు నర్థముగలదు. అతని ప్రేమకలితమైన కరస్పర్శచే విడుచుచున్న పత్రములనెడు, వదలింపఁబడుచున్న కంచుకములు గలిగినట్టియు, మీనములచేఁగొట్టఁబడి కదల్చబడుచున్న తామరమొగ్గలనెడి వక్షోరుహములు కలిగియున్నట్టియు, కెవ్వున కేకలువేయుచు నెగురుచున్న పక్షులయొక్క పెద్దరెక్కలచేఁ

గొట్టబడిన తుమ్మెదలనెడి ముంగురులుగల యీసుందరోద్యానవనము విరహకాలమందు నత్యుత్సాహముగల ప్రియురాలిసమావేశమువలెనే ఆనందమును కలుఁగజేయుచున్నది.

ఇటుపైన నరణ్యములయందలి విశేషములను
గనఁబరుప బోవుచున్నారు.

ఝంఝామారుతవేగ కంపిత జరచ్ఛాఖాగ్రనిష్పేషజై
ర్గాయద్వంశఘనాంధకార సుషిరప్రాంతస్థఝిల్లీశతైః
నీరాధారగలజ్జలైశ్చ సతతం శాఖామృగైః కాననే 5
నృత్యద్భిః క్రియతే మయూరమిథునైః కోలాహలః శ్రూయతాం॥

పెనుగాలిచేఁగదల్పబడుచున్న యెండుకొమ్మలయొక్క రాపిడిచేతను, గానము చేయుచున్న వెదురుపొదలయందలి బిలద్వారములయందున్న కీచురాళ్ళచేతను నీరాధారములనుండి పడుచున్న నీటిప్రవాహములచేతను, కిచకిచలాడు కోతులచేతను, నాట్యముచేయుచున్న నెమలి దంపతులచేతను నీయరణ్యము కోలాహలముగనున్నది వినుము.

మా భైషీః గిరిగహ్వరాంతరగతా గర్జంతి కంఠీరవాః
ప్రావృణ్మేఘగభీరభీషణరవం మత్తా భృశం జృంభయా 6
శార్దూలాః ప్రతిబింబితైః స్వసహజలై యుధ్యంతి సాక్రోశనం
కాఙ్క్షితిర్నిజ వాహనా ద్గిరిసుతే! దైత్యాస్త్వయా ఖండితాః॥

భయపడకుము! పర్వతగుహాలయందు మదించిన సింగములు, వర్షాకాలమేఘములవలె నిద్రాబద్ధకముచే భయంకరముగ నఱచుచున్నవి. పెద్దపులులున్నూ, నీటియందు కనబడుచున్న తమప్రతిబింబమునుచూచి దానితో రోషావేశముగలిగి యుద్ధము చేయుచున్నవి.

అయ్యో ఎంత పొరపాటు ! నీస్వంతవాహనమైన జంతువులఱచిన నీకేమిభయము ? యిదియుఁగాక నీవు పర్వతరాజపుత్రివి. రాక్షసులు కూడ నీచేసంహరింపబడినారు అని కొంచెము పరిహాసమాడెను. ఇచ్చట పెద్దపులులయొక్క నైసర్గికమగు కోపావేశము కనపరుప బడినది.

సందగ్ధా విపినేద్రుమా ఇతిశుచం ప్రిజ్ఞానిధే! మాకృథాః
పూర్వం రాజ్యమదేన దర్పితనృపాస్సంత్యక్తభ్యలోకాన్వృథా
ప్రాప్తాస్థావరతాం దవానిధనకృత్తత్కర్మశాంతాయం
విద్ధిదంకృపయా మయా విరచితం దాతుం సుజన్మాంతరం॥ 7

యీఅరణ్యమందుండు చెట్లు కారుచిచ్చుచే గాల్చబడుచున్నవని నీవు ఖేదపడకూడదు. ఏమన ! పూర్వము రాజ్యమదముచే గ్రొవ్విన రాజులందఱుఁ బరరాజులనందఱను నిర్హేతుకముగ బాధించి యీస్థావరజన్మము నొందినారు (శరీరజైః కర్మదోషైర్యాతి స్థావరతాంనరః, మనుస్మృతి) వారికి మరల నింకొక మంచిజన్మమిచ్చుటకు నీదావాగ్నివారియందుగల ప్రేమచేతనే నాచేఁగల్పింపబడినదని నీవు తెలిసికొనవలెను. అట్లుకాదేని వీనికిమఱిరోగము లటస్థించును? అని శంకరుడు తాను లయకర్త గనుక తనయందు క్రూరత్వముకలదని ఆమె దురభిప్రాయపడునని ముందుగ తానేదానికి సమాధానము చెప్పుకొనెను.

భల్లూకాః కథమప్యుపేత్య శనకైర్వృక్షాగ్రసంధానితం
మధ్వాకారమపాస్య తద్గతరసం నిశ్శంకమాపీయ్య హా!
ఘ్రాణాంతర్గత మక్షికాభిరనిశం వాశ్యంత్యమీ దంశితా
హ్యాశాపాశవశంగతాల్పమనసా మేవం విపత్కల్పతే॥ 8

చెట్టుకొనయందు వ్రేలుచున్న తేనెపట్టునెట్లో నెమ్మదిగనెక్కి దానినూడబెరకి వానియందుగల తేనెను లెస్సగదాగి ఆహా! ఆసమయ

ముందు ఘ్రాణరంధ్రములలో దూరికుట్టుచున్న తేనెటీఁగలచే బాధపెట్టఁబడినవై, చెవులు బ్రద్దలగునట్లు ఆయెలుగుబంట్లు అరచుచున్నవి. లోకములో నాశాపాశమునకులోనైన దుర్బుద్ధిగలవారి కిట్టిదురవస్థ కల్పింపఁబడుచున్నది, "ఆశాయా దాసాయే తే దాసాసర్వస్యలోకస్య ఆశాదాసీ యేషాం తేషాం దాసాయతేలోకః॥" అనేన్యాయమిక్కడ బోధింపబడినది.

యేవ్యాళా స్తరుకోటరాంతరగతా సత్తుం కులాయోద్భవా
నారోహంతి ఖగై ర్విదారితఫణా వ్యగ్రా లుఠంత్యంజసా
సాధూనా మపకారమాకలయితుం నిర్హేతుకం యేరతా
స్తేషాంసర్వ్మనసాం తదేవఘటతే దైవా త్సదా సుందరి! 9

ఓ సుందరి! చెట్లతొఱ్ఱలలోనున్న పక్షిగుడ్లను తినుటకై బయలుదేరి చెట్లెక్కుచున్న త్రాచుపాములు పక్షులచేఁజీల్పఁబడిన పడగలుగలవై, ఇదిగో త్రాళ్ళవలె క్రిందకు వ్రేలుచున్నవి. సాధువులైన జంతువులకైన నపకారముచేయుటకు యత్నించువారలకెల్లప్పుడు నిట్లే విపత్తు సంభవించుచుండును సుమా!

పాషాణై రాసమంతా ద్విఘటితగమనా ఘోషముచ్చైర్వదంతా
న్మార్గం విక్షేపయంత్యో జలలవనికరాం స్తత్ర తుచ్చావపాతైః
గంభీరావర్తవేగా స్తటరుహనివహా న్పాటయంత స్సమగ్రం 10
కూజద్భిః పక్షిసంఘై ర్నిగిళితజలచరా శ్శైలధారాః ప్రయాంతి॥

ఎల్లెడలను పెద్దపెద్దరాళ్ళచే నడ్డపెట్టఁబడినవేగముగల పారుటచే శిథిలమైన గమనములుగలవై, అందందు, ఎత్తైన ప్రదేశములనుంచి పడుటచే నీటినంతటను తుంపురులుగ పైకెగురఁగొట్టుచు గొప్ప సుడిగుండములతో తీరమందున్న చెట్లను సమూలముగాఁ డబెరికి కిలకిల ధ్వనిచేయుచున్న పక్షులచే మ్రింగబడుచున్న మత్స్యములుగల యీ

నదులు ప్రవహించుచున్నవి. యీనదీపాతమువలన తటస్థమైన మడుగులో ఏనుగులుచేయు క్రీడనుగూర్చి శంకరుడామెతో నిట్లు ముచ్చటించుచున్నాడు.

శుండాంతస్థసశైవలోరునళినీకాండైశ్చకేచిద్ద్రిదే
శుండాపీతజలైశ్చకేచిదనయాః క్రీడంతిమత్తద్విపాః
శుండాగ్రైశ్చనయంతి మత్తకరిణీః క్రీడార్థమన్యేబలా 11
త్తైశుండోభయపార్శ్వరూఢరదనాఃప్రేక్ష్యాస్త్వయామాంసలాః॥

తుండములయందు ధరింపఁబడినట్టి నాచుతోఁగూడిన తామరతీగెలతోను తుండములతోఁ బీల్చబడినసీటితో సీమదపుటేనుగులు క్రీడచేయుచున్నవి. మఱికొన్ని ఆడేనుగులను తుండమునఁబట్టి క్రీడకొఱకీడ్చుచున్నవి. తుండములయొక్క యుభయపార్శ్వములయందును పెరిగిన దంతములుగల యీమదపుటేనుగులు సీచేజూడదగినవిగానున్నవి.

ఇంతవఱకును దాఁగుచూచిన జంతువులన్నిటిలోను పురుషజంతువులే అందముగా నుండుట గాంచి ఆపరదేవత, శివు నిట్లు ప్రశ్నించుచున్నది.

శంభో!పూరుషపక్షపాతమకరోత్సృష్టౌ విధాతాస్ఫుటం 12
సర్వేషాం మృగపక్షిణా మపిదృఢం రమ్యాం వపుర్దత్తవాన్
పశ్యత్వం మృగరాజకుంజరవృషాన్బారానతం బర్హిణాం
కింకేనార్య స్త్రీబలాః కృతా బతవిధేః కిం!తన్నదుశ్చేష్టితం?

ఓశంకరా! సృష్టియందంతటను బ్రహ్మ పురుష పక్షపాతమును జేసినట్లునాకుస్పష్టమగుచున్నదిపమనఁగా!సమస్తమృగములకు,పక్షులకు గూడ దృఢమైనట్టియు, సుందరమైనట్టియు శరీరమీయబడినది. దానికి

నిదర్శనము చూడుము! సింహము, ఏనుగు, ఆంబోతు, పావురము, నెమలి, మొదలైనవన్నియు పురుషజంతువులె చక్కనివియు, బలము కలవియునై యున్నవి. ఆయబలలగు యువతులీ బ్రహ్మ కేమిచేసినారు! అది తప్పుపనికాదా ? అనిశివునిఁబ్రశ్నించెను.

బాలే!సృష్టివిజృంభణాయ విధినా జాతిద్వయం కల్పితం
పుంయోగం లలనావ్రజంతి ముదితా దానాదిభి ర్లాలితాః।
స్త్రీణాందాసజనాన్స్వయం యదకరోత్ప్రాజ్ఞాన్వివేకోన్నతా
న్తత్కిం!పూరుషపక్షపాతమధవా! స్త్రీపక్షపాతం వద! 13

ఓచిన్నదానా! సృష్టివిజృంభణ కొరకే జాతిద్వయము కల్పించబడినది. (శ్రుతి — "స ఏకాకీ నరమతె సద్వితీయమైచ్ఛత్") స్త్రీలు, దానముచేతను, మధురోక్తులచేతను పుంయోగమునొందుచున్నారు ఇంతేకాక, ప్రాజ్ఞులై వివేకులైన మగవారిని స్త్రీలకు దాసజనులుగా సృష్టించెనే! — అది పురుషపక్షపాతమందువా! లేక స్త్రీపక్షపాతమందువా! చెప్పుము. అని శివుడు ప్రత్యుత్తరమిచ్చెను.

దాసీభర్తురితి బ్రువంతి మునయో వామాం కథం శంకర!
వ్యత్యస్థాని వచాంసి కైతవ ధియా బ్రూషే నయుక్తంతవ
వ్యత్యస్తం వనకైతవంవ నతథం దేవి!త్వయా హంశపె 14
దాస్యంకం! శృణుపాదతాడనమపి ప్రాప్నోతి వాహో యధా॥

ఓశంకర! పెద్దలు, ఆడదానినే భర్తకు దాసినిగాచెప్పిరే! అట్టిస్థితిలో నీవు కపటముతోనిట్టి తలక్రిందు మాటలు చెప్పుచుంటివి నీకుతగదు;— ఓదేవి! నీయాన. నేనుతలక్రిందుమాటలు చెప్పుటలేదు. యిందు కపటమున్నూ లేదు అబద్ధమంతకన్నులేదు. పురుషుడుదాసత్వమేగాక గుఱ్ఱమువలె తాపులనుకూడ అనుభవించును. యిదిసామా

న్యముగా లోకములో జంతుపరసమందు నిత్యమును జూచుచునే యున్నాము.

లుబ్ధత్వం ఖలు రమ్యవస్తునిచయే యుష్మాకమఙ్గానవే!
బాలానామపి లాలసో విధివశాదా యౌవనం మాతృషు 15
దారేచ్ఛా సముదేతి సంతతమహో! పుంసాంకిమాలంబనం
సౌందర్యం యదినాస్తి పూరుషగణే వ్యగ్రా భవేయుర్జనాః॥

ఓసుందరీ! మీకందరకు సదాసుందరమైన వస్తువులయందు ప్రీతికలదు. పిల్లలకు యౌవనప్రాదుర్భావమగు నంతవరకు అవసరమగుటచే తల్లులయందు ప్రేమగలదు. పురుషులకు దారేచ్ఛ యెల్లప్పుడును దయించుచున్నది. కానవారికేమిసాధనము? పురుషులయందు సౌందర్యమే లేనియెడ సృష్టియొక్క విజృంభణమెట్లు?

లోకే సుందరతాజనస్య సతతం భోక్తుః ప్రమోదాయవై
తస్మాదేవ మనూనసుందరజనం భోగార్థమాసాం దదౌ
కాంతస్తాం చతురాననోపి దయితాం సంప్రాప్య హీ! మోదతే
కింవా? పూరుషపక్షపాతమకరో స్త్రీపక్షపాతంవద?॥ 16

లోకములో నొకవస్తువయొక్క అందము దాని ననుభవించువారికిగాని తన సౌందర్యమువలన తనకెట్టిలాభమును లేదు. అందువలన మీస్త్రీజనముయొక్క మోదముకొరకే సృష్టికర్త యిట్టి అందమైన పురుషులనుసృజించెను. మఱియు నాతడు మనోహరుడైనను తనస్త్రీని ప్రియురాలినిగ స్వీకరించి పాపము! సుఖించుచున్నాడే. ఇప్పుడు పురుషపక్షపాతము చేసినాడందునా? స్త్రీపక్షపాతముచేసినాడందునా?

స్వర్ణాద్యాభరణాని చుంబననఖచ్ఛేదాని దానానివా
రత్యున్మాదకభేషజాని భువనే స్త్రీతోషణాన్యే వహి
పుంసామేషు నచైకమప్యభిహితం రత్యంతసేవాం వినా
కింవాపూరుషపక్షపాత మథవా స్త్రీపక్షపాతంవద?॥ 17

బంగారుటాభరణములు రతిశాస్త్రమందుఁ జెప్పబడిన, చుంబనాదులు, దానములు, ఉద్రేకము కలిగించునట్టి ఔషధములు, కూడ స్త్రీలయానందముకొరకే. వీనిలో రత్యంతమువరకు వారిసేవ తప్ప నొక్కటియైనను పురుషామోదము కొరకు జెప్పఁబడియుండ లేదె! ఇప్పుడు పురుష పక్షపాతముందువా? స్త్రీపక్షపాతముందువా? చెప్పుము.

యస్యాత్తే భువనాని యస్య నిగమాశ్శ్వాసా నిమేషాః కలాం
స్సర్వేభ్యః పరివిభజ్య సృష్ట మఖిలం హృల్లోకమధ్యం గతః
మాయావీవ నిగూఢవచ్చరతియ స్సాధ్యో నవాగాదభి 18
స్తంవంద్యం నహినక్తు మీదృశవచో యుక్తం యథేష్టంవిధిం ॥

ఏమహామహుడు లోకములన్నిటిని సృజించుచుండునో యెవని శ్వాసలు, వేదములై రాజిల్లుచున్నవో యెవని రెప్పపాట్లు దినములుగా పరిణమించుచున్నవో యేమహానుభావుడు సృజించినదంతయు సందఱకుఁ బంచిపెట్టి తానుండుజోటులేక జీవుల హృదయాకాశములో బ్రవేశించి మాయదారివలె సర్వానుస్యూతమై చరించుచుండెనో, యేపితామహుడు నాగాదీంద్రియములకు సాధ్యుడుకాడో, అట్టి పూజ్యుడైనవిధిని నీయిచ్చ వచ్చినట్లు మాటాడుట యుక్తముకాదు. ఇంతదనుక కనపరచబడిన నెమళ్లు, కోతులు, ఏనుగులు మొదలైనవాని చేష్టలను పరిశీలించినదై ఆమెశివునితో తిరిగి పలుకుచున్నది.

వ్రీడాచ్ఛాదితమానసం పరిచయాద్ధావై ర్వినా నేతరైః
కామిన్యః ఖలుసూచయంతి విరహే దేతే తుపుంజంతవః
కామోన్మాదవిముక్తధర్మవినయాః కుర్వంతి తాభి స్సమం
స్త్రైణం శ్లాఘ్యమనిందితంచ భగవన్నిగర్హితం పౌరుషం 19

స్త్రీలు తమయొక్క చిత్తవృత్తిని పరిచయము కలిగినవెనుక హావభావాది చేష్టలచే గనపరచెదరేగాని పురుషజంతువులు తమ ఉద్రేకమునంతటిని దుశ్చేష్టలచే వెల్లడింతురుగాన స్త్రీలవ్యాపారము శ్లాఘనీయముగ నున్నది. ఛీ, పురుషజంతువులచేష్ట ఎంత దౌర్జన్యముగానున్నది! అని శివునితో దేవి మఱియు నిట్లు పలికెను. దౌర్జన్యము మృగపక్షులలో కూడకనిపెట్టి మరల దేవి యిట్లనుచున్నది.

త్యక్త్వానీడ మరణ్యసస్యమభిత స్సంపాద్య కంఠస్థితం
పోతేభ్యః ప్రవిభజ్య మన్యవిహగై రాయాంతి ఖమాంతరః
భుక్త్వా స్వోదరపోషణార్థ మఖిలం ధావంతి పుంపక్షిణః
క్రీడార్థం కరుణానతేషు భగవ న్నిగర్హితం పౌరుషం॥ 20

మఱియు తల్లిపక్షులన్నియుగూళ్ళనువదలి అరణ్యములందంతటను తిరిగి అక్కడక్కడ సంప్రాప్తమైన గింజలనుతాము దినక నోటియందుంచుకొని తమపిల్లలమేపుటకు దొందరగానెగిరివచ్చుచున్న యాడుపక్షులవెంటఁదగిలి యీపురుషపక్షులన్నియు దొరికినదంతయు దమకడుపుకై తినివైచి విహారార్థము పరుగిడుచున్నవి. వీటికావంతయు దయదాక్షిణ్యములున్నట్లు కనుపించుటలేదు. ఛీ! పురుషచేష్టబహు దౌర్జన్యముగానున్నదే! ఇంతకన్నను క్రూరమైన పెద్దపులుల చేష్టలను గూర్చిచెప్పుచున్నది.

వ్యాఘ్రాణాం శృణువచ్మి కామజనితంఘోరంమహాత్పాతకం
హత్వాకుంజగతాన్ధసంశయవరా నప్రాప్తనేత్రాన్సుతః
జాతాఽపత్యవినాశశోకవిధురాం వ్యాఘ్రీం రజస్రావిణీం 21
చంచద్వాలగురూత్తమాంగకలితా శ్చుంబంతి ధిక్తాడితాః॥

ఇకను పులులయొక్క మహాఘోరమైన మన్మథ చేష్టలను చెప్పెదను. మగపులి తనకుంగల కామవికారముచే నీనిన ఆడుపులి

యొక్క కళ్ళైన తెరవని పిల్లలనుచంపి రజస్రావమైననుతగ్గని ఆయాసము పులిచుట్టును దిరుగుచుం దోకనుదలనుద్రిప్పుచు అది కసరుచున్నను చుంబనము చేయుచున్నదే! ఛీ! యెంతదారుణము?

> పుంసః కష్టతితీవ్రమేవ కిమహో! కామేశ గుహ్యేంద్రియం
> బాలే! భూమిరసాత్మకం తదధునా వాతోద్ధతం తైజసం
> స్వాధిష్టానమితీరితం చసుఖదం సర్వేంద్రియాప్యాయకం 22
> గ్రామ్యా తద్విషయైకభోగజనితా వాంఛా నరాన్బాధతే॥

ఓశంకర! గుహ్యేంద్రియము పురుషుల నింత తీవ్రముగ బాధించుచున్నట్లగు పడుచున్నదే! దీనికిగారణమేమి! ఓచిన్నదానా! ఈ ఇంద్రియము స్థూలభూతమగు భూమినుండియు, నుదకమునుండియు బయలువేరుచున్నది. ఉత్పత్తికి హేతుభూతములై స్థూలత్వమును బొందన తుదిభూతములివి. అంతేగాక వాయుతేజస్సులయొక్క ప్రేరేపణకూడ దీనిపైకలదు. అందువలననే యాపుటకుసాధ్యముకాక విశేషమైన వాంఛను బుట్టించుచున్నది. స్త్రీకిట్టిబాధ లేదుగనుక నీవింత సులభముగ నీవిషయమునుగూర్చి మాట్లాడుచుంటివి. దీనినే స్వాధిష్టానమందురు. అనగా ప్రతిజంతువుయొక్క యావత్సత్త్వము ఇందుం గలదు. అందువలననే దీనినిమిత్తి మీరి వ్యయపరచినవారికి దేహదార్ఢ్యము తగ్గునని చెప్పుటకావంతయు సందియములేదు.

> దేవీభాగవతము — యోవా కామీ రహసి వీర్యత్యాగం కరోతిచ
> భూమిరేణుప్రమాణాన్వర్షం తిష్టతి రౌరవే॥

అన యెవరైనను కామోద్రేకముగలవారలై భోగార్హమైన స్త్రీలభ్యముకానిచో ఇట్లుచెడిపోవుట మనమెరుంగుదుము. అట్టివారు ఆవీర్యత్యాగముచే నెన్ని భూరేణువులు తడియునో అంతకాలము రౌరవమందుండెదరని చెప్పబడినది. మరియు వాత్స్యాయనః

సూ॥ శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణానామాత్మసంబంధేన మన సాధిష్ఠితానాం స్వేషుస్వేష్వానుకూల్య తః ప్రవృత్తిః కామః=అందుచే నిది నింద్యకృత్యమైనప్పటికిని దేవతలనుగూడ మిక్కిలి బాధించుచున్నది. వాల్మీకిః=తీక్ష్ణకామాస్తుగంధర్వాః = యీవాంఛ యనవగతము పుట్టి బాధించుచున్నదని తాత్పర్యము. సర్వేంద్రియాప్యాయకమని చెప్పుటకు మఱియొక యుక్తి కూడకలదు. జ్ఞానేంద్రియము సంగతి మాత్రము చెప్పుచున్నాను.

శ్రోత్రేంద్రియము=ఆమె మధురాలాపములుచేతను,
త్వగింద్రియము = ఆమెగాత్రస్పర్శచేతను
చక్షురింద్రియము = తన్ముఖావలోకనముచేతను
జిహ్వేంద్రియము = చుంబనాదులచేతను
ఘ్రాణేంద్రియము = ఆమెదేహమందలి సౌరభముచేతను
ఆప్యాయమును పొందఁగలవు.

ఇటువలెనే కర్మేంద్రియము సంగతినికూడ బుద్ధిమంతులూహించుకొనవలయునే కాని నేను వక్కాణింపజాలను.

ఘోరారణ్యతిరోహితాద్రిశిఖరధ్వాంతాంతరే బర్హిణాం
దృష్ట్వాన్యాంచ తటిత్ప్రభాసు శిఖినీ సాకూత ముద్వీక్షతే
న్యక్కృత్వాపి ఘనస్యగర్జనమహోరూక్షం హి కేకాయతే
ద్విష్యంతి ప్రమదాశ్చమానిని నచేత్యంభావితా ఆర్తవే॥

మేఘావృతమైన మహారణ్యమందలి ఘోరాంధకారమందు మెఱుపు వెలుతురులయందగుపడుచున్న తన మగనెమలి మఱియొక యాడునెమలితోఁ గ్రీడించుటచూచి మేఘగర్జనమునుగూడ మించి తీవ్రముగ నఱచుచున్నది. మా స్త్రీలుమాత్రము ఆర్తవమందు గౌరవించకపోయిన యెడల ద్వేషించుటలేదా! జయమంగళః=రక్తజాః

క్రీమయసూన్నాక్షా మృదుమధ్యోగ్రశక్తయః స్మరసద్మసుకండూతిం జనయంతియధాబలం॥ అనునట్లు జంతుసంఘములో నిట్టి తీవ్రోద్రేక ము ఆర్తమందగపడుచున్నది.

పూర్వోపార్జితకర్మసంచయవశా ద్వ్యాప్రిణినో వీృహితాం
సంప్రాప్తాః పునరేవతేప్రభవితుం పుంసాం శరీరంగతాః
తద్రేతఃప్రసవార్ధమేవసపుమా న్చేష్టాం కరోతీదృశీ
మాసన్నే ప్రసవే కదాపి లలనా ధత్తేక్షణం కిం! శిశుం॥

పూర్వార్జిత కర్మవిపాకముచే జీవులు తిరిగి పుట్టుటకు ముం దుగఁ గాయధాన్యాది జన్మమునొంది పురుషశరీరమందు రేతో రూపమును దాల్చియున్నారు. ఆరేతఃప్రసవార్ధము యీపురుషజంతు వులీ విధమైన చేష్టలఁ జేయుచున్నారు గాని దౌర్జన్య మనరాదు. స్త్రీలుకూడా ప్రసవమాసన్నమైనప్పుడు క్షణకాలమైనను శిశువును ధరించగలరా! అదియే పురుషునియందుగల ఔన్నత్యము. అట్టి శక్తి కలవాఁడె మహానుభావుడు అట్టి శక్తిహీనుఁడు పశుతుల్యుఁడే యీసంగతి ముందు వివరించఁబడును. ఇదియె పంచాగ్ని విద్య ఛాందోగ్యమందు ద్యు, పర్జన్య, పృథివీ, పురుష, యోషితలని, చెప్ప బడినది.

యావచ్ఛుక్రముదేతిధాతుగహనె తావచ్ఛరీరంభణం
ప్రేయస్యాః పరిచుంబనం తదపరం నిర్భుగ్నపీనస్తనం
చక్షుభ్యామపినేక్షతే త్యజనఖ త్యుచ్చైః కఠోరంవచ
స్సోత్కంఠాం దయితాం చశాంతవిరహో బ్రూతె రతాంతేయువా॥

ఎంతవరకు, రేతో రూపకమైన జీవులయొక్క తేజస్సుపురుష శరీరమందుఁ బ్రవహించుచుండునో, అంతవరకే యా ప్రియురాలి యొక్క పరిరంభణము, చుంబనము మొదలగు శృంగారచేష్టలుగాని

నిమ్మట నాప్రియురాలి వక్షోజములనైన కండ్లతో చూడదు, సరే కదా, కఠోరవాక్యములనుగూడ నెట్టి యువకుడైనను బలుకును, అందువలన నీపురుష జంతువులుచేయు దుశ్చేష్టలన్నియు, నాకేతః ప్రసహార్థము కాని, యీపురుషజంతువుల నైసర్గికమని అర్థాత్సిద్ధమగుచున్నది.

స్త్రీపుంభేదవిరుద్ధధర్మకథనా జ్ఞానాసి తత్వాంశే వె
దక్షుశ్శుక్రవిధారణె తుపురుషోబీజస్య ధాతాపునః
నస్త్రీదేహబలాన్వితా సిరజసస్స్రావం నిరోద్ధుం క్షమా
తస్మాత్తామబలాం వదంతి మునయస్తాపస్యవై పోషికాం॥

ఇంతేకాక స్త్రీపురుషులయొక్క విరుద్ధదేహ ధర్మమును జెప్పిన, నీకిందలి నిజము తెలియగలదు. శుక్రము యావజ్జీవము న్యాయపరముగుగుండ నాపుటకుఁ బురుషుఁడు సమర్థుఁడు, బీజమును నాఁటవాఁడును నగుచున్నాఁడు. కాని స్త్రీకట్టి సమర్థతలేదు. అందులకు బ్రయత్నించినను లాభములేదు. అందువలననే యామెదాని నబలను గాను, ఆనాటఁబడ్డ బీజమును పెంచుటకై నియోగింపబడినదానినిగా జెప్పుచున్నారు రజస్సునందుఁబ్రాణములేదు. బీజమే ప్రాణము, తేజస్సును అందులకే పురుషుఁడట్టి తేజోధారణ చేయువాఁడు గనుక యుత్తముడని చెప్పఁబడుచున్నాడు అంతేకాని, పక్షపాత బుద్ధితో నిట్లు సృజింపఁబడినారని చెప్పఁగూడదు. సంఘాభివృద్ధికై ఆ యీజంతుసహజమైన గుణములనుబట్టి కార్యవిభాగ మొనరించిరి గాని, పక్షపాతమని యనకూడదు. అట్లుగాక, స్త్రీలకు పురుషధర్మ ములప్పగించిన నన్నియు ధ్వంసమయిపోవును. పిల్లలను పెంచుపనిని పురుషులకప్పగించినయెడల యిప్పుడు ప్రపంచమందుండు మనుజులలో నాలవవంతు జనముకూడ నుండనేరరు అందులకే “ మాతృదేవో భవ ” పితృదేవోభవ ” అన్నచోట తల్లినెందులకు ముందుచ్చరిం చిరన “ గర్భాధారణపోషణాభ్యాం పితుర్మాతాగరీయసీ అని తండ్రి

కంటె తల్లికెక్కుడు కిమ్మత్తును ఆపస్తంబులవారిచ్చియున్నారు. గాన పెద్దలు చెప్పిన కట్టుబాట్లను దాటుటకుఁ బ్రయత్నించుట చాలతప్పు. ఆధునికులందరు బుద్ధిమంతులైన గావచ్చునుగాని తపోబలములేని వారగుటంజేసి దేనినియు మార్చుటకు తలచనైన గూడదు.

హేమాభా నవయౌవనా మదవతీ మత్తేభకుంభస్తనీ
దీర్ఘాపాంగవిలోలతారకదృశా సంలాపయంతీ ముహుః
వృద్ధస్యాపి తనోత్యనూనకుతుకం స్వాంతఃపురస్థాసతీ
మేఘచ్ఛన్నమహీందుఖండముదయే సింధోర్యథా సుందరి॥

ఏకాంతమున జేరిన యొకయువతి బంగారు దేహకాంతిగలదై గజకుంభములవంటి స్తనములు కలదై క్రీగంటి ప్రసారములచేఁ జూచుచు సరససల్లాపములాడించుచున్నదై యెంతటిముసలికైనను మేఘావృతమైన ఇందూదయము సముద్రము నుప్పొంగించురీతిని నుత్సాహము పుట్టించకమానదు. విషయేంద్రియ సన్నికర్షగలిగిన ఇంద్రియములు పూర్వానుభవ స్మరణనుజేసికొని చలించక మానవు. దీనికింకొక కారణమునుగూడ చెప్పెదను ఏమన రుచిగల పదార్థము కనఁబడినప్పుడు నోరూరకమానదు. పాటపాడినచో శిశువులు, పాములు, గోవులు మొదలైనవికూడ మోదమొందుచున్నవి. కనుక అట్టి చాపల్యములేకుండ చేసికొనుటయే ప్రాజ్ఞత.

ధాతూనాం ఖలువీర్య మస్తినికరం ప్రాణశ్చ తేజస్తథా
తేనాఽసౌపురుషోబలాధికజనిః స్సర్వేషు జాతుష్వపి
నైతాదృక్కలశోణితంతు లలనాదేహోద్గతం మృత్సమం
తస్మాత్తా మబలాం వదంతి మునయస్తస్యాః పుమాన్పోషకః

శుక్రము పురుషశరీరమం దితర షడ్ధాతువులయొక్క సారమున్నూ, తేజస్సును, అదియే ప్రాణమునయియున్నది. అందువలననే

పురుషుఁడు బలాధికుఁడై పశుపక్షులలోఁగూడ బుట్టుచున్నాఁడు స్త్రీదేహజనితమైన శోణితమునకట్టి సామర్థ్యములేదు. అందువలన స్త్రీని యబలయనియు నామెను సంరక్షించువాఁడు పురుషుడేయనియు పెద్దలు చెప్పుచున్నారు. పురుషునియందుగల ధైర్యసాహసములు స్త్రీలకుండకపోవుటకిదియే కారణము. మరియు వీరికి మజ్జాధాతువు దగ్గరనుంచిరో, బలముతగ్గి, కండబలములేక, యెంతబలముగల స్త్రీకైనను కండబలముండనేరదు. (Muscular formation) భీమబలుఁడైన (Sandow) దొరయును స్త్రీలకెంత కసరత్తుచేయించినను పుందేహలక్షణముండనేరదని తన Physycal culture యను పుస్తకమునందు స్పష్టముగవ్రాసెను. ఇంతేకాక ఇంకొక నిదర్శనము కూడ జెప్పెద ? ఏమన, ఈకారణముననే వారికి పురుషునివలె ఆపాదమస్తకము రోమములుండక, ఏకదేశమై, వక్షశిరస్సుయందె విశేషముగ మొలచును. అట్టి మజ్జాధాతువ విశేషించి దేహమందిమిడి యుండుటచేతనే వస్త్రాదులకును దేహమందు రోమగ్రాహ్యము విశేషముగ నుండనేరదు. అనగా మాంసమందణగియున్నదని తాత్పర్యము. మరిన్ని స్త్రీలరక్తబలమంతయు, యౌవనకాలమందు స్తన్యరూపముగ మారిపోవును ఈకారణములచే స్త్రీ నైసర్గికముగ నబలయేగాని సబల కానేరదు.

> యానారీ పతిమేవచిత్తఫలకే సంస్థాప్యహృష్యత్యహో
> తస్యాస్సంతతి రప్యపాత్త విభవా స్యాన్నిర్మలా కీర్తితా
> యావాస్వైవపహారిణీ భవతి తద్గోత్రం భవేత్కుత్సితం
> తస్మాత్సాకులపాలికా సహచరీ గోప్యా ప్రియత్నాన్నరైః॥

ఏస్త్రీయనవరతము తనభర్తను చిత్తఫలకమునందుంచుకొని ఆనందించుచుండునో ఆమెసంతానముకూడ నిర్మలమై కీర్తిప్రతిష్ఠలు కలిగి మెలగుచుండును. ఎవతె యథేచ్ఛగా సంచరించుచుండునో వారి

వంశమంతయు భ్రష్టమయిపోవును. అందువలన స్త్రీని "కులపాలికా" అని వక్కాణించి దానిని సర్వవిధముల గాపాడవలయునని చెప్పినారు. వాల్మీకి— నపిత్ర్యమనువర్తంతేమాతృకంద్విపదాః Children take more after their mother అనికూడ కలదు. కనుక యెచ్చట స్త్రీలు చెడెదరో వారివంశమంతయు చెడ్డదనియె యూహింపక తప్పదు. 'స్త్రీపుంవచ్చప్రభవతి.యదాతద్ధిగేహం వినష్టం.' ఆడుది పురుషునివలె నెప్పుడు వీధికెక్కునో ఆనాడే కొంపచెడినదని యర్థము. గనుకనే మనహిందూదేశమునకీ దురవస్థ వచ్చెనని నాసిద్ధాంతము.

ప్రజ్ఞావాన్వది సంహతేంద్రియబలో గాంగేయతుల్యోభవే
ధ్ధైర్యోత్సాహబలప్రతాపముదిత స్స్యాత్కామచారస్సదా
స్వచ్ఛందంమృతిమేష్యతి స్వతపసా లోకానవత్యాదరా
న్నోచేన్నశ్యతి పండితోపి నచిరా ద్వీరోయథారావణః॥

కనుక ప్రజ్ఞావంతుడైన మహాపురుషుడింద్రియ వేగము నాపుకొన గలిగెనేని భీష్మునితో సమానమైనవాడై ధైర్యోత్సాహముతో గూడుకొనినవాడై కామచారుడై తనకిష్టకాలమందే మృతినొందును. తనతపోబలముచేతనే లోకముల నుద్ధరించును. అట్లుగాక ఇంద్రియలోలుడయ్యెనేని మహాపండితుడైనను రావణుని వలె నచిరకాలములోనే నశించును. కావుననె ప్రాయశ్చిత్తకాండ యందు పరదారాసంగమము చేసినవారికి ప్రాయశ్చిత్తము నిర్ణయించుటలో ఆపస్తంబులవారు "ఖరాజినం బహిర్లోమపరిధాయ దారవ్యతిక్రమిణె భిక్షామితి సప్తాగారాణి చరేత్" అని విధించినారు. మరియు "శిశ్నచ్ఛేదం సవృషణస్య" అని చెప్పియున్నారు. ఈ తేజస్సును నిరర్థకముగా వ్యయపఱచెడు నభాగ్యులకు మఱియొక నరకమునుగూడ వక్కాణింపబడియున్నది.

ధాతూనాంమలమోచనంతుసహజం కేశాస్తుమజ్జోద్భవా
స్నస్తీనాంనఖదంతపంక్తినిచయం తచ్ఛోణితస్యస్రవః
శుక్రస్యాపివినాచ్యుతిర్న హిపుంసాం నర్తుంత్యజస్యాశ్రితా
యావన్నాలసదీ రసాధికజలా జిహ్వారసాన్స్యందతి॥

సప్తధాతువులకు మలోత్సర్గనము సహజమైయున్నది. ఎట్లనగా మజ్జనుండి రోమములు మొలచును ఎముకలనండి నఖములు, దంతములు మొలచును. స్త్రీదేహమందుత్పన్నమగు రజస్సునకుఁ బ్రతి నెలకు నైసర్గికముగ స్రావము కలుగుచుండును. కాని పురుషుని దేహమందుదయించెడు శుక్రమునకట్టి నైసర్గికమగు స్రావమేది! కనుక దానినాపుటకు మిక్కిలి క్లేశపడనుగాని "జితే రసే జితంసర్వం" మను నట్లెంతవఱకు జిహ్వేంద్రియముతో షడ్రుచులతోను మానవులు భుజించుచుందురో యంతవఱకు దానినాపుట కసాధ్యమగును. దీనిని నా పగోరెడి మహాపురుషులు ముందు జింహ్వేంద్రియము నరికట్టవలెను అట్లుకాదేని వేరొకసాధనము లేదు.

చరకః— రసాత్వఙ్మాంసమేదోస్థిమజ్జాశుక్రాణిధాతవః
మలాని— స్తన్యంరజశ్చ మాంసవసా, స్వేదం, దంతాః కేశాః ఓజః.

శాస్త్రాణాంఖలుసారమేకమధునా వక్ష్యేమతానాం శివె
యంభోగా నవిమోహయేయు రఖిలా రాజాధిరాజస్యవా
నార్యోవా సవిలాసవిభ్రమలసచ్చేష్టాభి రుద్రేకితా
యంభక్ష్యాశ్చనుసంస్కృతాన్యపి సుధీ ర్యోరసన్నైవ పండితః

సమస్త శాస్త్రములయొక్కయు, సమస్త మతములయొక్కయు సారమైనమాటయొకటి చెప్పుచున్నాను వినుము. ఏమహానుభావుని మహారాజవైభవములన్నియు మోహపెట్టలేవో యేమహామహుని, వివరీతోద్రేకముగల టక్కులతోకూడిన స్త్రీలును మోహపెట్టలేరో యేధీరుని చక్కని రసవర్గములతో గూడిన పంచవిధభక్ష్యములును

నాకర్షించలేవో వారేశూరులు, (శ్లో॥ ఇంద్రియాణాంజయీశూరః) వారేమహాపండితులు. (ఆత్మవేత్తాచపండితః) పుస్తకములు చదివిన వారు కారని తాత్పర్యము. ఇంతకంటె విశేషమేదియు లేదు.

మాయాకౌశలశూన్యజంతునివహై ర్లోకేతు సంత్రాసితే
జిహ్వోపస్థనిమిత్తకాః పశుసమాః కుర్యుర్నకిం మానవాః
కామ్యేష్వేవనియోజయంతిసతతం కర్మాణి పాపేరతా
స్తేషాముద్ధరణే త్వమేవకుశలా నాఽన్యాగతిఃపావని॥

మాయయు బుద్ధికుశలతయులేని జంతుసముదాయము చేతనే లోకములిట్లు బాధింపబడుచుండగా జిహ్వోపస్థలనిమిత్తమై జీవించుచున్న మానవులేమిచేయరు! మఱియుఁ గర్మలన్నిటిని, గామ్యములయందే వినియోగపరచుచు బాపమందే యాసక్తిగలవారై యుండువారినెట్లుద్ధరించవలెనో నీకే తెలియవలయునుగాని ఇతరులెరుంగరు. (అనగా అవిద్యానివృత్తి చేయుటకామెకే సమర్థత కలదుగానియితరులకెంతమాత్రమును శక్తి చాలదని భావము.)

ఇత్యాకర్ణ్య వచశ్శివేనభణితం రోమాంచితాంగీ మనా
క్కందర్పేందు సమాన కోమలరుచం సర్వాంగరమ్యాకృతిం
కించిద్వీక్ష్యశివం దృశామసృణయా వ్రీడానతాచేంగితం
జ్ఞాత్వానేచ్ఛతి సాప్రియేణ సహసా వక్తుంలిఖంతీభువం॥

శివునిచేఁజెప్పబడిన యీపలుకుల నన్నిటినివిని, మన్మథునితోను చంద్రునితోను సమానమైన యాకారముగల యాపరమశివుని ప్రేమప్రవాహముగల దృష్టితో గొంచెము సాభిప్రాయముగజూచి, పులకాంకితయై సిగ్గుపడి యతని మనోగతము తెలిసికొని శీఘ్రముగా మారుపలుకుటకేమియుదోపక ముగ్ధాంగనవలె కాలు క్రిందరాచుచు నూరకుండెను. అంతట శివుడు మరలఁదానుకట్టించిన కట్టడములను బ్రాకారములనుగూర్చి చెప్పుటకారంభించెను.

క్ష్మాభృత్పంక్తి సమావృతేఽతిగహనే ద్వీపే సుధాబ్ధ్యంతరే
లీలార్థం విపులం మయాఽరచితం పూర్వం యదుక్తం త్వయా
ప్రాసాదాగ్ర నివేశితాఽచ్ఛకలశన్యస్త ప్రదీపాళిభిః
పశ్యేదం తవ దేవి! రంజితపురం పూర్ణేందుబింబోపమం॥

ఇదిగో చూడుము! ఈపర్వతపంక్తుల మధ్యనున్న చెట్లచాటున నున్నదే నీవు పూర్వము కోరినపద్ధతిగా గట్టబడిన మణిద్వీపము, ఆసౌధాగ్రభాగమందుంచబడిన గాజుబుడ్లయందుగల దీపపుఁగాంతులచే నిది పూర్ణేందు సదృశమై రాజిల్లుచున్నది.

సమ్యక్సత్యే తృణవిరహితే దేశకాలానురూపం
బీజాన్యుప్త్వా కృషికృతమతి స్సీరపాణి స్సమంతాత్
భూయస్సించన్సలిలసరసై స్సస్యవృద్ధిం కరోతి
క్షీరాజ్యాదీన్ప్రతి దినమసౌ ప్రేషయత్యంతరే వః॥

లెస్సగాదున్నఁబడిన ( సీత్యంలాంగలినాహతం ఇత్యమరః ) యీప్రదేశమందంతట నేభూమికి నేఋతువున నేసస్యమనుకూలమో దానినరసి విత్తనముల నెల్లెడలఁజల్లి నీటిని సమృద్ధిగనిచ్చుచు సస్యవృద్ధిని జేయుచు పాలను నేతిని నిత్యము మనద్వీపమునకు వ్యవసాయమందు నేర్పరియగు బలరాముడు (సీరపాణిః అన్నది సార్థకమిక్కడే) పంపుచున్నాఁడు.

ద్రోణక్షీరా స్తదనుజముఖైః పాలితా అత్రగావో
జగ్ధ్వాఽసాయం మృదులయవసం మాంసలాస్తే మహోక్షాః
సంఘీభూతాః ప్రచురనినదా మృద్విలిప్తోత్తమాంగాః
క్రీడంత్యారా న్మదకృతరయాః కాశపుష్పేషు లీనాః॥

కుంభవృష్టిగ పాలనిచ్చునావులును, పెద్దమూపురములుగలిగి అంబాయనియఱచుచు గట్లను కుమ్మివేయుటచే తలనిండ రాచుకొన్న

బురదకలిగి ఆబలరాముని తమ్ములు మొదలగువారిచే బాలింపబడిన వై యాసాయము లేతకసవును లెస్సగదిని మదించినవై రెల్లుపువ్వుల చాటున గ్రీడచేయుచున్నవి చూడుము!

క్షీరోదస్వత్తటవినిహితా స్సాదిభిర్ధారితాస్తె
హేషారావైః కవికహనవైః ఫెనరాశింవమంతః
నృత్యంత్యూర్ధ్వం ముహురపిశనై ర్లాలితా వెగవంతో
ధారాయోగ్యాః కనకరచితస్యందనా బద్ధవాహాః 38

యీక్షీరసాగరమొడ్డున నుంచఁబడిన బండ్లకుఁ గట్టబడిన గుఱ్ఱములు అశ్వపాలకులచేఁ బట్టుకోబడి లాలింపఁబడినవై సకిలించుచుఁ గళ్ళెములను గొరుకుచున్నవై నురగలను గ్రక్కుచు ముందర కాళ్ళతో బైకెగరుచున్నవి. ఇవి ధారాయోగ్యాః (ఆస్కందితం, ధౌరితకం, రేచితం, వల్గితం, ప్లుతం, గతయోమీ పంచధారా ఇత్య మరః) యీఐదు విధములగు నడకలయందు నారితేరినవి. చురుకైన గుఱ్ఱమెప్పుడును నాల్గుకాళ్ళను నేలమోపి సమముగ నిలువనేరదు. కొంతదూరము పరుగిడి నలసినకొలది దానికి తీవ్రము హెచ్చు చుండును. అందులకె అశ్వపాలకులు వాటిని నిలచుండుకాలమందు సదాలాలించుచుందురు.

నీడాంతర్యాతపతతిరిసంభ్రిమరవైర్శ్రేణింగతామర్శ్మరై
స్సాంద్రాక్షిరోహతటద్రుమాః కిసలయైః పుష్పైఃఫలైరంచితాః
క్షీరాబ్ధౌప్రతిబింబితా అభిముఖం నిక్షేపితాదర్శకె
నూనంవాసకసజ్జికా ఇవ[illegible]వే సందర్శనీయామమ॥ 39

యీదట్టముగా పెరిగిన వృక్షములు, గూళ్ళకువచ్చిన పక్షుల కిలకిలధ్వనులతోను ఆయాకుల ధ్వనులతోను, చిగుళ్ళతోను, పుష్ప ములతోడను, ఫలములతోడను యీక్షీరసాగరములో ప్రతిఫలించి

యెదుటనుంపఁబడిన అద్దములో తనముఖమును జూచుకొనుచున్న వాసకసజ్జికలవలె నాకు చాలదర్శనీయముగనున్నవి చూడుము. నీట యందుఁగల ప్రతిబింబమును గూడ నీకవి వర్ణించినారు.

పశ్చైతాన్విబుధాన్సుధార్ణవచలత్తుంగోర్మిమాలాజలా
స్ఫాలక్షాళితసాంద్రసాను విలసద్రత్న ప్రభామండలే
నౌకామఘ్యగతానుపేత్యరభసం సంస్తుత్యసాంయాత్రికా
న్సింధుంతారయితుం నమంతి విబుధాస్త్వద్దర్శనోత్కంఠితాః॥

యీసుధాసముద్రమందలి తరంగముల తాకుడుఁచే గడుగఁ బడిన సానువులయందు ప్రకాశించుచున్న రత్నకాంతి పుంజమం దుంచబడిన పడవలలోనున్న సరంగులనుబ్రతిమాలుకొని సుధాసముద్ర ము దాటించుమని నీదర్శనమందాసక్తిగలవారలై వారికి నమస్కరిం చుచున్నారు. చూడు! చూడు!

అష్టాలోహమయాని సంతి దశవై దుర్గాణి రత్నైశ్శివే!
యద్యద్యేనకృతం తదేవయదిదం పుర్యష్టకం దేహినాం
ఆధివ్యాధిజరావిపత్తిరహితా స్సంపూర్ణకామాః ప్రజా
స్సంపశ్యంతిముదాన్వితా శ్చలలితే! త్వామేవ విద్యున్నిభాం

8 లోహములతోను, 10 రత్నములతోను యిక్కడి కోటలు కట్టబడినవి. ఏది యేయే లోహముతో నిర్మింపబడినదో దానియందు సమస్తము నాలోహమేకాని యితరములేదు. ఇదే శరీరములోని పుర్యష్టకమని చెప్పుచున్నారు. (పుర్యష్టకంసూక్ష్మ శరీరమా హుః 5 కర్మేంద్రియములు, 5 జ్ఞానేంద్రియములు, 5 ప్రాణాది వాయువులు, మనో, బుద్ధిఅహంకారములు మొత్తం 18అగుచున్నవి

ఈప్రకారమే వ్యాసమహర్షి పురాణములు 18 దింటినిగాను అందులో భారతము 18 పర్వములక్రిందనే యేర్పాటుచేసి 18 అక్షౌహిణుల బలగముతో 18 రోజులు యుద్ధము జరిగినట్లు వ్రాసినారు. గీతలుకూడ 18 అధ్యాయములుగానే చెప్పినారు కనుగ యీ 18 కింత యర్థమున్నది.

మరియు ఆధి (అనగా మనోవ్యాధి), వ్యాధి, ముసలితనము, నాశము లేక, సంపూర్ణకాములైనవారు అనగా, ఆత్మకాములైనవారు ఆప్తకాములగుదురని శృతి చెప్పుచున్నది. శృతిః "ఆత్మకామఆప్తకామ ఆకామగ్ంరూపగ్ం శోకాంతరం" అట్టి ప్రజలు విద్యుత్సమానమైన కాంతిగలనిన్నుఁ జూచుచున్నారుచూడుము. తటిల్లతాసమ రుచిష్షట్చక్రో పరిసంస్థితా అని లలితా సహస్రనామమందు చెప్పబడినది. అటువలె అట్టి ఆత్మకాములైనవారికితప్ప యీషట్చక్రాంతర్వర్తియగు పరదేవతాలోకనశక్తి కలుగదని తాత్పర్యము.

గీర్వాణ్యోమణిమందిరాంగణముఖే స్వీకృత్యదాస్యస్థితాః
జాతీచంపకమల్లికాసుమచయం పాద్యంచ నీరాజనం
ఏహ్యేహ్యర్చితుమాదరేణ మధురం గాయంతి తేమంగళం
పాణింధేహి మరాళమందగమనే మందంనయామ్యగ్రిణీః॥

ఈచింతామణిగృహాంగణమందు సురస్త్రీలు, జాజి, చంపక, మల్లి మొదలగు పుష్పములను, పాద్యమును, నీరాజనమును, దీసికొని నీమంగళము నతి మనోహరముగాఁ బాడుచున్నారు. రమ్ము. రమ్ము నీచేతిని నాకిమ్ము. నీవు మరాళమందగమనవు. నేను ముందు నడచుచు లోనికి నిన్ను నెమ్మదిగనే తోడ్కొనిపెళ్ళెదను. ఈ shake hand పద్ధతి పాశ్చాత్యుల యందే కాక మనలోగూడ చిరకాలమునుండి యుఁగలదు. వాల్మీకి రామచంద్రుఁడు సుగ్రీవ సఖ్యమొనరించు

కాలమున, "గృహ్యాతాంపాణినా పాణిర్మర్యాదా బద్ధ్యతాంధృవా" పాణిగ్రహణమునుచేసి స్నేహముకలుపుకొన్నట్లు వ్రాసినారు యిదియే మనలోగల పాణిగ్రహణోత్సవము ఈమెనుకూడ పరమశివుడు వివాహమాడఁదలచుకొనియే విశేషముగ స్నేహభావమును గనపరచుచు పాణిగ్రహణమొనరించుకొనెను.

గాయద్భిస్సురకిం నరోరగ గణై ర్వీణాదివాద్యాంచితైః
స్తోత్రై రుద్యదనల్పకంఠమధురస్వానై స్తథా సామగైః
కర్పూరాగరుమిశ్రపుణ్యసలిలోప్తైతై ర్మునీంద్రై ర్ముదా
శ్రీమాతు ర్మణిమందిరే శుభదినే పట్టాభిషేకః కృతః॥ 43

వీణాది వాద్యవిశేషములను ధరించిన సురకింనరాది సంఘముచేతను, గంభీరధ్వానములతో స్తోత్రములను చేయుచున్న సామవేదగాయకులచేతను, కర్పూరము, అగరు, జవ్వాది మొదలగు పరిమళద్రవ్యములచే సువాసితములగు పుణ్యనదీతోయములచేతను, బంచామృతములచేతను, నాజగజ్జననికా చింతామణిగృహమందు శుభదినమున సత్యాదరమున పట్టాభిషేకము కావింపఁబడినది.

త్యక్త్వాభైక్షం కపాలం విషధరవలయా న్ఘోరశాం శుష్కకృత్తిం
గంగామాచ్ఛాద్య విభ్రాట్సవినయనటనైః కోటికందర్పరూపః
లీలాభిర్నర్మవాక్యై రుపవనసదనే క్రీడయన్దర్శయంస్తాం
స్వీయూషం పాయయిత్వా స్వవశమకృతతాం మోహనాంగీం
మహేశః॥ 44

తరువాత నాపరమశివుడు తాను భిక్షాటనమొనర్చు కపాలమును బాముల కడియములను నెండిన యేనుగుచర్మమును, పారవైచి గంగనుదాచి, కోటికందర్పరూపుడై (కోటికందర్పలావణ్యశ్చతుర్బాహుః త్రిలోచనః) దివ్యాభరణభూషితుడై అనేక లీలలను గనబర

చుచు నాయూరమ్యోద్యానముల యందామెతో నాడుచు నందందు గల చమత్కారములంగనబఱచుచు నమృతపానముచేయించి యా మోహనాంగిని దనవశమొనరించుకొనెను.

పార్శ్వస్థాః ఖలువీజయంతి ముదితాశ్శచ్యాదయశ్చామరైః
స్వర్వేశ్యాభరతాదయో మునివరా మార్దంగికా వైణికాః
శృంభామంజుముఖాంబుజాం స్మితముఖిం సింహాసనాధిష్టితాం
గాయంతి క్షణదాసు తామనుదినం శృంగారకే మండపే॥ 45

చింతామణి గృహమందుఁగల నాల్గింటిలోను మొదటిదైన యీశృంగారమండపమందు, శచీదేవిమొదలగువారు సంతోషపూర్వకముగా జామరముల వీవఁగా రంభ, ఊర్వశి మొదలగువారు మృదంగము వీణ మొదలగు వాద్యవిశేషములం దారితేరిన భరతముని మొదలగువారును నిద్రామాంద్యముచే నవ్వుచు సింహాసనాధిష్టితురాలైన యీనాపరదేవతనుగూర్చి నిత్యము రాత్రులయందు బాడు చుందురు. నేను చిరకాలమునుండి యీదర్బారులోను యీద్వీపమందే సంచరించుచున్నవాడనగుటంజేసి ఈసంగతులునన్నిటి నింత స్పష్టముగా నాచదువరులకుఁ జెప్పగల్గితి. నేను చూడనిది, నేనువినని దం దేదియునులేదు.

యైఃప్రాజ్యైశ్శతకోటిజన్మసుకృతాఽఽసీకైః త్రయీకర్మభి
ర్దుర్దాంతేంద్రియమర్దనైః కచతురైర్యోగైశ్చబంధానుగైః
విజ్ఞానేనచ సాత్వికేనతపసా ప్రాప్తాఃకథంచిత్పదం
తేభ్యస్సాదరమేనముక్తిసదనే ముక్తిం దదాత్యంబికా॥ 46

రెండవదగు ముక్తిమండపము. దీనియందాపరదేవత యేయే మహానుభావు లనేకజన్మములందార్జించిన సుకృతములచేఁగాని అనగా దేవాలయ నిర్మాణములు, నన్నసత్రనిర్మాణములు, వావికూపతటా

కాదినిర్మాణములు, వివాహాది శుభకార్యములుచేసి కొనుటకు ధన సహాయమొసర్చుట, లేక వేదవిహితమైన యజ్ఞాదిక్రతువులు చేయుటచేగాని, శమదమాదులచేగాని బంధత్రయముతోగూడిన యోగాభ్యాసము చేగాని నిర్మలమైన జ్ఞానముచేగాని, నిష్కామ్యమైన తపస్సు చేగాని, మఱేవిధముగగాని, యీస్థానమునకు జేరినారో వారికందఱకు సాదరముగ ముక్తినిచ్చుచున్నది. అనగా జ్ఞానబోధచేయుచున్నది.

ఏకాంతే మృదుతూలికాసనగతా తాంబూలరక్తాధరా
నీచైస్సుస్థితచేటికాకరతలైస్సంవాహితాంఘ్రిద్వయా
ఇంద్రాద్యష్టదిగీశ్వరాష్టసచివస్మృత్యాదిశక్త్యావృతా
తత్తత్కర్మపృథక్ప్రసంగ్యవిముఖా స్మేరాననా పృచ్ఛతి॥ 47

నాల్గవదియగు ఏకాంతమండపము. ఇందుమెల మార్దవమైన హంసతూలికానిర్మితమగుసింహాసనమందాసీనురాలై, తాంబూలమారగించుచు క్రిందనుగూరుచున్న చెలికత్తెలచే పాదసేవచేయబడుచున్నదై, ఇంద్రాద్యష్టదిక్పాలకులతోడను, దన యష్ట మంత్రులతోడను స్మృత్యాది 16 మహాశక్తులతోడను గూడుకుని, బ్రహ్మాదులను వారివారి కృత్యములనుగూర్చి ముందుచెప్పబోవురీతిని మందస్మితవదనారవిందయై ప్రశ్నించుచున్నది. ఈ అష్టదిక్పాలకులు, నష్టమంత్రులు షోడశమహాశక్తులు, పూర్వము ప్రాకారవర్ణనా ఘట్టమందు విస్తరింపబడిరి.

బ్రహ్మన్! భూరుహజీవహాండజజనిర్లోకే కథం స్యాత్త్రిధా
వక్ష్యేహం త్రివిధైర్నరాః ప్రసరమీ పాపైర్భవంతి త్రిధా
తత్రాద్యైర్తరుఫలగ్రహద్రుమలతా శ్యాల్యాదయః కాయికైః
కీటాః పంచనఖాదయో జలచరా నీడోద్భవా వాచికైః 58

శ్రుతిః— "భవత్యండజంజీవజముద్భిజ్యమితి" అను శ్రుతి కలదు ఆప్రకారము, మూడువిధములైన జన్మములెట్లుకలుగుచున్న

వని మొదట బ్రహ్మను ప్రశ్నింపగా నాయన యీరీతిని బ్రత్యుత్తర మిచ్చుచున్నాడు. కాయిక, వాచిక, మానసములచే మూడువిధములగు పాపములను మానవులాచరించుచున్నారు. అనగా, కరచరణాదులతో, నితరులను కొట్టుట, తన్నుట మొదలైనవి కాయిక పాపములనంబడును. వాచికమనగా నితరులను దూషించుట యబద్ధములాడుట మొదలగునవి. మానసికమనగా నితరులకు హానితలచుట మొదలగునవి. ఈమూడు విధముల పాపములచేతను మూడువిధములగు జన్మముల నెత్తుచున్నారు. 'నరాః' అనేపదముయొక్క వినియోగము కొంచెము విశదపరచెదను. నరునకుఁదప్ప నితరజంతువులకెట్టి పాపముండదని యభిప్రాయము. ఏలనన! వానికి వివేకము లేదు. అందువలన, నాయాజన్మలయందు నాపూర్వార్జిత పాతకానుభవమే కాని మరల నాజంతు జన్మలయందు జేసిన పాతకమంటదు. అందులకే వివేక చూడామణియందు శంకరభగవానుఁడు 'జంతూనాం నరజన్మ దుర్లభః' మని వక్కాణించియున్నారు. ఇఁక నామొదటిదగు కాయిక పాపముచే, ఫలించని, పుష్పించని చెట్లు కాయధాన్యాదికములగు మొక్కలునగుచున్నారు. 'అఫలగ్రహాః'అని మొదులకేల వక్కాణించవలసినదన, ఫలించు మామిడి, పనస మొదలగు ఫలవృక్షములకు, చిక్కుడు, కాకర, ద్రాక్ష మొదలగు లతలకును, పుష్పించు గులాబీ, మల్లి, జాజి మొదలగువానికి మనమెట్లు దోహదముచేసి నీటినిచ్చి పోషించుచుంటిమో అందరకు విశదమే. అందువలన, నట్టియాదర శూన్యమైన నీటిసదుపాయములేని అరణ్యకవృక్ష జన్మములనెత్తి బాధపడుచుందురని తాత్పర్యము.

రెండవదియగు వాచికపాపముచే క్రిమి కీటకాదులును 5
గోళ్ళుగల కుక్క, పిల్లి, పులి మొదలగు మాంసాహారజంతువులును రాబందు, డేగ మొదలగు పక్షులు నగుచున్నారు.

వ్యాధిగ్రస్త శరీరిణశ్చ వృషలా భిల్లాదయో మానసై
ర్మిశ్రైః సాత్త్వికరాజసైః సుకృతినస్త్వస్మిన్నజే జన్మని
స్థానంప్రాప్య సుఖాన్వితం తవకృపాలేశాత్ క్రమాజ్జన్మనా
మంతేయాంతి దివౌకసామపిపదం హేతుర్న నాహం శివే॥ 49

మానసిక పాపముచే, ఆమరణాంతము బాధించునట్టి శ్లేష్మాది మహావ్యాధిగ్రస్తులున్నూ, నీచజాతులును, కిరాతులును నగుచున్నారు. వీరు పచ్చిమాంసమునే దినుచుందురు. అయితే అట్టి పాపకృత్యమందు సాత్త్విక రాజస గుణములు జేరికయుండినచో చెట్టు జన్మకలిగినప్పటికిని తులసిచెట్టు మొదలగు పూజింపబడు వృక్షముల గుదురు. పశుజన్మ కలిగి పాలనిచ్చుగోవులును ఆబోతులునై యథేచ్ఛగ విహరించుచుందురు.

ఇంకఁగూలిపనిచేయువారైనను యోగ్యత కలిగి, ఐశ్వర్యముతోనుండు వారలను మనము జూచుచునే యున్నాము. ఇట్లుకొన్ని జన్మముల వెనుక నీదయగలిగిన మీదట క్రమశః దేవతాజన్మకూడ నొందుచున్నారు గాని నేనేమియు నిందు కారణభూతుడనుకాను. నీవేమైనఁ జేసినఁజేయఁగలవు. నీవేకారణమని ధ్వన్యర్థసూచనలో నాగసేమన! నీపరదేవతానుగ్రహము గల్గినచో నవిద్యానాశమై కర్మలద్వారా జ్ఞానోదయముకలిగి, క్రమముగముక్తుడగునని తాత్పర్యము.
మనసనాతనధర్మపద్ధతిలో నీకర్మవిపాక రహస్యమే రెండవ చమత్కారము. ఇట్టిసొగసులనేకములు కలవు, ఆయా ఘట్టములందువానిని గాలఁదిగనిందుఁ బొందుపఱచుచున్నాను.

లక్ష్మీనాథ! కుతూహలం భవతిమే శ్రోతుం జగత్పాలనం
నిస్వస్స్యాదపి భూపతి స్స్వచరితై ర్భూపోపి భిక్షాశనః
భూపోత్సంగగతా భవంతి మలినాశ్శ్వానః కురంగాదయ 50
స్స్వాతంత్ర్యంమమనాస్తి కర్మవశగా బ్రహ్మాదయోప్యంబికే॥

తరువాత నాపరదేవత విష్ణుమూర్తిని జగత్పరిపాలనమును గురించి యడుగగా నాయన యిట్లు పలికెను. తన కర్మలవలననే గర్భదరిద్రుడుకూడ నొకప్పుడు రాజగుచున్నాఁడు రాజుకూఁడ నొకప్పుడు భిక్షాటకుడగుచున్నాఁడు. మలినమైన కుక్క, కోతి మొదలగునవికూడ రాజుగారి తొడపై నాడుచున్నవి. ఇది నిత్యము లోకములో జూచుచునేయున్నాము. కాని నేనుస్వతంత్రుడనుకాను.

క్రూరత్వం త్వయిదృశ్యతే హరఽజనా శ్శోచంతి యుక్తంనతే
ఘోరం మారయసీతి నిర్ఘృణతయా కింపాతకం తైఃకృతం
తథ్యంతత్కథయామియత్పరిణతం పూర్వార్జితం దేహినాం
కర్తుంకర్మఫలం మనాగపినయం న్యూనాధికం నక్షమాః 51

ఇందు దేవి శంకరునిజూచి హర! అని పిలచి మాటలాడు చున్నది. హరించువాడు హరుఁడు అనగా తనకిష్టుడైనవాడు గనుక యాయనకిట్టి చంపెడు నధికారమిచ్చి యాయనచేయు వ్యాపారమం దయిష్టము కనపరచుచున్నదై దారుణముగా నీవు జంతువులను హింసించుచుంటివి. జనులు నిన్నుఁగూర్చి చాల ఖేదపడుచున్నారు. వారేమి పాపముచేసిరి.? అని ప్రశ్నించెను. అంతట శంకరభగవానుఁడు వినుము దానినిజము నేను చెప్పుచున్నాను. ఈనాశనమనునది జీవులు తాము పూర్వమొనర్చిన పాతకముల పరిణామముచేతనే కల్గుచున్నది గాని, యాకర్మఫలమును తగ్గించుటకుఁగాని హెచ్చించుటకుఁగాని మాకావంతయు నధికారములేదు.నీవుచేసినఁ జేయగలవని తాత్పర్యము

మంత్రాధీన మిహాస్తి దైవతమితి ప్రోచుః కథం!తత్ప్రభో?
క్లీంకారాంకితమంత్రశక్తిమఖిలాం దేవి!బ్రవీమ్యాదరాత్
ప్రాణాయామవశంగతాంతరథ యా ధ్యాయన్ప్రతీకాకృతిం
మంత్రోపాసిత దైవమేతి మనసాత్కటోయథాస్యద్వపుః॥52

మంత్రాధీనంతు దైవతం అను న్యాయమునుబట్టి యిది యెట్లగుననని శంకరునే ప్రశ్నించుచున్నది. క్లీంకారముచే నలంకరింపబడిన మంత్రశక్తిని నీయందుగల ప్రేమచే నిప్పుడ నీకుఁజెప్పుచున్నాను దీని రహస్యము మంత్రశాస్త్రవేత్తలకే తెలియనగునుకాని యితరులు తెలుసుకొనగూడదు. అందుచే వెనుకటివలెనే విస్తరించలేను. ప్రాణాయామముచే నింద్రియ నిరోధము చేసికొని అనగా ప్రాణాయామముచేయక యెంతటి మహానుభావునికైన నింద్రియములు స్వాధీనము కావుగనుక అట్లు స్వాధీనము చేసుకొనబడిన అంతరింద్రియములతో దానుపాసించు దేవతారూపమును ధ్యానించుచు నాదైవమును భ్రమరకీటక న్యాయముగ బొందుచున్నాడు. ప్రాణాయామమనగా ప్రకర్షేణ అనతి గచ్ఛతీతి, ప్రాణః అనగా విశేషముగ జలించునది తేషామాయామః బంధః వానిబంధము వీటిని నిరోధింపక మనోనిరోధము కాజాలదు ఏలనన మనస్సు వాయువులో ½ అంశయున్నా ఆకాశములోని ½ గనుక ప్రాణాయామము చేయనిదీ మనోనిరోధము కాజాలదు.

> కించిద్జ్ఞాః కలిదోషదూషితధియో జల్పంతి వైతండికా
> మంత్రాన్నైవఫలోదయా నహిఫలత్యష్టాంగ యోగస్తథా
> మంత్రార్థం గురుణాప్రచారమఖిలం జ్ఞాత్వాకృతంచేత్తపః
> ప్రాప్తవ్యం లభతేహినిశ్చితమిదం దృష్టం చగుప్తంమయా॥

అల్పజ్ఞానముతో వితండవాదముచేయువారు మంత్రములవలన ప్రయోజనము లేదనియు యోగమంతకన్న నుపయోగములేదనియు ననుచున్నారు. కాని మంత్రవిధానమంతయు సమగ్రముగ దెలిసికొని విధ్యుక్తముగ తపమొనరించినయెడల బొందఁదగినదంతయు బొందఁబడును. ఇది నేను స్వయముగ జేసి యనుభవించితిని, చూచితిని, కాని రహస్యముగ నేయుంచితిని. ఏలనన! నదియనుభవైక వేద్యమే కాని మాటలచే బోధింపఁదగిన విషయముకాదు.


పంచాశద్భిర మీభవంతిమనవష్షట్చక్రమధ్యస్థితై
ర్వర్ణైః స్తైఃప్రభవంతి మంత్రురఖిలా భీష్టప్రదాః పావనాః
యేనిత్యంమనసాఽభిభావ్యమననం కుర్వంతి యోగాన్వితా
జానంత్యేవ మహర్షయ స్సుకృతిన స్తేవీతహవ్యాదయః॥ 54

యీమంత్రములన్నియు, శరీరమందారోపింపఁబడిన 4 మూలాధార, 6 స్వాధిష్ఠాన, 10 మణిపూరక, 12 అనాహత 16 విశుద్ధ 2 ఆజ్ఞాచక్రమందు న్యాసముచేయబడినవి. యీ50 వర్ణములతోడను పవిత్రమైనట్టిన్ని, ఉపాసకులకు సకలార్థసంధానముచేయు నవియు నగుచున్నవి. ఎవరీయంశములనన్నిఁటిని సమగ్రముగ గురుముఖతః తెలిసికొని యోగసంపుటితో మననము చేయుదురో మననాత్త్రాయతఇతి మంత్రః అని చెప్పబడినది గనుక విశేషమైన మననము చేయనిదీ యేమియు ప్రయోజనములేదు. అందువలననే లోకములో ప్రస్తుతము ప్రజలు రోజునకు బదసార్లు మొక్కుతీర్చుకున్నట్లు మంత్రము నుచ్చరించి ఫలించుటలేదని విసుకుచెందుచున్నారు "మంత్రౌషధితపస్సమాధి జాస్సిద్ధయః అని పతంజలికూడ యిట్టి సిద్ధినొప్పుకొనియున్నారు. ఈసంగతిని యోగవాసిష్టమందుఁ జెప్పబడిన వీతహవ్యుఁడు మొదలగు మహర్షులే యెరుగుదురుగాని కేవలవేషధారులై జరించు గుక్షింబరు లెరుగజాలరు.

ఆధారేలింగనాభౌ ప్రకటితహృదయే తాలుమూలే లలాటే
ద్వేపత్రే షోడశారే ద్విదశదశయుతే ద్వాదశార్ధే చతుష్కే
వాసాంతే బాలమధ్యే డఫకఠసహితే కంఠదేశే స్వరాణాం
హంక్షం తత్త్వార్థయుక్తం సకలతనుగతం వర్ణరూపంనమామి॥

ఈ శ్లోకము దేవీభాగవతమందు గలదు. దీని ప్రకారము షట్చక్రములయందు బీజవిన్యాసము చేయబడి యీప్రక్కపుట యందు ముద్రింపబడినది.

తత్వార్థయుక్తం సకలతనుగతం వర్ణరూపంనమామి॥



ఆధారే=మూలాధారమందు,=చతుష్కే, వాసాంతే=వ మొదలు స వరకునున్న వ, శ, ష, స, అని 4 వర్ణములును

లింగ=స్వాధిష్ఠానమందు, ద్వాదశార్ధె, బాలమధ్యే=బ, భ, మ, య ర, ల, అని 6 వర్ణములును

నాభౌ = మణిపూరకమందు దశయుక్తె, డఫ = డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, అని 10 వర్ణములును

ప్రకటితహృదయె, ద్వదశ, అనాహతమందు=కఠ సహితె=క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ=అని 12 వర్ణములును

తాలుమూలె=షోడశారె, విశుద్ధచక్రమందు=కంఠదేశె స్వరాణాం= అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ, ం, ః అనె 16 అచ్చులు

లలాటె=ద్వేపత్రె, ఆజ్ఞాచక్రమందు=హంక్షం=హ, క్ష, అని 2 వర్ణములును మొత్తం 50 వర్ణములును విన్యాసము చేయబడినవి.

సూత్రప్రాయముగ నింకొక్క సూచన చేసెదను. ఆయా మంత్రములందలి బీజము లా సూచక్రములయందలి అక్షరములచేత జేర్పఁబడుచున్నవి. వీటిలో గాయత్రి, పంచదశీ, పంచాక్షరీ అష్టాక్షరీ మొదలగునవి సాత్విక మంత్రములనియును, కామ్యములకొరకు వినియోగపరచబడునవి, రాజసమంత్రములనియును, ఇతరులను బాధించు మారణమంత్రములు తామసములనియును విభజింపబడినవి. వీటి ఉపపత్తిమును జెప్పబడుచున్నది.

భీతిర్నైవ శవదర్శనాత్ప్రభవతి స్త్రీణాం కుతో! జాంగలాత్
మిత్రత్వం ఖచరస్య తద్దినమణెః పంకేరుహాణాం కుతః?

శక్త్యైవ విభేదినీచ మహతీ చాగ్నేయచూర్ణేకథం?
తత్తర్కేణ మహత్తరేణతపసా జ్ఞేయం వృథాఽన్యత్ఖలు॥ 55

దానికి నిదర్శనమేమన? కాలుచేతులైన కదల్చుటకు శక్తిలేక నోరావులించుకొని పడియున్న శవమును జూచినను, నిర్మానుష్యమైన మరుభూమిని చూచినను స్త్రీలకు భయమెట్లు? అనేకవేల యోజనముల దూరముననున్న సూర్యుని కాంతి చూచినమాత్రాన పంకేరుహములకు వికాసమెట్లు? కొండలు పిండికొట్టునట్టి మహత్తరశక్తి తుపాకిమందుకెట్లు! ఆయంశములన్నియు, సవితర్క సమాధియందారితేరిన మహానుభావు లెరుఁగవలసినదేకాని వృథాలాపములచే దెలియబడనేరదు.

శూన్యార్థా ధ్వనిమాత్రికా స్సరిగమా గీతాముదంతన్వతే
శూన్యార్థం ధ్వనిమాత్రకం శిశుకృతం దైన్యంచ తద్రోదనం
కింబ్రూయాద్ఘనమంత్రశక్తి మనఘే? స్వర్గాపవర్గప్రదాం
చిత్తైకాగ్ర్యబలాచ్చ తస్యమననా త్తచ్చేతితద్రూపతాం॥56

సంగీతవిద్వాంసులు పల్లవి పాడునప్పుడు స్వరకల్పనచేయుట మనము వినుచునేయున్నాము. అట్టి అర్థశూన్యములై కేవల ధ్వనిమాత్రికములైన సరిగమలు, ఆయారాగభావముతోఁ జేర్చిపాడబడినమాత్రమున సుఖమునిచ్చుచున్నవి. కేవలధ్వనిమాత్రమైన శిశురోదనము దైన్యమును బుట్టించుచున్నది. స్వరభేదముకలిగిన కేవలధ్వనిలోనే యింతమార్పు కలుగుచున్నదే! ఇట్లుండ గంభీరార్థావబోధకముచేయు మంత్రముయొక్క సామర్థ్యమేమి చెప్పగలను. ఉపాసనాదార్ఢ్యము కలిగినపిదప చిత్తమేకాయత్తమై తదాకారాకారితమగుచున్నది. ఈవిషయమింకను దృతీయాధ్యాయమందు వివరించబడినది.

కల్యాణ్యాఃప్రతిమధ్యమె యదిభవె ద్వైకైవనీచాకళా
భ్రిష్టాస్యా దహచంచలేంద్రియమనోబుద్ధ్యాదభి ర్బాధితః
ప్రాణంచైకమథావలంబ్యకురుతె కర్మాణి కామ్యేచ్ఛయా
కింస్యాత్తస్యయమాదికేషు విధిషున్యూనం తదేకం యది॥ 57

కల్యాణిరాగములో ప్రతిమధ్యమందు నొక్కకళతగ్గిన శంక రాభరణమగును. ఇక్కడ సంగీతశాస్త్రము కొంచెము చెప్పకతీరదు. మేళకర్తలు. మొత్తము 72 వీటినే జనకరాగములందురు. వీటినుండి అనేకవేల రాగములు పుట్టుచున్నవి. ఇవి జన్యరాగములనంబడు చున్నవి. వీటినే మన శరీరమందు 72000 నాడులు కలవని పెద్దలు చెప్పుదురు. యీ 72 జనక రాగములలోను 36 ప్రతిమధ్యమరాగ ములును, 36 శుద్ధమధ్యమరాగములును గలవు. వానిలో ప్రతిమధ్య మరాగ గణములోనిది కల్యాణిరాగము, దానిలో నొక్కప్రతి మధ్య మందు నొక్కకళతగ్గిన శుద్ధమధ్యమమై శంకరాభరణమైపోవునె ! అట్టితరి ఈవిషయాదులగూర్చి అనుక్షణము పరుగులిడుచున్న 10 ఇంద్రియములతోను అంతఃకరణ చతుష్టయముతోను బాధింపబడుచు న్నవాడై యొక్కప్రాణము నాశ్రయించి అనగా యితర ఇంద్రియ ములను స్వాధీనముచేసుకొనక కామ్యముకొఱకుం జేయు కర్మల వలన మానవునికి వానిలో నొక్కటి తక్కువైన యెడల నేమి ప్రా ప్తించంగలదు! అందువలన మంత్రముగాని, యోగముగాని, నిష్ఫ లముని బుద్ధిమంతులెవరు అనగూడదు. ఈసంగతినె విద్యారణ్యులు తమ పంచదశి ప్రథమాధ్యాయమందు 12 శ్లో॥ అధ్యేతృవర్గమధ్యస్థ పుత్రాధ్యయన శబ్దవత్ - భానెప్యభానంభానస్య ప్రతిబంధేన యుజ్యతె

కనుక ఈయింద్రియక్షోభముతగ్గించుకొనక యెవరికి నాత్మ శక్తియొక్క వైభవము కానరాదు.

రాగా ఔడవ షాడవా నిగదితాః పూర్ణా స్తథా వక్రిగాః
తేసర్వేపిభవంతి జంతుసుఖదా స్తైరేవసప్తాక్షరైః
తద్గానమ్మృదుమాధురీం సువచసై ర్గీతంవినా కంఠజాం
వక్తుం నాహమలం త్వమప్యకుశలా వేత్తుంపరిభావంమనోః58

మరియు నీరాగములన్నియు, ఔడవములని ( అనగా 5 అక్షరములుగల, మోహన, హంసధ్వని, భూపాలము మొదలగునవి అగుచున్నవి.

షాడవములనగా, 6 అక్షరములు కలవి.

పూర్ణములనగా, 7 అక్షరములతో గూడుకొన్నవి.

వక్రములనగా, ఆరోహణయందుగాని, అవరోహణమందు వక్రగమనము కలిగి నడచునవి.

ఇవన్నియు నీసప్తాక్షరములతోనే యేర్పడుచున్నవి. కానివాని వాని భేదముల నాలాపనజేసి కనపరుపవలయునే కాని మాటలతో నేను చెప్పనూజాలను నీవు తెలుసుకొననూ జాలవు అటులనే మంత్రిశక్తి నెవరును శుష్కాలాపములచే దెలిసికొనజాలరు.

కిం! రుగ్ణస్యమహౌషధస్య మననాద్రోగోపశాంతి ర్భవే
ద్భక్ష్యాణా మపిచింతనేన శతధా తృప్తిర్వినా భోజనం
సంతానం నహిభాషణేన విధివన్నార్యా వివాహం వినా
తత్తత్కర్మబలాద్వినా కింభవే త్కార్యోత్సవః ప్రాణినాం॥

ఇట్లుండ మరియొక సంగతిని జెప్పెదను వినుము. రోగగ్రస్తుడైనవాడు దివ్యౌషధములయొక్క నామోచ్చారణమాత్రమున రోగనివారణ నొందుటలేదు. భక్ష్యములను తృప్తిగాభోజనముచేసిన తృప్తియగును గాని వానినిజింతన చేయుటవలన దృప్తియగుటలేదు.

యథాశాస్త్రముగా నాడుదానిని వివాహమాడి కాపురముచేసినగాని కేవలకథాలాపములచే సంతానము కలుగనేరదు. ఏలనన నాయాకర్మ బలమువలన నాయాకార్యసిద్ధి యగునుగాని వృథాలాపములచేఁ నేమియు గానేరదు.

మల్లానాంమృగరాట్సమానపటుతా వ్యాయామదార్ఢ్యంవినా
మేధావీచ తురాననో పిచతుర శ్శిక్షాంవినా గాయకః
బాలానాంపఠనాద్వినాచ మననాచ్ఛాస్త్రే ప్రవేశో పినా
తత్తత్కర్మబలాద్వినా కథమహో! కార్యోత్సవః ప్రాణినాం॥

వ్యాయామము చేయనిదీ ఆహారవిహార నియమములేనిదీ యె వడును సింహముతో సమానమైన దేహబలము కలవారగుటలేదు. చతుర్ముఖుడుకూడ సరిగమలు, నిత్యము త్రిస్థాయిసాధకము చేయని దీ స్వరజ్ఞానము కుదురి సంగీతపాటకుడగుటలేదు. పిల్లలువారివారి పాఠములు ససకృత్పఠనము చేయనిదీ పఠించినదానిని పునః పునః చింతనచేయనిదీ విద్యాధికులగుటలేదు. ఆయా కర్మబలముచేతనే కాని వృథా కథాలాపనము చేసినమాత్రాన లోకములో నెవరికి నేకార్య సిద్ధియుగాజాలదు. గనుకప్రాజ్ఞులు శుష్కవేదాంతములు మాని కాలోచిత కర్మశ్రద్ధ గలిగి తమనిజశక్తియొక్క సామర్థ్యమును తెలిసికొనుటకు ప్రయత్నించెదరుగాత. మనవారిలో చాలమంది, కర్మలతో నిమిత్తములేదని, ఆసాయము భాష్యగ్రంథములను పరిశీలించి బ్రహ్మను తెలసికొనుటకుఁ బ్రయత్నించుచున్నారు వా రెవరును దానిలోని తత్వమును దెలుసుకొనజాలక సంశయాత్ములై భ్రమజెందుచున్నారు. యింతేగాక భాష్యము తెలియని కేవలము అభ్యాసదార్ఢ్యముకలవారిని గూడ కొంతమందినేనెఱుఁగుదును. వీరికి ప్రస్థాన త్రయమును క్షుణ్ణముగా జదువుకున్న వారికంటెక్కువజ్ఞానము

కలుగుచున్నది. గనుక యీదురవగాహమైన బ్రహ్మతత్త్వమును నిర్వ్యాజముగ తెలిసికొనఁగోరువారు గ్రంథరాజములయందే మగ్నులై యుండక అంతర్ముఖులై నిజతత్త్వమును తెలిసికొనుటకై తీవ్ర ప్రయత్నము జేయుదురుగాక. అహంబ్రహ్మాస్మి అను శ్రుతియెవరును ఎరుగనిదిగాదుగాని బ్రహ్మలక్షణము మాత్రమావంతయు గానవచ్చుట లేదు. దీనికి గారణమేమి? మానవులేమిచేయవలెను! ఏమిచేసిన ఆబ్రహ్మలక్ష్మణమావిర్భవించును! యను విమర్శ బుద్ధిమంతులుగూడ చేయకుండుట గడుశోచనీయము.

ఆకాశేస్త్యవకాశఏవపవనే స్పందశ్చచౌదాహతా
నీరేచద్రవతా౽వనౌకఠినతా నైసర్గికం లక్షణం
తజ్జన్యం వివిధేంద్రియం స్వవిషయం చాలంబతే తద్గుణం
తస్మాత్తస్యనిరోధఏవసతతం కార్యః ప్రయత్నాన్నరైః॥ 61

ఆకాశమునకు—శూన్యత్వమున్నూ, వాయువునకు గదలికయును అగ్నికి—కాల్చుటయు, నీటికి—ద్రవత్వమును, భూమికి కాఠిన్యమును నైసర్గికగుణములు. ఆగుణములుకల భూతములతో బుట్టిన సమస్తేంద్రియములును వాని నైజగుణముల నెట్లుమానును! కనుక మానవులెల్లపుడును వానిని నిరోధించుటకే సర్వవిధముల ప్రయత్నించుచుండవలెను. గాని ఆఇంద్రియములనే సేవించుచున్న పామరులకేమి బోధయగును! ప్రకృతిజయమే ఇంద్రియజయము. ఇంద్రియజయమే బ్రహ్మతత్త్వసాక్షాత్కారము

సర్వం త్వత్త్రిగుణాత్మకా జ్జగదభూ ర్లోకావయంమూర్తయః
త్రిస్రోవై తవశక్తయ స్త్రిభుజగో మేరు స్త్రికూటో మనుః
జాగ్రత్స్వప్నసుషుప్తయస్తనుభృతాం దేహాస్త్రయోప్యగ్నయో
జన్మవ్యాధినపుంసకాదిసకలం త్రేధావిభక్తం ఖలు॥ 62

సత్వరజస్తమో గుణాత్మకమైన నీప్రకృతివలననే జగత్తంతయు మూడువిధములుగ గన్పట్టుచున్నది. శ్రుతిః "అజామేకాంలోహిత శుక్లకృష్ణాం" యెట్లన? భూః, భువః, సువః అని మూడులోకములును, నేము బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులని త్రిమూర్తులును నింక నీ యొక్క ఇచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తులను మూడు శక్తులును, త్రికోణాకృతిగల, మేరువ నాశ్రయించిన నీపరికృతి చక్రమును, నీమంత్రము వాగ్భవకూటమనియు, కామరాజకూటమనియు, శక్తికూటమనియు నేర్పడియున్నవి. ఇంక మానవులయొక్క జాగ్రత్స్వప్న సుషుప్తులును స్థూలసూక్ష్మ కారణములనెడి శరీరత్రయమును, జ్ఞానాగ్ని దర్శనాగ్ని, కోష్టాగ్నియని తేతాగ్నులును, జన్మములు, అండజ, జీవజ, ఉద్భిజములనియును, వ్యాధులు—వాత పైత్య శ్లేష్మ జన్యములేయనియును, పుంస్త్రీ, నపుంసకాది జన్మలును మూడుభాగములుగనె మానవులుచేయుచున్న మానసిక వాచిక కాయిక దోషములచేతనే కలుగుచున్నవి. అనిపరమశివుఁడు దేవిసన్నిధానమందిట్లు పలికెను.

ఇటుపైని కాయిక వాచిక మానసిక కర్మలలో మానసిక కర్మయే సర్వోత్కృష్టమైనదని చెప్పుటకు మనుస్మృతిః "విధియజ్ఞా జపయజ్ఞోవిశిష్టోదశభిర్గుణైః ఉపాంసుస్యాచ్ఛతగుణః స్సహస్రోమానసస్మృతః॥" అని ఎందులకనిరో దాని ఉపపత్తి నుపపాదించుచున్నాడు

> త్రిభ్యస్త్వాన్యఘమర్షణానిభువనె నౄణాంక్రియాణాంకతా।
> తత్రాద్యంఫలపుష్పధూపరచితా పూజా చయోగాదికం
> పాపంకాయికమేవహంతి సకలం హ్యాంగావబద్ధంచత
> స్మంత్రంవాచికదోషమేవ మననాత్తద్వైప్రతీకంస్మృతం॥ 63

లోకములోని మానవులొనరించు కాయిక, వాచిక, మానసిక పాతకములు, మూడింటికిని, మూడువిధములైన కర్మలనే కల్పించినారు. అవియేవన!— కాయిక పాపమును పోగొట్టుకొనుటకు

అంగావబద్ధోపాసన యనగా, ధూపదీప నైవేద్యాదులతోఁగూడిన పూజలు వ్రతములు, యజ్ఞాది సమస్తమయిన క్రతువులును, యోగమును, చెప్పఁబడుచున్నవి. ఇఁక మంత్రమెందులకనిన! వాచిక దోషమును పారదోలుటకు గల్పించబడినది. దీనే ప్రతీకోపాసన యందురు. ప్రతీకమన—మూర్తియొక్క ధ్యానముతో జేయునది గాన, దీనిని ప్రతీకోపాసనయందురు. ఇదయె విగ్రహారాధన. పైని చెప్పబడిన అంగావబద్ధోపాసనమున కర్మకాండయందలి, ప్రథమభాగమంతయు చేరిపోయినది. ఈ రెండవదానివలన మంత్రశాస్త్రమును ప్రతీకోపాసనమంతయు జేరిపోయినది. యికనున్నది 'అహంగ్రహోపాసన దానిగురించి ముందు విస్తరించుచున్నాను.

ధ్యానం చిత్తమలాపహం శివకరం చక్షుష్పతి ర్వ్యాతిమాన్
ధీర స్తత్రభవేత్క్రమా చ్ఛివమయ స్సర్వేశ్వర స్సర్వవిన్
ధ్యేయస్యస్ఫురణా దహంస్ఫురణతా శ్శాండిల్య విద్యాదికాః
తస్మాదేతదహంగ్రహం మమమతం తేనైనసాధ్యావయం॥64

ఇది అహంగ్రహోపాసన, ఇదియె యన్నిటిలోను, సర్వోత్కృష్టమైనది, దీనియందు, అభ్యాసకులు, వాక్పతి, చక్షుష్పతి, మొదలైన అష్టైశ్వర్యసిద్ధులును గలవారలు సర్వేశ్వరత్వాద ధర్మములను గలవారలగుదురు. దీనియందు ధ్యేయాకారస్ఫురణయును, నేను యీ విధమైనమూర్తియొక్క ఉపాసన చేయుచున్నానను జ్ఞానము కలిగి యుండునుగాన అహంగ్రహామని పిలువంబడుచున్నది. ఇది చిత్తమలమును బారదోలును. అందువలననే దీనిని సర్వోత్కృష్టమైనదని చెప్పియున్నారు. కారణమేమన నిరపేక్షికమైన యుపాసన. యెట్లన! దహరవిద్య—అనగా మనహృదయకోశమును ధ్యానించుట. దీనివలన స్వర్గాది భోగములుగాని ఐహికైశ్వర్యము, ధనధాన్యాధికములు గాని కలుగఁగలవా? కలుగనేరవు. తరువాత అక్షిపురుషవిద్య

యని యింకొకటి గలదు. అదియేమనిన మనకండ్లయందగపడు కనిపాపనుపాసించుట. ఇదియునట్టిదే ఈఅహంగ్రహములైన 32 మహావిద్యలున్ను యిట్టివె కనుకనే, నిర్వ్యాజమైన సదుద్దేశము కలవారలుగాని, దీనియందు చిత్తమునుంచి అభ్యాసముచేయలేరు. దీనివలన చిత్తమేకాయత్తమై నిరవధికసుఖానుభవస్ఫూర్తిగలిగి కారణ శరీరనాశమగుటకు సాధనభూతమై, కేవల నిర్వికల్పక సమాధ్యవస్థకు సాధనభూతమై యుపచరించును. ప్రణవోపాసన, ప్రాణోపాసన అను నీయుభయము దీనిలోనివే వీనికి నెంటికిని భేదములేదు. ఛా—శ్రుతిః తేహనాసిక్యంప్రాణముపాసాంచక్రిరే అని శ్రుత్యుక్తరీతిగ ప్రాణమె ప్రణవముగాని ఇతరముకాదు. దీని నాశ్రయించియె దేవతలు, రాక్షసులు కూడప్పట్టి యొకరినొకరు పరిభవించుకొనుట కేర్పడిరని కథారూపముగ తేటతెల్లముగఁజెప్పినారు. ఈ దేవతలు రాక్షసులనగా! మనఅంతఃకరణమందుదయించు సద్వృత్తులే దేవతలనియు దుర్వృత్తులే రాక్షసులనియు శంకరభగవానులు భాష్యమందు స్పష్టముగఁజెప్పియున్నారు. ఈయంశము నేనుచూచిన నాడునాకుగల తృప్తికి మేరలేకపోయెను. వారి బుద్ధికుశలతకు మేరలేదన్న సంగతియు నాకు స్పష్టమైనది. మనయందుదయించు అజ్ఞాననాశనముకైయె మనముచేయు కర్మలుగాని, వేరె యితరమైన స్వర్గాదిసౌఖ్యముల నివ్వగలవని చెప్పిన మాటలన్నియు, తల్లి తనకుమారునికి జబ్బుచేసినప్పుడు చేదుమందు పట్టబోయినపు డుపదేశించు, ప్రీతిజనకములగు మాటలువంటివిగాని వాటికర్థమున్నదని యూహింపఁగూడదు. కాని యీమాటల నందరకుజెప్పిన లోకము చెడిపోవును. ఇటుపైన అర్హులకుతప్ప అనధికారులకిట్టి బోధచేయఁగూడదు. యేలనన అన్నియునిట్టి నిరర్థక్యములేయని త్రోసివేయఁగలరు. అందువలన శాస్త్రమంతయు నబద్ధమైపోవును. చాలా అనర్థములు బయలుదేరగలవు గనుకనే పెద్దలు సాధనచతుష్టయ సంపత్తిలేని మూఢులకు బ్రహ్మ

విద్య నుపదేశించగూడదని బోధించిరి.

మనువు శృతియందు సహస్రోమానసస్మృతః అని ఎందుల కనినారనిన ముందు చెప్పబోవుచున్నాను.

సౌఖ్యంనైవహికాయికం తృణసమం మాంసత్వగారాధనం
తస్మాత్తద్రసనావినోదమధికం సర్వేంద్రియోద్ధారకం
శ్లాఘ్యం మానసికంప్రశస్తమతులం సర్వేంద్రియాహ్లాదకం
తస్మాన్మానసమేవకర్మపరమం శ్రేయోనిదానం విదుః॥ 65

ముందు కాయిక, సుఖముయొక్క సందర్భముచెప్పుచున్నారు ఈసౌఖ్యము కేవలమాంస త్వగింద్రియారాధనయేకాని అంతకంటె విశేషమైనదికాదు.

వాచిక కర్మయనగా ఈ యింద్రియానందముతో ( అనగా లెస్సగా భుజించుటచే ) సమస్తేంద్రియములకును పుష్టికలుగుచున్నది అందువలన కాయికముకంటె అధికమైనద వాచికము. ఇక మానసిక మన సర్వేంద్రియాహ్లాదకమని చెప్పఁబడినది. దీని సుఖదుఃఖములచే సమస్తేంద్రియములకును వృద్ధిక్షయములు కలుగుచున్నవి. కనుక యీకర్మ సర్వోత్కృష్టమైనదని చెప్పుటకు గారణమాయినది
ఈపైని సమస్త కర్మలయందును యోగశ్చిత్తవృత్తి నిరోధః అని పతంజలి చెప్పిన సూత్రమును స్మరించి చిత్తనిరోధము సమస్త కర్మలయందు నావశ్యకమని కనిపెట్టి దానిప్రచారము లోకములో తగ్గిపోవుచున్న స్థితిని గనిపెట్టియు దాని ఆవశ్యకతనుగూర్చి ముచ్చటించుచున్నారు.

యాసూక్ష్మం క్రమశః ప్రవిశ్య జననీ గర్భస్థపిండోదరం
ప్రాణఃపంచవిధంవిభాతి జఠరే భుక్తం పచత్యగ్నివత్

ధాతూనాంవిదదాలతి పుష్టిమనిశం మూత్రం నుదత్యగ్రితః
సస్యాదింద్రియసారథి స్సుకృతిభి స్సేవ్య స్సదా యత్నతః॥66

ప్రాణవాయువు, క్రమముగ జననీగర్భస్థ పిండోదరమున సూక్ష్మముగఁ బ్రవేశించి ప్రాణాదిపంచవాయు భేదములనుదాల్చి జఠరమందు జీవులు తినునట్టి ఆహారమును అగ్నివలెపచనముచేసి సప్త ధాతువులకును దానిసారమును బంచిపెట్టి వానివాని మలములను, మూత్రము మొదలైనవానిని పైకి వెడలుగొట్టుచున్నది. మరయు నీ ప్రాణవాయువే సమస్తేంద్రియములును, సారథివలె వానివాని కృత్య ములయందు నడుపుచున్నది కనుక యిదియే ముఖ్యముగా సజ్జను లందరచేతను సేవింపదగిన వస్తువు. ప్రాణవాయువు మనశరీరమందు బ్రవేశించినవెనుక మనకు సుఖమయినను దుఃఖమయినను గనబడు చున్నది. ప్రాణములు దాటిపోయిన తరువాత కాల్చినను మనకే మాత్రమును తెలియుటలేదు ఇంతేకాక, గాఢసుషుప్తియందు సమస్తేం ద్రియములును ప్రాణములయందు లయమయియుండుతతి మన ప్రాణతుల్యమయిన సొత్తునంతటిని దస్కరులువచ్చి పట్టికొనిపోయి నప్పుడయినను మనకావంతయు దెలియుటలేదు. అనగా నేమయిపో యినవి! ప్రాణములయందు లయమయియున్నవి. శృతి,స్మృతి, పురా ణములు మాటవదలి అనుభూతియందు వీనిప్రాశస్త్యము విశేషముగ గనిపించుచున్నది. కనుకనే వీనినుపాసించువారలకు మోక్షముకూడ గలుగదన్న నబద్ధమేచున్నది! కనుక ముఖ్యముగ సేవించువారల కణిమాద్యష్టసిద్ధులుకూడ గలుగుచున్నట్టు సిద్ధులచరిత్రలను మనము వినుచునేయున్నాముగాన సర్వవిధముల నీమనదేహమందుండు ప్రాణ వాయువేమనకు పాసించతగినదని అర్థాత్సిద్ధమగుచున్నది. వీని యుపా సనాక్రమమును ప్రమాదించకుండునటుల స్థలాంతరమందుప దేశిం చుచున్నాను.

యోభర్తాచ బిభర్తి భూతనికరః సర్వేంద్రియగ్రాహకః
సర్వానర్థవిపాకుల స్సురుచిరాభ్యాసేష్టసిద్ధిప్రదః
సర్వోత్కృష్టఫలప్రదః కృతిధియాం సర్వేశ్వరత్వప్రదః
బ్రహ్మాసాకలగోచరః ప్రియతమః సేవ్యఃసదాయుక్తితః ॥ 67

శ్రుతిః — భర్తాసన్భ్రియమాణోబిభర్తి ' అనునట్లు సమస్త జంతుసమూహము నేప్రాణవాయువు తానధికుండై భరించుచున్నదో! గాఢసుషుప్తియందు సమస్తేంద్రియ వ్యాపారములను తనయందు లయముచేసికొనుచున్నదో! శంకరభగవత్పాదాచార్యః మధ్యప్రాణ సుషుప్తౌ మొదలగునవి చెప్పియున్నారు. సమస్త దుఃఖములును ప్రాణముతోనే ఉదయించుచున్నవి గనుక సర్వానర్థవిపాకులః అని చెప్పబడినది. చిరకాలాభ్యాసముచే సమస్తమయిన కోరికల నిచ్చుచున్నది. మఱియు మోక్షమునుగూడ నివ్వదగినదై యున్నది అనగా కేవలకుంభికసిద్ధిఅయిన వెనుక వాయువుతోపాటు మనస్సుకూడ నశించును. అనగా కారణశరీర నాశకముకలుగును. అటుపిమ్మట మోక్షముగాకమరేమున్నది? ఇంతేగాక ఇచ్ఛవచ్చిన సర్వేశ్వరత్వసిద్ధికూడ నియ్యనగును. మఱియు నిదియె ప్రత్యక్షబ్రహ్మమని "శ్రుతిః నమస్తేవాయో త్వమేవప్రత్యక్షం బ్రహ్మాసి అని కలదు గనుక యీప్రాణవాయువే ముందు సేవింపదగినదని శిక్షావల్లియందు స్పష్టపడినది.

శ్రాద్ధేకర్మణి శోభనే జపవిధౌ నిత్యేపినైమిత్తికే
యంప్రాణం సనిరుధ్యకర్మసకలం నారభ్యతేవైదికం
తంత్యక్త్వా కిముతద్భవేత్ఫలమహో!మూలస్య చచ్ఛేదనం
తస్మాత్తం పరమంవదంతి మునయః కర్మత్రయేప్యుత్తమం॥68

వైదికకర్మలగు, శ్రాద్ధాదులయందుగాని వివాహాది శుభ కార్యములయందుగాని జపాదులయందుగాని సంధ్యావందనాది నిత్య కర్మలయందుగాని, నైమిత్తికములగు కృష్ణాష్టమి, శ్రీరామనవమి,

విజయదశమి మొదలగువానియందుగాని, ప్రాణానాయమ్య అని ప్రాణాయామము చేయక యేపనియుఁజేయుటలేదు. అట్టి ముఖ్యమైన ప్రాణాయామ ప్రచారమావంతయు జనులు తెలిసికొనక కర్మలను జేయుచున్నారు. యే ఫలమున్ను కానరాదని, విసిగి కర్మలను విడనాడి సోమరులై, పైడితల్లికి, నూకాలమ్మకు గోడిపిల్లలను దెగనఱుకుటలో శ్రద్ధాభక్తులు కలవారలై చెలంగుచున్నారు. ఇట్టి మూలకారణమగు ప్రాణాయామమును వదలిన, నాయాకర్మలవలన ఫలమేమికలుగును? కనుక ఇదియె సర్వోత్కృష్టమైనదని త్రివిధోపాసనలయందును జెప్పబడినది. ప్రాణములతోనే సుఖదుఃఖానుభవము గాని, ప్రాణములులేని దేహమునకేమియునులేదు. శంకరులు శతశ్లోకియందు.

'ప్రాణాయామతుత్ర్వతం తచ్ఛృతిశిరసిమతం స్వాత్మలబ్ధానచాన్యత్॥'

ప్రాణాయామవ్రతమె సర్వోత్కృష్టమైనదని శృత్యంతముల యందు జెప్పంబడియున్నదని తెలియనగును.

సర్వేషామపికర్మణాంచ దయితె పారంభణామ్యుత్తమం
మంత్రాంభోధి సముద్యతెందుశకలం యోగాబ్జకందంశివం।
వాగ్రూపాఖిల వేదశాస్త్రకుహరం బ్రహ్మామృతస్రోతసం
తద్బీజం ప్రణవం విదుజ్జగదిదం సర్వేపితజ్జావయం॥     69.

సర్వకర్మలయందును సారమైనమాటను జెప్పెదవినుము.

సమస్తమంత్రములనెడిమహాసముద్రములోనుండివెడలినదియు, సమస్తయోగసిద్ధులకు మూలమగునదియు, వాగ్రూపకమగు సమస్త వేదశాస్త్రములు, బయలుదేరుటకొరక బిలమువంటిదియు, బ్రహ్మామృతమహానదీ ప్రవాహమైనదియు, ప్రణవమే, దీనివలన నేనును నీ

బ్రహ్మాదిదేవతలును పుట్టుచున్నాము. ఓంతద్బ్రహ్మ ఓంతద్వాయుః ఓంతదాత్మా అని శృతియుఁగలదు దీనితత్వము తెలిసికొనినవారలె బ్రహ్మవేత్తలు. ఇంతకంటె తెలిసికొనదగినది జగత్తునందింకొకటి గానరాదు.

ఛాందోగ్యశృతియందు విపులమున నీయుపాసన గురించియె చెప్పిరిగాని వేరుకాదు. 5-వ అధ్యాయము. 10 వ ఖండమందు, సర్వేంద్రియములును బ్రహ్మగారి సన్నిధిని దమతమ గొప్పతనములను స్థిరపఱచుకొనుటకై వెళ్లగా, ఆయన, మీలో నెవరు శరీరము నుండి లేచిపోతే, ఆశరీరము చెడిపోయినదగునో వారు గొప్పవారని చెప్పిరి. అంతట ప్రాణములుపోయిన నేశరీరము చెడిపోవునుగాని చక్షురాదీంద్రియములు పోయిన బాధయేమున్నది! (గ్రుడ్డివారు, చెవిటివారు బ్రదికినట్లు బ్రతుకవచ్చునుగాని శరీరముచెడిపోనేరదు. ప్రాణము లాకారణముచే శ్రేష్ఠమైనవని సిద్ధాంతపడినవి. కనుక వీని ఉపాసన గొప్పది. అయితే నిట్టిదానిని వదలి ఇతరమైన వానియందులోకమునకుఁ బ్రవృత్తి కలుగుటకుఁ గారణమేమన? ఇది బహు ప్రమాదజనకమైనది. అట్టి చిక్కులులేని మార్గము తెలసినవారలు తక్కువగానుండుటచే దీనికి ప్రచారములేకపోయినదిగాని, ఆవశ్యకత తక్కువయని కాదు. కనుక దీనిని ముఖ్యముగా జనులందరును అట్టి మహానుభావులనాశ్రయించి, విషయము జక్కఁగ తెలిసికొని, ఇష్టార్థ సిద్ధిని పొందెదరుగాక!

ప్రారబ్ధా చ్చపలాదు దేతి విషమె వాంఛా పదార్థె నృణాం
తత్తద్భుక్తపదార్థసంస్థితరసా త్తద్ధాతువృద్ధి ర్భవేత్।
తెభ్యస్తద్రిపుశాఖికా తువిపులా జిహ్వాస్తి మూలం దృఢం
తత్ప్రీత్యైలవణం తుకల్పితమిదం తద్వై నరానత్తి చ॥ 70

జీవులొనరించిన ప్రారబ్దకర్మల మూలమున వానివానియందా శక్తి యుదయించుచుండును. అందువలననే ఆ యా జీవులు తినునట్టి పదార్థమందుండు రసవిశేషమువలననే ఆయాధాతువృద్ధియయి వాని వలననే, కామక్రోధాద్యరిషడ్వర్గములనెడి, శత్రుశాఖలుగల, మహా వృక్షము బయలువెడలును. వానికిజిహ్వేంద్రియమే దృఢమూలము. దాని యానందవృద్ధి చేయునదియే లవణము, అదియే నరులను దిను చున్నది. ఇక్కడ 'నరాన్' అని మనుష్యులను దినుచున్నదని చెప్ప బడె మానవులకే గాని తదితరజంతువులకీ ఉప్పుయొక్క ఉత్పత్తి వినియోగము తెలియదు. అందువలనవానికన్ని బాధలులేవు మానవుని కున్నన్ని బాధలు పశుజాతికి కానరావు. అయితేకొంతమంది లవణము జీర్ణశక్తిని కలిగించునని చెప్పుదురు. అదియు వాస్తవమె గనుకనే గంపెడన్నము దాని పరికరమును జీర్ణమైపోవుచున్నది. అది లేని నాడు అంతఆహారము దేహపోషణ కావశ్యకముకాదు. ఇంతేకాక అన్నమయగింహి సౌమ్యమనః ఈశ్రుతియొక్క తాత్పర్యముగూడ కొంతవివరించెద, ఏమన! ఎట్టి అన్నమును మానవుడు భుజించునో యట్టి వృత్తి పుట్టుచుండునని భావము. ఈమాట చెప్పినపైని, ఆశిష్యుని కీసంగతి బోధపడకపోగా గురువు శిష్యుని కిట్లు బోధిం చెను. 15 రోజులాశిష్యునిచే నుపవాసముచేయించి, ఆ 15 వనాడు శిష్యునియొద్దకువెళ్లి నాయనా! ఋగ్వేదము చెప్పుము, సామవేదము చెప్పుము అని యడుగ, నా శిష్యుడేమియుఁ జెప్పలేనని సంజ్ఞచేసెను అప్పుడన్నమును తినిపించి, అన్నరసము దేహమునఁ బట్టినవెనుక, మరలఁ బ్రశ్నించగాఁ బూర్వమభ్యసించిన విద్యలనన్నిటిని, గ్రమ ముగాఁ జెప్ప నారంభించెను. అంతట గురువు చెప్పినదాని రహస్య మును తెలిసికొని, ప్రాజ్ఞతతో మెలగెను. కనుక లోకములో మానవులు భుజించు నాహారమునకును వారివారి అంతఃకరణ ప్రవృత్తికిని చాల సంబంధముకలదు. బ్రాహ్మణులైనవారలు 'ధీయో

యోనః ప్రచోదయాత్॥ అని ఎన్నో వేలసారులు గాయత్రీమంత్ర జపమొనరించువారలు బుద్ధివృత్తినిపాడుచేయు,మద్యమాంసములను, ఉల్లిపాయలను తినుచుండిన లాభమేమున్నది! అందువలన ఉత్తమ జాతివారలగు బ్రాహ్మణులెన్నడును నిషిద్ధవస్తువులను దినఁగూడదు. అటులనే, మన అభ్యాసమున కావశ్యకమనిబోధించిన, యమనియ మాదులను విడిచిన మనకునూ సంతెలాభముగాని విశేషలాభము కనబడదు. దీనికుదాహరణమేమనగా! ఎంత దివ్యౌషధ సేవచేసినప్ప టికిని పురాణజ్వరపీడితుడైనవాడు గేదెపెరుగు, గుమ్మడికాయ పులుసు, పనసకాయ కూరలతో లెస్సగాభుజించి దివాస్వాపము చేసిన, నెన్నిటికైనను వానిరోగముకుదురునా! అటులనే యమనియ మాదులు, లేనివానికి కర్మలు అభ్యాసములును నెంతమాత్రమును ఉపచరింపజాలవు. కనుక అద్వైతరహస్యమును దెలిసికొనగోరినవారు యథాశక్తిని దాము భుజించునాహారములలోఁకూడ యుక్తాయుక్త విచారణతో జీవించుట కావశ్యకమైనవానినే తినుచుండవలెనుగాని, యథేష్టముగా దినఁగూడదు. విద్యారణ్యః శునాంతత్త్వదృశాంచైవ కోభేదోఽశుచిభక్షణె అని చెప్పియున్నారు. అనగా సీఅమేధ్యమును దినుచుండిన తత్త్వవేత్తకును గుక్కలకును భేదమేమి! అని వక్కా ణించియున్నాడు. శంకరః, సిద్ధాంతసారసంగ్రహే

శరీరపోషణార్థీసన్య ఆత్మానందిదృక్షతె
గ్రాహందారుధియాధృత్వా నదీంతర్తుంసఇచ్ఛతి॥ 71

అనగా శరీరపోషణము చక్కఁగఁజేసికొనుచు, నెవరాత్మాన లోకనముచేయ బ్రయత్నించెదరో వారు కర్రయను భ్రాంతిచే మొసలిని గౌగలించుకొని, నదిని దాటుటకు బ్రయత్నించుమూర్ఖుని వంటివారని తాత్పర్యము. కనుక ఆత్మతత్త్వమును దెలియగోరువారు యమ నియమాదులను వదలిన నేమియలాభములేదు. అం్నయును సంశయములే జనించుచుండును. 'సంశయాత్మా వినశ్యతి': — గీతా

లవణము మృత్యువని జెప్పుటకొక నిదర్శనము జెప్పెద ఎట్లన ! వ్రణపీడితులైనవారు ఉప్పులేనిపప్పు లెన్ని భుజించినను చీముపట్టదు ఉప్పుతినినవెంటనే విషమించును. మరేమికావలయు? అందువలన, లవణమె మృత్యురూపము హఠయోగప్రదీపిక లవణంసర్షపంచామ్లం వర్జయేత్ అనిగూడగలదు.

తత్యక్త్వాలవణం యమాచ్ఛనియమాఛ్ఛాంతాంతరంగోభవే
ద్ధీరసజ్జితమన్మథః క్రతుమయోనా పెక్షతేలౌకికం
ఔదాసీన్యముపేత్యపశ్యతిభునం మృత్పిండతుల్యం ఘనం
సాధ్యంనైతదనంత జన్మసుకృతోద్బోధం వినాప్రాణినాం॥72

అట్టిమృత్యురూపకమగు లవణమునునదలి యమనియమాదు లుకలవాడై శాంతాంతరంగుడై మహాధీరుడై "జితేరసే జితం సర్వం" అనున్యాయరీతిని జితమన్మథుడై లౌకికమంచుదేని నపేక్షించక యుదాసీనభావమును గనపఱచుచు ప్రియుమైనవానియందు విహరించుచు (కాకాక్షిన్యాయమును కనపరచుచున్నవాడై) కేవల బ్రహ్మమై ఉండిపోవును. కాని ఇదిఅంతయు జెప్పితినిగాని యిట్టి స్థితి అనేక జన్మలయందొనరించిన పుణ్యపరిపాకముచేతనేగాని సులభసాధ్యముకాదు.

వృక్షాణాం చిరజీవినాం చిరధృతం యుక్తంఫలంభక్షణె
స్నిగ్ధం శుష్కకపాలమధ్యపిహితం దత్తం ప్రకృత్యా స్వయం
శాఖాశూన్యతరోస్తు సస్యమతులం సర్వైర్తులభ్యంపునః
తత్సర్వం యదిసాత్వికం చయకృతః ప్లీహస్యహాపుష్టిదం ॥73

భోజ్యవస్తువిమర్శను పరమశివుడు మనకుపదేశించుచున్నాడు చిరకాలముండు వృక్షముల ఫలములన్నిటిని మనమారగించవచ్చును గింజపైగుంజుగల మామిడిపండు,పనసతొన ఖర్జూరపుకాయ సపోటా

మొదలగునవి, పొట్టనిండించుకొనుటకుతప్ప బలముచేయునవికావు. గింజలలోపలనుండుపప్పులు, ఆయావృక్షముల కంపరరూపములేగనుక అవి శరీరమునకు విశేషబలమును వృద్ధిచేయును. వీనితోఁదుల్యమైనవి, పెసలు, శెనగలు, గోధుమలు, అయిన కావచ్చునుగాని వాని వృక్షములుచిరజీవులు కావుగనుక అంతశక్తి వాటియందుండునని యనకూడదు. ఇఁక శరీరమును విశేషముగ బోషించునవేమన! పెంకులోపల దాచఁబడినపప్పు లనఁగా, కొబ్బరికాయ జీడిమామిడిగింజ, బాదం పిస్తా అకరోట్, వేపగింజ, జాజికాయ, మొదలగునవి, మిక్కిలి బలమునిచ్చునవి. స్నిగ్ధం=అనుటచే, గట్టిగనుండునది చమురుగలది యనిగూడ అర్థము. వానిలోశాఖాశూన్యమైన, కొబ్బరి, ఖర్జూరము, మొదలగునవికావచ్చునుగాని "సర్వర్తులభ్యం" అనిచెప్పబడుటచే ఖర్జూరము కాజాలదు. ఇంతేకాక చిరధృతం అని చెప్పుటచే చెట్టును చిరకాలముండనోపు సస్యములని ఊహించకతప్పదు. ఇదిన్నిగాక చెట్టునుండి కోయబడిన పిమ్మట చిరకాలము ఇంటిలోనిల్వవుంచినను, చెడిపోనటువంటివనికూడ తోచుచున్నది. పనసపండు, మామిడిపండు విశేషకాలముండనోపవుగనుక అంతప్రశస్తములుకావు సమూలము తినదగిన అంజూరా మంచిదని చెప్పుకొనవచ్చును పండులోవిశేష బీజములుగల పండుసమూలము బలమునిచ్చును. ఏకోత్తరవృద్ధిగచేర్పబడిన త్రిఫలత్వక్కులును మంచివె అయిన ఆహారముగ తినజాలముగాని ప్లీహమును బోషించును. పైత్యాధికముజేయు వస్తువులన్నియును యకృత్తునుబోషించును. పైత్యాధికమును నివర్తించుటకు వేపగింజలపప్పును తినిన పరమోత్కృష్టముగనుండును. శరీరమందెట్టి వికృతిని జనింపజాలదు. అల్పాహారముతోనే శరీరమును గాపాడగలదు. దత్తంపరిక్రత్యాస్వయం అనగా సృష్టియందుపుట్టినది పుట్టినట్లుండవలయునేగాని కాల్చుట సంస్కరించుట మొదలైన పనులు చేయరాదనియర్థము. శాఖాశూన్యతరోః అని వక్కాణించు

టలోఁగొంత విశేషమున్నట్టు తోచుచున్నది. ఏమన! శాఖాశరూ న్యమైనవృక్షముయొక్క సారమంతయు విశేషమాకులలోనికి శాఖల లోనికి బోక యావత్సారము ఫలములలోనికే వ్రవేశించును అందు కని వారిట్లు వక్కాణించినట్టు కనపడుచున్నది కనుక బుద్ధిమంతులగు వారలందరు నితరమైన పదార్థములనఁగా, వేరుశెనగ, పెసలు గోధు మలు మొదలయిన కాయధాన్యమును పరిత్యేకించితినియు, నితరము లయిన పచ్చికూరలు, మొదలయినవి, దుంపలుకాల్చుకొనిగానిపచ్చి విగాని తినిచూచి వానివాని తత్వము తెలుసుకోవలయునని నాఅభి ప్రాయము. సృష్టింపబడిన పదార్థములన్నిటిలోను పెంకులోపల నుండు గింజలపప్పుచాల బలమైనదగా నాను స్వానుభవము వలన బోధపడి యీవిధముగ వ్రాసితిని. వీనిలో సంవత్సరమంతయు చెట్టు నువీడక కపాలముమధ్యమున గుంజుగ ధరించిన మారేడుపండు వెలగ పండు నందుండు దేహపోషణశక్తియు సాత్విక లక్షమును రెండవదా నియందగపడుటలేదు. ఈఫలము 1 సంవత్సరమువరకు చెట్టునందుండు ను ఇతరఫలములింతకాలము చెట్టునంటియుండ చాలవుకనుక దీనికం త యశస్సుకలదు. శ్రీసూక్తం, ఆదిత్యవర్ణేతపసోధిజాతో వనస్పతిస్తవ వృక్షోథబిల్వః, అని చెప్పబడినదిగనుక సర్వోత్కృష్టమైనది బిల్వము తప్ప మఱియొకటికాదు. కపిత్థంసర్వదాపథ్యం కదళీనకదాచన అనుట చే కపిత్థమునట్టిదె. ఇంతేకాకలోకములో సాత్వికమై యకృత్ప్లీహము (liver and spleen) లకు బలముచేయు నాహారములన్నియు

దినఁదగినవి. యేఆహారలోపముచే శరీరము చెడునని బుద్ధిమంతులను కొనగూడదు శరీరములోని యీయకృత్ప్లీహములుసమముగ నుండు వరకు దేహమందస్వాస్థ్యముండనేరదు. ఇవి అన్యోన్యాశ్రియలు బ్రి హ్మశక్తులవంటివి (negative and positive) లనంటివి. కనుక యీ రెంటిని మనము కాపాడుకొనగలిగినచో శరీరమునకు దుగ్మతయను నది చేరచాలదు ఆయాసము. నీరసము, బడలిక మొదలగునవి అడ్డు

లేవు. ధృఢపరియత్నముతో నేకార్యమైనను సాధించఁగలడు. శరీర దార్ఢ్యములేక యేపనియు మానవుడు చేయంజాలడు కనుక శరీరమాద్యం ఖలుధర్మసాధనం మనునట్లు ముందు శరీరమునే చక్కఁగ గాపాడవలయును. అనిన! దానికిష్టమైన వస్తువులతో మేపుటకాదు. ఏది క్షేమమో అట్టివానితోనె పోషించవలెనుగాని అక్షేమములగు వస్తువులతో మేపఁగూడదు. అట్టివానికెల్లప్పుడునాధివ్యాధులంటియుండును. శరీరసుఖమతనికి స్వప్నమందైనఁగానఁబడదు. ఇఁకమనస్థిమితముసర్వా కల్ల గనుక "మానవులెన్నడును దేహస్వాస్థ్యమును, మనస్థిమితమునుఁ జెరచు యాహారసేవ జేయరాదు. గ్రంథ విస్తార భయముచే నింతటితో విరమించుచున్నాను. ఈశ్లోకము శంకరభగవానునివాక్యమగుటచే గంభీరార్థము కలిగియున్నట్టు తోచుచున్నది. గనుక బుద్ధిమంతులూహించుకొనవలయును.

> సర్వజ్ఞోసి సవిస్తరం కథయమె నాఽన్యోభవాదృగ్విభో?
> కేనాఽమీయాదురితేన పంగుబధిరా అంధాశ్చమూకాః కథం?
> పుంశ్చల్యో మృతభర్తృకా స్వపతిభి స్త్యక్తా అవీరాఃకథం?
> యోషిద్వేషకరాః కథం నుపురుషా షండాభవేయుఃకథం॥73

ఓమహానుభావా ! పరమశివా ! నీవంటిసర్వజ్ఞుడు డింకొకడు కానరాడు కనుక నీవు నాకీక్రిందియంశములను గూర్చి సవిస్తరముగాఁ జెప్పవలెను.

1. ఏపాపముచేసిన లోకములో మానవులు కుంటివారగుదురు
2. ... .. చెవిటివాఁడగును.
3. ... ... గుడ్డివాఁడగును.
4. ... ... మూగివాఁడగును.
5. ... ఆడవారు వ్యభిచరించువారగుదురు.
6. ... వితంతువులగుదురు.

7. భర్తయున్నను ఆభర్తచే వదిలివేయబడినవారగుదురు.

8. ... . పతిపుత్రులు లేనివారగుదురు.

9. ...ఆడువేషమువేసికునితిరుగు నపుంసకులగుదురు.

శ్లాఘ్యేకర్మణి విఘ్నకృ న్నరపశు ర్జాయేతపంగు శ్శివే!
స్యాద్వధిరో గురునిందకస్తు జననీ హంతా విలుప్తేక్షణః
మూకత్వం శ్రుతితస్కరస్య విహితం యఃకామినీవిప్రికృ
చ్ఛైలూషః సభవేత్పరం కుపితయాషండశ్చ శప్తస్త్రియా॥73

ఓ! మంగళప్రదమైన దేవి! చెప్పుచున్నాను వినుము.

1. సత్రనిర్మాణములు, దేవాలయప్రతిష్టలు మొదలగుశుభ కర్మల కడ్డుదగిలినవారు కుంటివారగుదురు.

2. పెద్దలను నిందించినవారు చెవిటివారగుదురు.

3. తనతల్లికపకారమొనరించినవారు నేత్రరోగులగుదురు.

4. శాస్త్రములను నితరులకుజెప్పక దాచుకొని, శిష్యులను భాధించువారు మూగివారగుదురు.

5. తనభార్యకపకారముచేసినవారు ఆమెచేదీవ్రముగ శపింపఁ బడినవారై, శైలూషులు, ( అనగా తనభార్య చెల్లెలు మొదలగు వారలను యితరులకిచ్చి జీవించు తుచ్ఛజీవనులు,) నపుంసకులునగు చున్నారు.

యస్సాధ్వీం నవయౌవనాం స్వగృహిణీం కాలె త్యజత్యాగ్ర
హాత్
సస్యాత్ స్త్రీమృతభర్తృకా బుధజనచ్ఛ్రోత్రా చతుష్టీభవేత్
మూర్ఖాలః పితృహాః పత్యరహితో ద్రోహీ సురాపఃక్రిమిః
మాండవ్యస్యకదా స్మృతా యదితతశ్శిష్టం స్వయం జాస్యసి

6 ఎవడు యోగ్యురాలగు తనభార్యను, యౌవనకాలమందు నిష్కారణముగఁ గోపముతో వదలివేయునో వాఁడు వితంతువగుచున్నాఁడు ( అదుష్టాం వినతాంభార్యాంయౌవనేయః పరిత్యజేత్ సప్త జన్మభవేత్స్త్రీత్వం వైధవ్యంచ పునఃపునః, అని గౌతమవాక్యము

7. పెద్దలనుహింసించువాఁడు మహామేహరోగములుకలవాఁడగును, ( venerial diceases)

8. తండ్రికపకారమొనరించినవాఁడు మూర్ఛరోగగ్రస్తుఁడగును.

9. ద్రోహి సంతానహీనుఁడగును అనఁగా సంతానము కలిగి నష్టపోయెడువాఁడనిగాని, నిస్సంతుఁడనికాదు.

10. కల్లుత్రాగినవాఁడు కీటకమగును. వేయేల మాండవ్యుని కథ స్మరించినయెడల మిగిలినదంతయు నీకే తెలియుగలదు. ఈమాండవ్యుఁడను మహర్షి చిన్నతనమున గాలితో నెగురు తూనీగలతోకలలో పుల్లలుగుచ్చి పైకెగరివేసెడివాఁడు దానంజేసి యతనికాజన్మమందే యౌవనమందు గునపము దిగవేయబడినది. ఇదియే మనకర్మ విపాకమందలి రహస్యము.

భుక్త్వాన్నేన మతోద్ధత స్స్వవయసా పిత్రార్జితోరుశ్రిగా-
కాంతాం దృష్టిపథంగతాం పరసతీం ధ్యాయన్స్వనస్తాంపునః
కామీస్యాత్పురుష స్తథైవకులటా నారీచ దుశ్చింతయా
సారంగై స్సహకందమో మృగవపుః క్రీడ న్వతః పాండునా॥75

సంస్కృతము మత్తును కలుగచేయు పదార్థములఁదని పెద్దలు సంపాదించిన ద్రవ్యముచే మైమఱచి "యౌవనం ధనసంపత్తిః ప్రభుత్వమవివేకతా ఏకైకమప్యనర్థాయ" అనురీతిని సుందరాంగియగు నితరుని భార్యను సదాధ్యానించి పురుషుడు కాముకుఁడగును. శృతి, తదేవసక్తస్సహకర్మణైతి లింగంమనో యత్రనిషిక్తమస్య,స్త్రీ యిట్టిదుశ్చింతవల్లనే కులటయగును. ఇందుకునిదర్శనము చెప్పెద.

పూర్వము కిందముడనుమహర్షి మానవశరీరముతో వ్యభిచరించిన రహస్యము కావలసివచ్చుటచే తృప్తితీరక లేడిరూపమును దాల్చి లేళ్ళగుంపునంజేరి విహరించుచుండగా పాండుమహారాజుచే సంహరింపంబడెను. గాన మహర్షికైనను దుర్వృత్తి కలిగినమాత్రానక్షమార్పణము లేకపోయెనుగదా!

లుబ్ధాస్స్వార్థపరాయణాః పరధనం లబ్ధ్వాకుసీదోద్భవం
క్షుద్బాధాకుల పుత్రదారసహితాః క్షుదాభ్రమంతిధ్రువం
యేతేకర్మరతా విహైవమననం కుక్షింభరా వేతనైః
జ్ఞానీ కర్మనిరాసకశ్చ ఖలపూర్ద్వాభ్యాం ధనీభూపతిః॥76

లుబ్ధులై స్వార్థమునేకోరి యితరులధనమును వడ్డీవ్యాపారమందు హరించి నీచులై యాచక జీవనముచేయువారలై ఆకలిచే బాధపడుచుండెడు భార్యాసుతులతోగూడుకొని పాపకృత్యముం జేయుచున్నాడు "కుసీవాద్దారిద్ర్యం" అనే న్యాయమున నగుదురు. కేవల కర్మనిరతులై జ్ఞానవాసనలేనివారు నౌఖరీ జీవనముచేయువారగుదురుగు కర్మలనుతూలనాడినట్టి లోకవంచకుడగుజ్ఞానినని తిరుగువాఁడు పెంటలూడ్చువాడగును. కర్మ, జ్ఞానములు రెండును కలవాడు, ధనవంతుడై రాజగుచున్నాడు (యీసంగతినే నేనువ్రాసిన ఖేటకదర్శన మందు విపులముగ వక్కాణించబడినది.) చక్రనేమి క్రమముగ ధనవంతులు తిరిగి దరిద్రులగుచున్నారు.

పిండోత్పత్తి కథాంచమే వదవిభో?యుగ్మంకథం? స్త్రీపుమాన్వక్ష్యేఽహం తవవిస్తరేణ సుభగే గుహ్యాం తదాకర్ణ్యతాం
భుక్తంవస్తురస స్తతోనురుధిరం మాంసం చమేదోస్థి త
న్మజ్జాస్యాత్పురుషేచ శుక్రమబలాదేహే తథా శోణితం॥77

ఈ ఏకాంతమండపమందు సావధానముగనాసీనులయి య్యీరతీశ్వరులనేక కథలనుచెప్పుకొనుచున్నారు. కథాసరిత్సాగరమంతపావీరి కథాలాపములేకనుక ఇది అధిక ప్రసంగముకాదు.

పిమ్మట గర్భోపనిషత్సారమగు పిండోత్పత్తిని గూర్చి ప్రశ్నించగా శివుఁడుత్తరమిచ్చుచున్నాడు. జీవులు తిన్న పదార్థమంతయు మొదటరసరూపకముగమారి దానిలోనుండి రక్తమై మరలనది మాంసమై యెముకలై తరువాత మేధస్సై పిమ్మట మజ్జయై అదియే పురుషుని దేహమందు శుక్రమగుచున్నది. స్త్రీదేహమందది రజస్సగుచున్నది. ఈసంగతినె వైద్యశాస్త్రజ్ఞులు సప్తధాతువులని వాడెదరు.

సంయోగాత్కలయించ బుద్బుదనిభం స్యాత్సప్తరాత్రోషితం
మాసార్ధేనచ పిండరూపమనఘం మాసేనతత్కర్కశం
ద్వాభ్యామేవశిర స్త్రిభిశ్చచరణౌ గుల్ఫం చతుర్భిః కటిః
పృష్ఠంపంచభి రింద్రియాన్వితవపు ష్షడ్భిస్తతః ప్రాణవాన్ 78

ఆశుక్రరజస్సులచేరికచే 7 రాత్రులున్నయెడల ముద్దయగును 15 దినములలో పిండరూపమును దాల్చును నెలరోజులవెనుక అది కఠినమగును. రెండునెలకు శిరస్సేర్పడును 3వనెలలో కాళ్ళేర్పడును. 4 మాసములకు తొడలేర్పడును జఘనము, వెన్నెముకలు, 5వ మాసమందేర్పడును. సమస్తేంద్రియములును 6 మాసముల కేర్పడును. పిమ్మటను ప్రాణవంతుడగును.

లబ్ధాంగేంద్రియవాన్క్రమేణ జననీ భుక్తాన్నపానాదిభి
స్సంతృప్తశ్శిశురేఫతేఽధచరమేకాలేతుగర్భాశయే
దుఃఖాబ్ధౌ పతితోహమిత్యనుపదం క్రోశన్స్మరన్ప్రాక్తనం
దేవాన్నిష్క్రమణాయనౌత్యుదరతో జీవః పురీషంగతః॥ 79

7 మాసములు పూర్తియగునప్పటికిఁ దల్లి యారగించినపదార్థములచేఁ బోషించబడి చివరకాలమందీ క్రిందిరీతిని దుఃఖపడుచుండును.

'అహోదుఃఖోదధౌమగ్నో నపశ్యామి ప్రతిక్రియాం।
యదియోన్యాః ప్రముచ్యేహంతత్ప్రపద్యే మహేశ్వరం॥

అని గర్భోపనిషత్తునందు కలదు. ఇట్లు దుఃఖించుచు బూర్వ బున్యదుష్కృతములం దలంచుచు మూత్రపురీషములందు పొరలుచు నాగర్భస్థశిశువు దేవతాప్రార్థనలఁ జేయుచుండును.

స్త్రీపుంభేదమితోబ్రవీమి పురుషో రేతోధికత్వాత్పునః
స్త్రీచాప్యుత్తమశోణితాఽధికవశా త్సామ్యే ద్వయో ర్నద్వయం।
గర్భాగారగతాఽనిలాహతమిదం యుగ్మం సమం వాఽసమం
దంపత్యో స్సుఖసంగమోయదినచే దంఢశ్చ కుబ్జ శ్శిశుః॥

ఇఁక స్త్రీపురుషుల యుత్పత్తి క్రమమును జెప్పెదవినుము. రేతోధికమైన పురుషుడగుచున్నాడు. రజోధిక్యముచే స్త్రీ అగుచున్నది. గర్భస్థవాయువుచే నాగర్భాశయము, రెండుభాగములగుటచే గవలలుజనించుచున్నారు. ఆకవలలుకూడ పైనచెప్పినరీతిని స్త్రీ పురుష శిశువులగుచున్నారు. దంపతులుసంయోగమందు సుఖముగనుండరేని (గ్రుడ్డివారు పొట్టివారు పుట్టుచున్నారు) 'కుబ్జా వామనాజాయంతే — అని చెప్పబడియున్నది.

యద్యత్కర్మకృతం నృభిస్త్రికరణై స్తత్సామ్య రేతస్సిచాం
పంచత్వంగతదేహినః క్రమవశా త్సూక్ష్మం శరీరం గతాః।
అభ్రంమేఘమథో జలంచపృథివీం లబ్ధ్వా పుమాంసంస్త్రియం
భూయస్తె ప్రభవంతి ఛాందసమహాపంచాగ్నివిద్యైవహి॥

నరులచే, త్రికరణములచేత నేయేకర్మలు చేయబడినవో వాని కనుగుణ్యమైన పుంజంతుశరీరములను బొందుటకుమృతినొందిన

జీవులందరున్నూ సూక్ష్మరూపమునుదాల్చి ఆకాశమందుఁగల Vapour తోఁజేరి వ్యాససూత్రము, తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యాం త్ర్యాత్మకత్వాత్తుభూయస్త్వాత్ అనినట్లు మరియు యాభిరాదిత్యస్తపతిరస్మిభిస్తాభిః పర్జన్యోవర్షతి అని చెప్పబడినరీతిని, ద్యుపర్జన్యపృథివీ 4 పురుష, 5 యోషిత్తులను పొంది మరల జనించుచున్నారు. దీనినే పంచాగ్నివిద్యయని ఛాందోగ్యోపనిషత్తునందు వర్ణింపఁబడినది.

ప్రారబ్ధం ఖలు దుస్తరం తవ చ, మే కింమానుషాణాంపునః
తద్దైవం పశుబుద్ధయస్తుసతతం త్వాం మాంచ నిందంతివై
యచ్ఛీర్ణంకరణైస్తదేవ కరణై ర్భుంక్తే శుభంవాఽశుభం,
కింవా? స్యాత్రిహికారణం, తవచమే కిందూషణంపావని!॥

సమస్తమైన దేహధారులకును నీకునునాకునుగూడ ప్రారబ్ధమునునది, దాటుటకుశక్యముకాదు. అట్టితెరి, మూర్ఖజనము దైవమనియును నీవనుగ్రహించితివి కావనియును నేనుకూరిముగ నుంటిననియును, దూషించుచున్నారు. వారువారు వారెత్రికరణములచేతను, ఏఏ సుకృతదుష్కృతములనుఁ జేయుచున్నారో, వారు, వారె త్రికరణముల చేతనే ఆయాకర్మఫలము ననుభవించు చున్నారుగాని, దీని కెవరు కారణము? నిన్ను, నన్నేల నిందించవలయును? "కాయొనైవతుకాయికం" అనున్యాయ ప్రకారమాయా కర్మలవేగము నడువవలయును కాని దాని నితరులెవరును మరలించలేరు.

ఇత్యుక్త్వా విరరామ ఖండపరశు స్తాస్తాః పవిత్రాః కథా
శ్శృత్వా తాస్సకలా ననంద లలితా తత్యాజ సింహాసనం।
తామాలంబ్య ముదాన్వితస్సరభసం ధీరం దినాంతే ప్రభుః
చైత్యోద్యానమియాయతైస్సహచరైః క్రీడార్థముత్కంఠయా॥

అంతట నాపరమశివుడు చెప్పిన పవిత్రకథలన్నిటిని యాదేవి విని, సింహాసనమునువదలి దర్బారునుండిలేచెను. వెంటనేఆయన, ఆ మెచేతిని బట్టుకొని, సాయంకాలమగుటచే తన చెలికాండ్రతోగూడినవాడై వినోదార్థముతోటకు షికారుబయలుదేరెను.

దేవీబాలార్కవర్ణా నిరుపమవిభవా హంసపక్షాధిరూఢా
స్వైరంవాతోద్ధతైస్తైర్విషయవిషధరైర్లాదితాకామరూపా॥
గాయంతీ చెటికాభి ర్ఘుణుతకధిమితెత్యుగ్రవాదిత్రఘోషైః
కామేశేనావరొాధే శతదళకమలే కందరే క్రీడతేసా॥ 82

శ్వేతసూర్యునికాంతిగల ఆచిచ్ఛక్తి మహావైభవముతో హంసవాహనముకలదై, కామరూపిణియై వాతపేరితమగు, సర్పములనెడి, విషయాదులతో నాడుచు కామేశునితో శతదళకమలాకారముగల అంతఃపురమందు బాడుచు, నాడుచునున్నది. అధ్యాత్మికార్థముకూడ దీనికిఁగలదు. ఆఅర్థమీగ్రంథము సాంతముగాఁచదివినయెడల వారికే బోధకాఁగలదు.

ద్వితీయోధ్యాయము సమాప్తము.



## అవతారిక.

ఈతృతీయాధ్యాయమందు శ్రుత్యనుసారము, (sciences) సర్వమతములు నద్వైతములోనికి ననుభవసిద్ధముగా సుఖబోధకమగునట్లు వివరించుచున్నాడను. మనగ్రంథములన్నియు, అహంబ్రహ్మాస్మి, సర్వంఖల్విదం బ్రహ్మ, తత్వమసి, యను మాటలను జెప్పుచునేయున్నవి. కాని అది అనుభవమునకెట్లు సరిపడునో యాయంశమెక్కడను గానరాదు. దానిని కొంత తేటపడునట్లు చెప్పుచున్నాను. ఇందుపాసనాపద్ధతియు మఱికొన్ని సాంకేతిక పదవిమర్శయు సమన్వయము చేయబడుచున్నవి. ఇది నిధిధ్యసనాధ్యాయము.

ఈగ్రంథమందు ప్రాస్తావికశ్లోకములలో గ్రంథకర్త చేసిన రెండవప్రతిజ్ఞ ఈద్వీపముయొక్క స్మరణమాత్రముననే తమతమ చైతన్యచింతామణిని పొందగలరనినమాట యీ 3 వఅధ్యాయము ప్రతిశ్లోకమందును కనబడుచుండును.

# అథ తృతీయోధ్యాయః

——(:-·o-:)——

యా శక్తి స్సృజతీహవిశ్వమఖిలం సృష్టం యయాధార్యతే
యస్యామేవవిలీయతే పునరిదం యాకీర్త్యతే శాశ్వతీ
సాశక్తి స్సముదేతి చిత్తజలధౌ రాకాసుధాంశుర్యథా
కర్తవ్యం కిమిహాస్తి కాంక్షితమహో! ధన్యోస్మిధన్యోస్మ్యహం

ఏమహాశక్తి బ్రహ్మను స్వాధీనముచేసుకొని యీజగత్తు నంతటిని తనయిష్టానుసారము సృష్టిని జేయుచున్నదో! తిరిగి ఆసృజించిన దానిని తాను భరించుచున్నదో! యేసర్వశక్తియందు మరల సృజింప బడినదంతయు లయమగుచున్నదో! యట్టి చిచ్ఛక్తి నాహృదయాకాశ మునందు పూర్ణిమాశశాంకునివలె నుదయించుచున్నది. నేనుచేయు నదేమున్నది! కోరతగినదేమున్నది! ధన్యుడనైతిని! కూటస్థునిస్థితియు ప్రకృతిలక్షణమును తెలిసినపైని చేయునదేదియునులేదు. శ్రుతిః వాచారంభణం వికారోనామధేయం మృత్తికేత్యేవసత్యమను శ్రుతి వాక్యమనుభవమునకు వచ్చినది తాత్పర్యము.

రక్తాంభోధిసరోజమూలజనితా ఖద్యోతచంద్రాగ్నిల
స్స్ఫూర్జన్నేత్రమనోహరా చభువనే యాప్రాణిజీవాభిదా
సోదేతి ప్రసభం మమాఽద్యదహరాకాశే సుధాంశుర్యథా
ప్రత్యూహాభ్రశతం ప్రమృష్టమధునా ధన్యోస్మి ధన్యో
స్మ్యహం॥ 2

రక్తాంభోధిసరోజమూలజనితా అనఁగా= హృదయకోశముః కేఅగ్రము, ఎట్లన_ జంతువులారగించిన పదార్థము రసమై, రక్తము క్రింద మారునప్పుడిచ్చట నుండియే శరీరవ్యాపకమగును. శృతిః_ శతంచైకాచహృదయస్యనాడ్యః అనికూడకలదు. వైద్యసాంప్రదాయముకూడనిదియె. ఇంతేకాక, యేదయిన ఆకస్మికమగు విపద్వార్తాశ్రవణమైనప్పుడు ముందు గుండెఝల్లుమనును. అనగా life centere అనినిశ్చయింపవచ్చును, అందువలననే దేవిభాగవతమందలి ఒకశ్లోకమందు రక్తాంభోధిస్థపోతోల్లస దరుణసరోజాధిరూఢాకరాబ్జై అని కూడగలదు. మఱియు యోగశాస్త్ర సాంప్రదాయ ప్రకారము మనదేహమందలి షట్చక్రములలోను 5 చక్రములు, ఆహతములు అనగా మఱుచుటకవకాశముకలవి. హృదయ పద్మము మాత్రమ నాహతము. అనగా మఱుచుట కవకాశము లేదనిభావము. మనవారే మాటాడినను గంభీరార్థముతో మాటలాడినారుగాని వ్యర్థాలాపములుచేసియుండలేదు.

ఇట్టి స్థానమునందు బుట్టినదై, సూర్యచంద్రాగ్నులు నేత్రములుగా కలదై, ప్రాణులయొక్క జీవరూపమును దాల్చియున్నది. అట్టి చిచ్ఛక్తి నాదహారాకాశమందు, రాకాసుధాంశునివలె నుదయించుచున్నది. అత్తరి, నాఅంతరాయమేఘములు తొలగిపోవుచున్నవి నేను ధన్యుడనైతిని.

పతంజలి అంతరాయములను! వ్యాధిస్త్యాన ప్రమాదాలస్యావిరతిభ్రాంతి చిత్తవిక్షేపకరాస్తేంతరాయాః అని అభ్యాసకునికిగలుగు విఘ్నములు తొలఁగి పోయినవి, లోగడ కేవలప్రాణములనే యుపాసించినఁ జాలునని చెప్పినట్లు కనఁబడుచున్నదే ఇక నీదేవతాధ్యానమెందులకనిన నిదియు నుండితీరవలెను. ఇట్టిదాని సహాయములేని యెడల, అంతరాయములు చాలఁగగలుగఁగలవు. ఇది నాస్వానుభవముతోఁ జెప్పుచున్నాను. నాఅభ్యాసకాలమున నాకెన్నిబాధలు

కలిగినవో వానినన్నిటిలోనుండియు నేనెట్లు దాటఁగలిగితినో యీ సంగతి నాకే తెలియు కనుక యిట్టి మంత్రోపాసనకూడ ఉండవలెను. లేనియెడల గాంధిమహాత్మునకు కలిగినట్లు ఇక్కట్లు రాకమానవు. ఆయనకట్టి లోపమొక్కటియె యుండుటచే నన్నిచిక్కులు పడినాఁడు.

రాజ్యంప్రాప్తముమె? హిరణ్యనిధిరప్యజ్ఞానదారిద్ర్యను
త్తెనె వాహాముదారధీవిలసితః క్రీత్వాతు స్వర్గాదికాన్
ప్రాప్తోస్మ్యద్య మనోహరాంశ్చ వివిధా న్భోగాన్యథేష్టంశివె!
కోవాన్యోధికభాగ్యవాన్హి మదృతె ధన్యోస్మిధన్యోస్మ్యహం

ఆప్నోతిస్వారాజ్యం అని శృత్యుక్తరీతిని నాకు స్వారాజ్య ప్రాప్తి కలిగినది. మరియు నజ్ఞాన దారిద్ర్యమును పారఁదోలు బంగారుగనికూడ దానితోఁబాటు దొరికినది. దానిచే నేను మిక్కిలి సాహసముకలవాఁడనై స్వర్గాది లోకములనుకొని, మనోహరమైనట్టి అనేకభోగములను యథేచ్ఛగా బొందియున్నాను. నాకంటె మఱి భాగ్యవంతులెవరు ! ఇట్లు నాఅనుభవమందుగల, తృప్తితోఁ బారవశ్యతకలిగిఇట్లు మాట్లాడితిని, కాని, దీనికి, పెద్దలగువారలపార్థము చేయకూడదు.

నాదాతీతమతీంద్రియం స్ఫుటరసం ధ్యానైకసాధ్యం నిజం
జ్ఞాతుం రూపమిదంతయా నచతురా శ్శక్తెస్సుమెధావినః
గూఢార్థప్రతిపాదకా న్యుపనిషద్వాక్యాని చాహాంధియా
స్వార్థేచానునయంతి తత్త్వమఖిలం జానామిధన్యోస్మ్యహం॥5

అభ్యాసదార్ఢ్యము కలిగినపిమ్మట రెండు శ్రోత్రేంద్రియములను రెండు వ్రేళ్ళతోమూసి, వృత్తుల నంతర్ముఖముచేసి, చూచినయెడల నొకనాదము ప్రతిమానవునికి వినఁబడును. ఆనాదము నను

సంధానముచేయుటయే నాదానుసంధానమని చెప్పుదురు. ఇది రక్త ధాతువులయొక్క ప్రవాహధ్వనియని నాఅభిప్రాయము. రసస్వరూపమగు బ్రహ్మ సాక్షాత్కారము కలుగును. శృతిః రసో వైసః రసగ్ంహ్యేవాయంలబ్ధ్వా౽నందీభవతి, ఇట్టి స్థితిని సమగ్రముగ దెలిసికొనలేక మేధావంతులయిన పండితులగువారు భ్రమించి, గూఢార్థావభోధకములగునుపనిషద్వాక్యముల కపార్థములనుజేసిసంస్కృతభాష బహు మెత్తనిదగుటచే తమతమ మతానుసార మన్వయించుచున్నారు. కాని నేను నాఉపాసనా బలముచే నిజమును దెలిసికొని ధన్యుఁడనైతిని. ఉపాసనా బలములేనివారికేమియు తెలియదనియును, ఉపాసనాబలమున్న యెట్టి అపండితునికైనను తెలియక మానదనియును తాత్పర్యము.

గ్లౌసూర్యాదివిపక్షఖేచరగణక్రాంతం నవాతాహతం
నోత్పత్తిస్థితినాశహేతుమ్యదితం స్వస్థానమాప్తం మయా
తత్రత్యస్యనమేక్షుధా నపిపాసా గ్లాని ర్నచిత్తభ్రమః
కింత్వానందరసం పిబామి మద్భృతే ధన్యో౽స్తి కోవాధికః॥5

చంద్రసూర్యులులేనిదీ (అనగా, ఇడాపింగళాయను నాడుల ద్వారా వాయుసంచారములేదు.) వాయుసంచారము కూడలేని. కేవలకుంభకసిద్ధి కలిగినవెనుక, యివేమియుఁగానరావు. ఉత్పత్తిస్థితినాశములు లేని, నాస్థానము నాకు దొరికినది. అస్థానమునుచేరిన నాకు క్షుత్పిపాసలులేవు. శరీరాయాసమునులేదు. చిత్తవైకల్యము లేదు. ఆనంద రసానుభవమేకలుగుచున్నది. నాకంటెధన్యులెవరు? అధికులెవరు?

యస్యాద్వాదశభానవః పరిచరాస్తావంతఏవేందవో
ద్వావేతౌనహిగోచరౌ యదితదా దహ్యేద్ధరిత్రీం రుషా

సైపాభ్యాసకచండమృత్యుభుజగీ బంధంగతాసేవ్యతే
విస్రిభేనమయాదివానిశమహో! ధన్యోస్మి ధన్యోస్మ్యహం॥6

యేమహాశక్తి 12 సూర్యులను, 12 చంద్రులను సేవకులను గా దీసికొని చరించుచున్నదో ఇడా పింగళా అని అర్ధము. ఈ రెండు నాడులును ఘంటకొకసారి మారుచుండును. అందువలననే దినమునకు 24 ఘంటలగుచున్నవి. ఘంటయనగా $2\frac{1}{2}$ ఘడియలకాము $24 \times 2\frac{1}{2} = 60 =$ దినముకు 60 ఘడియలగుచున్నవి. మనకును బాహ్యా త్ర్యులకును సీఘట్టమందు సీవిధముగ సమరసకలుగును. ఈ రెండు నాడులు కనపడకపోయినప్పుడు సుషుమ్న వికసించును. అప్పుడు పృధివిని దహించును. శరీరస్మారకముండదని తెలియనగును. ఇట్టి అభ్యాసకులపాలిటి మృత్యుప్రాయమగు కాలసర్పము, బంధింపఁబ డినదై నమ్మకముగ దివారాత్రములు నాచే సేవింపఁ బడుచున్నవి. ఆహా? ధన్యుడ నైతిని. అభ్యాసకులపాలిటి కాలసర్పమనగా ! " యధాసింహోగజోవ్యాఘ్రో భవేద్వశ్యశ్శనైశ్శనైః। తథైవ శేవితోవాయురన్యధాహంతిసాధకం॥ అని హఠయోగ ప్రదీపికయందు దహరించబడినరీతినిది కేవలము, కాలసర్పమేకాని వేరొకటికాదు. నాకును నాఅభ్యాసకాలమందనేకసారులు తినివేయుటకు బ్రియత్నిం చెనుగాని, నేను ఉపాసనాబలము కలవాడనగుటంజేసి లొంగిలేదు. అందులకె బంధంగతా అని అంటిని. కట్టుకట్టితిని, అనగా యీఅ భ్యాసము, బంధత్రియాభ్యాస యుక్తముగ నాచరించిన నేమియుఁ జేయఁజాలదు. శంకరభగవానులు, యోగతారావళియందు "బంధ త్రయే! స్మిన్పరిచీయమానెబంధః.కుతోదారుణకాలపాశాత్ అనికూడ చెప్పియున్నారు ఇఁక బంధ్యమన = మూలబంధ, ఉడ్యాణబంధ జాలంధర బంధములు వీనివిషయము గురుముఖైక వేద్యముకాని చెప్పుట కవకాశములేదు. షట్చక్రములును బంధత్రియము $3 \times 2$ క్రింద విభజించబడినవి. ఈమూడింటిలోను మూలబంధము ముఖ్య

మైనది. ఇది స్వాధీనమైనయెడల నితరబంధములపట్లంత కష్టములేదు. క్రమశః ప్రాణవాభ్యాసముకూడ తెలియును. సుషుమ్న వికసించును. ఈసంగతి మరికొంత విపులముగ నేనువ్రాసిన, "పంచదశీ స్తోత్ర మందుఁ గలదు. ఇఁక కుండలినీ శక్తియొక్క యారోహణ క్రమము చెప్పఁబడుచున్నది.

శక్తి ర్మే కులకుండవహ్నినిలయాద్ ధారా చ్ఛనై రుద్గతా
స్వాధిష్టానమణిప్రపూరయుగళం త్యక్త్వా గతాఽనాహతం
హంసానందరవోత్సుకాపి సహసా చాఽజ్ఞాంస్మరంతీముహు
ర్గ్రివాకూపవిశుద్ధపంకజరసం పీత్వా యథేష్టం తతః॥ 7

నాయొక్కకుండలినీశక్తి మూలాధారమునుండి నెమ్మదిగా బయలుదేరినదై స్వాధిష్టానమును జేరి, తరువాత మణిపూరకమును జేరి, అనాహతమును జేరినదాయెను. పిమ్మట హంసధ్వనియందాశక్తి కలదై, ఆజ్ఞాచక్రమును స్మరించును నిక్కడ స్వాధిష్టానమన కొంత వివరించక తప్పదు. అదియేమన, స్వస్యఅధిష్టానం — స్వాధిష్టానం ఏమి తక్కిన చక్రములుకావా! అనినఁగావు. ఏలనన శుక్ర ముందుస్థానము; శుక్రమనఁగా దనయొక్క తేజస్సే (శృతిఃఆయుష్యే వేంద్రియేప్రతితిష్టతి అనునట్లు ప్రతిమానవుడును, తాను స్త్రీసాంగత్యము చేయునపుడు, తన శుక్రముద్వారా, తన సంతానమునకుఁ బ్రాణదాతయగుచున్నాఁడు. అందువలనఁ దన తేజోహీనమగుచున్నది. అట్లు తనతేజస్సును వ్యయపరుపక ఆమరణాంతమునాపి యుండుటవలననే భీష్ముఁడు, ఆంజనేయుఁడు మొదలగువారికంత జ్ఞానము, బలము, పరాక్రమమును గలిగెను. అంతకంటె వారియందతిశయములేదు. కనుక ప్రతిజంతువును తనరేతోధాతువును నెంతమితముగ వెచ్చించునో యంత దేజోవంతమగుచున్నది. ఇందునిమిత్తమే కొంతమంది తమకువిశేషసేవచేయించుకో తలఁచి ఆయాజంతువుల

యొక్క బీజములనుతీసివైచి, వానిబలమును కాపాడుకొని సేవ
చేయించుకొనుచున్నారు. ఈపని గుఱ్ఱములకు, ఎద్దులకు జరుగుచు
నేయున్నది దానివలన తమశక్తి (Energy) యొక్క స్థానముగనుక
స్వాధిష్టానమని పేరుపెట్టఁబడినది. ఇటులనే మనపెద్దలేపదార్థముకే
పేరుపెట్టిన నింతయర్థముతో జెప్పిరికాని నిరర్థకనామములు కావు.
ఏపనిచేసిన నేమాటాడిన నేధర్మము బోధించిన నిఃతింత అభిప్రా
యము లోపలబెట్టుకొని చెప్పుచువచ్చినారు. చిన్నపిల్లలకు, అక్ష
రాభ్యాసకాలమందు ముందు ఓనమాలని పేరుపెట్టి ఓంనమశ్శివాయ
అని పంచాక్షరీమంత్రము నుపదేశించుచున్నారు. ఆడుదానిని, పసపు
రాచుకొని స్నానముచేయమన్నారు. మగవారిని, విభూతి రాచుకో
మని చెప్పినారు. నస్త్రీస్వాతంత్ర్యమర్హాతి అని చెప్పియున్నారు.
వీనియన్నింటిలోను, విశేషార్థములు కలవుగాని, యీయంశముల
ప్రస్తుతమగుటచేతను గ్రంథవిస్తరభీతిచేతను వ్రాయలేదు. మఱి
యొకమాట చెప్పెదను. అపరోక్షమని (బ్రహ్మతత్వసాక్షాత్కారము
నకుఁ బేరిడినారు)ప్రత్యక్షముకాదు పరోక్షముకాదు. అపరోక్షమన
నిది యేమో యోజించి సబుద్ధిమంతులగువారికివేనువ్రాయవలయునా!

ముక్తాహ్లాదితమానసా ఽప్రతిహతా నిర్భిద్య గ్రంథిత్రయం
శ్రాంతాంగీ బహువేపమానచరణా స్వేదద్యుత్కపోలాఽననా
ఘంటాశంఖమృదంగమేఘనినదా భిత్వా కవాటార్గళం
సంకేతస్థితవల్లభం భవమహాలింగం సమాలింగతే॥ 8

ఇట్లు విశుద్ధచక్రము వరకువచ్చి ఆనందరసోదయముకలదై
బయలుదేరుచున్నది. ఇంతవరకె శక్తిచక్రములు, అందులకే విశ్వా
మిత్రమహర్షి మనగాయత్రీ ధ్యానశ్లోకమందు ముక్తావిద్రుమహేమ
నీల ధవళ అని యీ 5 చక్రములే ఆమెకు చక్రములని 5 రంగులు

కల ముఖములు కలదై యున్నదని వక్కాణించియున్నారు.

ఇంతవరకువచ్చు సరికి కలిగిన శ్రమచే, డస్సినదై స్వేదజల కణాలంకృతవదనయై ఘంటాదిధ్వనులతో యోగశాస్త్రమందలి విధముగా చిణి చిణి చిణీ దశవిధనాదములతోను తన ప్రియుడగు శంకరుని జేరుచున్నది.

> ఆంత్రాణాంకలుషాపహం ప్రతిదినం సేవస్వబంధత్రియం
> ధాతూనాంబలవర్ధనం ప్రతిదినం సేవస్వబంధత్రియం
> ప్రాణానాం గతిశృంఖలం ప్రతిదినం సేవస్వబంధత్రయం
> ఆకాశస్యవినాశకం ప్రతిదినం సేవస్వబంధత్రియం॥ ౧

ఇట్టి యోగక్రమము తెలియుటకు బంధత్రయము మిక్కిలి యవసరమైనది. కావునదా నివిని యోగమును జెప్పుచున్నాను. ఈబంధత్రయము ప్రేవులయందుండు దురితమును పారదోలును. సప్తధాతువులకును, బలమును కలుగఁజేయును. ప్రాణములను బట్టుటకు గొలుసువంటిది. ఆకాశమును నాశనముచేయునది అనగా! శరీరమందలి ఆకాశనాశనమైన వెనుక శ్వాసలు నిలచిపోవును. శ్వాసలనిలచినపిదప బ్రహ్మమయగును గనుకనే దీని నింతఉత్కృష్టమైనదానినిగా వర్ణించబడినది. యోగతారావళియందు "బంధత్రయేస్మిన్పరిచీయమానే బంధః కుతోదారుణకాలపాశాత్॥

బంధత్రియముయొక్క స్వరూపమొక కొంతచెప్పెదను.

మనశరీరమందుగల, 1మూలాధార, 2స్వాధిష్టాన, 3మణిపూరక 4అనాహత, 5 విశుద్ధ, 6 ఆజ్ఞాచక్రములనెడి 6 చక్రములలోను మొదటి 3 డును అపానచక్రములనియును ఇతరమైన 3 ప్రాణచక్రములనియును జెప్పబడినవి. అపానచక్రములనగా మనము తినినపదార్థముయొక్క సారమును శరీరమందాపి మలమును పైకివెడలకొట్టునవి.

ప్రాణచక్రములనగా ప్రాణవాయువును శ్వాసరూపముగ లోపలబ్రవేశ్పెట్టునవి. తద్వారామనము తిన్న పదార్థములను లోనికి ఆయాస్థానములకు జేర్చి శరీరమును గాపాడుచున్నవి ఈ రెండు ప్రాణాపానముల యొక్క ఐక్యమె, ఇప్పుడు ఈచెప్పబోయెడు బంధత్రయమనునది, ఈమూడును, రెండేసి చక్రములతో నగుచున్నవి. ఎట్లన! మూలాధార, స్వాధిష్టానముల రెండింటితో చేరినదే మూలబంధము. మూలస్యబంధః

మణిపూరక, అనాహతముల రెండింటితో జేరినదే ఉడ్యాణ బంధము, ఉడ్డీయంతేప్రాణాఅనేనేతి ఉడ్యాణః ప్రాణములను లేపునది. విశుద్ధ ఆజ్ఞాచక్రముల రెండింటితో జేరినదే జాలంధరబంధము. జాలాన్నిరాజాలాన్ధరతీతి, జాలంధరః అని దీనికి పేరు. అనగా సమస్త నాడులను పట్టునది. వీటియొక్కపట్టు గురుముఖతః తెలుసుకోవలయునేగాని కాగితములపైని వ్రాయుటకు స్వాధీనమైన సంగతికాదు. వీటి సాంప్రదాయము సమగ్రముగ తెలిసికొననిదీ యెవరును దీని నభ్యసింప ప్రయత్నించగూడదనియె నాతాత్పర్యము. అట్లభ్యసించిన ప్రమాదమురాగలదు. గనుక అభ్యాసకులందరును, స్వతంత్రించి ఇందు ప్రవేశించగూడదు ఇట్లంటినిగదాయని భయపడి వదలనూ కూడదు.

రోగార్తస్య యథైవపథ్యముదితం తద్వత్స్మృతా యోగినో
హేయాస్తేషయమాస్తథైవనియమాస్సేవ్యాస్సదాభ్యాసినః
తేభ్యస్థైర్యముపైతి కాయమతులంప్రత్యాహృతాశ్చేంద్రియా
స్తైచాష్టావపిసిద్ధయశ్చ నచిరాచ్ఛిద్యంతి వృద్ధస్యవా॥ 10

యిక్కడ యోగి అభ్యసించవలసిన యమము మొదలైన వాటిని చెప్పుచున్నాను.

లోకములో రోగికి వైద్యులెట్లు పథ్యమును జెప్పిరో అట్టున లెనే పతంజలి మహానుభావునిచే యోగికిని, హేయములు యమములనియును, ఉపాదేయములు నియమములనియును, మొదటి నాలును యమ, నియమ, ఆసన, ప్రాణాయామము, వరకును 4 దేహ శుద్ధికొరకును, ప్రత్యాహార ధ్యాన, ధారణా, సమాధులు మన శ్శుద్ధికొరకును ఉపదేశించియున్నారు. వీటివలన దేహము స్థైర్యమును బొందుచున్నది. ఇంద్రియములు స్వాధీనమగుచున్నవి. పిమ్మట అణిమాద్యష్ట సిద్ధులును గ్రమముగ సిద్ధించగలవు. దీనికి అతీత్రవయస్కుడైనను భయపడవలసినబనిలేదు.

యమమనగా అహింసా, అస్తేయము అపరిగ్రహము ను నియమములనగా, శౌచము, సంతోషము, తపస్సు, వేదాధ్యయనము, ఈశ్వరారాధనమును

ఆసనమనగా తనకెట్లు స్థిమితముగనుండునో నదియె ఆసనమనబడుచున్నది. 'స్థిరసుఖమాసనం'

ప్రాణాయామమనగా ప్రాణవాయువును యథాశక్తిని దానికిచ్చవచ్చినట్లు నడుపనీయక నాపుట. యీ 4 గును, శరీరమును బాగుచేసికొనుటకై వినియోగబడుచున్నవి. మిగత 4 గును మనశ్శుద్ధి చేయునవి, వీటి కష్టాంగయోగమని పేరు.

ప్రాణములనిరోధమే కుంభకము. ఇవి 4 విధములు. ఆంతరకుంభకమనియు, బహిఃకుంభకమనియు, మిశ్రకుంభకమనియు, కేవలకుంభకమనియు జెప్పబడుచున్నవి.

ఆంతరకుంభకమనగా లోపలకుపీల్చిన వాయువును లోపల నాపుట.

బహిఃకుంభకమనగా వెలుపలకు వదలినవాయువును వెలుపలనే యుంచుట,

మిశ్రకుంభకమనగా సూక్ష్మముగా బీల్చుచు వదలుట. దీనినే సుషుమ్నా మార్గమని చెప్పుదురు. ఇది బంధత్రయైక సాధ్యము. దీనియొక్క పట్టు తెలిసినపైని యోగిక క్షేమియనుండదు. ప్రాణ నయొక్క స్వరూపము సమగ్రముగఁ దెలియును. మఱికొంత విపు ముగ ముందుశ్లోకమందు చెప్పఁబడును.

ప్రత్యాహారమనగా విషయాదులనుగూర్చి పరుగులిడుచున్న అంతఃకరణవృత్తులనుమరలించి ధ్యానమందుంచుట. దీనియొక్క సహా మార్గమే ప్రతీకోపాసన మనెడి మంత్రశాస్త్రమంతయు నంత విపు ముగ మనకుపదేశింపఁబడినది. దీని ఆవశ్యకత అభ్యాసులకే కాని తరులకు బోధకానేరదు.

ధారణయనగా ఈప్రత్యాహారము చేయబడిన ఇంద్రియము ను ప్రతీకమందుంచుటయే.

ధ్యానము అట్లు ఇంద్రియములనేకత్రి చెలించకుండునట్లు చయుటయే.

సమాధి ఆఖరు మెట్టు. ఇది సవికల్పమనియు, నిర్వికల్ప మనియు, రెండు విధములు. సవికల్పములోనివే సవిచారము, తర్కమును, నిర్వికల్పములో కేవలము బ్రహ్మమే కాని వేరే న్నది ? ఆయంశము ముందికను చెప్పబడును.

ప్రాణాపానసమాన సూక్ష్మగమనాంవ్యానాఽనిలోచ్ఛ్వాసినీం
ధ్యానోద్దీపితదేహకాంతికలితాం ప్రజ్ఞానసౌగంధినీం
ద్వాత్రింశచ్ఛుభదంతపంక్తివిలసద్విద్యేందు బింబాననాం 11
బ్రహ్మానందరసాంతరాం శివమయీందేవీంసుషుమ్నాంభజె॥

లోకములో యిదివరకెందరో గ్రంథకర్తలనేకములగు స్తోత్ర లనుజేసిరికాని యీమహాదేవి నెవరును స్తుతించలేరు. ఈమెయె

నాయిష్టదైవతము. కనుక యీమెను నాయధాశక్తిని స్తోత్రము చేయుచున్నాను. ప్రాణాపానాం, ప్రాణవాయువనగా లోపలకు తీసుకొనునట్టివాయువు అపానమనగా వెలుపలకు విడువఁబడునట్టి వాయువ. వీని రెంటిని సమానముచేయుటచేతనే సుషుమ్న వికసించును. అదిబహుసూక్ష్మమై మొదట చలించుచుండును. ఛాం—శృతిః యఃప్రాణాఽపానయోస్సంధిస్సవ్యానః భ॥ గీత-౪ అపానెజుహ్వతి ప్రాణం ప్రాణెపానంతథాఽపరె దీనినే అమరుడు వ్యానస్సర్వశరీరగః అనియున్నారు ఈపట్టు తెలిసిన వస్తాదులకందరకు నీఃషయము తప్పక తెలియకమానదు. ధ్యానో—తాం అనగా ధ్యానమందే యీమెదర్శనము కలుగును ధారణయందు యింకను తగ్గి సమాధియందు లీనమైపోవును కనుక యిట్టి విశేషణముతోఁబిలిచితిని. అట్టి స్థితియందే వాక్పతి చక్షుష్పతిమొదలగు మహావైభవములుకలవాడగుచుండును, గాని ప్రజ్ఞా—సీం అని చెప్పియుంటెని ద్వాత్రిం—నాం 32 మహావిద్యలును యీమెకు 32 దంతములేకాక మరేమున్నవి. అటుపైని బ్రహ్మానంద—రాం అనగా బ్రహ్మానందమేగాక మరేమున్నది! యీ స్థితి తెలిసినవారికి, జగత్తునందుమరేవిషయమును తెలియనిదుండనేరదు. ఇటుపైని అరిషడ్వర్గముయొక్క వివరణచేయబడుచున్నది.

వ్యాధెస్సంతిచికిత్సకా స్తుకుశలా ఏకో పినాధెర్ధ్రువం
తస్మాత్వాం భవభీమతాపశమనీం స్వర్గాపవర్గప్రదాం
ఆధిఘ్నీం శరణంగతోఽస్మివదమే వీర్యోత్తరం భేషజం
పానం కింకిముభక్షణం జననిభో! శ్నోచామి తీవ్రాధిభిః॥ 12

ఓజననీ; లోకములో, శరీరవ్యాధికి మందులిచ్చుఘనవైద్యులు కలరుగాని మనోవ్యాధికి మందులేదని ప్రసిద్ధముగనున్నది. కనుక సాంసారికదుఃఖోపశాంతిని చేయసమర్థురాలవగు నిన్ను శరణుజొచ్చితి. గాఢమైన దివ్యౌషధమును నాకుపదేశించుము. దానికి అనుపానమేదియో పథ్యమేదియో దానిని చెప్పుము.

పూర్వం త్ర్యంబకలోచనోద్భవహుతభుగ్జ్వాలాభి రాలింగిత
స్సందగ్ధోపి సుమాయుధః పరిజనై ర్మాంబాధతేఽహర్నిశం
క్షుద్రంనాశయ లోకతాపకమముం శాంతద్విషంశాశ్వతం
నోచేత్త్వామపిసాయకై రిహశివే!మన్యే సబాధిష్యతే॥ 13

మొదట మన్మథోపాలంభన గావింపఁబడుచున్నది. పూర్వ మందు నీభర్తయగు త్ర్యంబకుని మూఁడవ నేత్రాగ్నిచేఁ దగల బెట్టఁబడినవాఁడై మరలఁదలయెత్తి యిపుడు నన్ను బాధించుచున్న వాఁడు. శాంతద్వేషియై లోకములను బాధించు నతని నీవు సంహరిం చవలయు అట్లుచేయక యుపేక్షించినయెడల నిన్నుఁగూడ బాధింపఁ గలఁడు. మనపురాణకల్పనలలో నిది యొక చిత్రకల్పన. ఏమన! అనంగుని, శివుడు, మూఁడవకంటితో చూచెననియును, అంతటనాత డు భస్మమైపోయెననియును, ఒకగాథకలదు. గ్రంథబాహుళ్య భయ ముచే విస్తరించుటలేదు.

మాతఃపశ్య! మనోభవస్యచ జనిం తచ్చేష్టితం క్రూరతాం
జన్మాఽభూ న్మనస స్త దేవసతతం మథ్నాతి పాపాధికః 14
భుంక్తే ప్రాణమపీంద్రియాణిభువనే న్నృణాం సుఖవ్యాజతః
పామాంతర్గత దుష్టకీటఇవభో! ద్రాఘ్నన్యతాం హన్యతాం॥

ఈమన్మథుని చేష్టయు, నీని క్రౌర్యమును చూడుము. మన స్సునందు పుట్టినవాఁడై (మనసిజః అని కలదు.) మనస్సునే బాధిం చుచున్నవాఁడు (మన్మథః) లోకములో ప్రాణులను సుఖమానెడు మిషకల్పించి ఇంద్రియములను తామర గజ్జియందుగల దుష్టకీటక మువలె సన్నసన్నముగ తినివేయుచున్నాడు. గనుక శీఘ్రముగ సంహ రించవలయు.

నోమేమృత్యుభయం నకించిదపిభీ ర్లోకాన్మహారౌరవా
చ్ఛాంతాంతఃకరణస్య ధర్మతపసో రత్యంతవిచ్ఛేదకం

సుభ్రూతీక్ష్ణకటాక్షసాయకధరం క్షుద్రింపరితాపోజ్వలం
క్షుత్తృణ్మిత్రసమేతకామహతకం స్మృత్వాబిభేమ్యంబికే॥ 15

ఓజననీ, నాకు మృత్యువలన నేమియుభయములేదు. ఏమన! క్రొత్తచొక్కాయి తొడుగుకొనుటకాదా! దానికి భయమెందులకు! రౌరవమన్న నంతకన్నను భయములేదు. నేనెట్టి పాతకములనుజేయ లేదని తాత్పర్యము.

- యిక యిప్పుడు భయమేమన, శాంతమైన నాఅంతఃకరణకు, నాకులోచిత ధర్మమునకు, నాతపస్సునకును, అడ్డు తగులుచున్నట్టి ఆడువారి తీక్ష్ణ కటాక్షములను బాణములుగా ధరించినట్టి పరితాపకుడై నట్టెన్ని ఆకలి దప్పికఅనే స్నేహబృందముతో కూడినట్టి కాముడను, చచ్చునుజూచి, భయమగుచున్నది. గనుక అట్టిభయము లేకుండకాపాడుము. మన్మథునికి చిలుకలు, వసంతుడు పరివారమని లోకములో ప్రతీతి కలదుగాని వారిని నేనంగీకరించను. ఎంతవరకు మానవులు, క్షున్నివారణచేసికొనుటకు యథేష్టముగ భుజించుచుందురో అంతవరకు మన్మథోదయమగుచునే యుండును. అట్టిస్థితిలో నితనికి చిలుకలు నవసరములేదు. వసంతుడు జరుగురు లేదు. తిన్నపదార్థముయొక్క పుష్టి జంతువులకుఁ గలిగినమాత్రాన నీక్షోభకల్గుచునేయుండును. ఇందులకే “ జితేరసేజితంసర్వం ” అనిచెప్పఁబడియున్నది. అనగా రసేంద్రియము ద్వారానే సమస్థేంద్రియములు పోషింపబడుచున్నవి. అందులకే మనవారలు ఏకాదశి మొదలగు పర్వదినములయందు పవాస మొనరించ వలయునన్నది. అదిగాదేని, ఇంద్రియగ్రామము నరికట్టుట బహుదుస్తరము. “ బలవానింద్రియగ్రామో విద్వాంసమపికర్షతి ” అనికూడకలదు. ఇంత అభిప్రాయమును లోపలనిడుకొని మనపెద్దలు మనకు యమ నియమాదులను, బోధించియున్నారు. ఇంతకంటె నీవిషయము నే వ్రాసిన కామదహనస్తోత్రమందును గలదు. ఒక్క ఉపస్థేంద్రియ

త్రాల్యముచేతనేకదా, శివపూజా దురంధరుండై వేదమునకు జట, ఘన, మొదలగు పాఠకక్రమములను కల్పించిన రావణుని అవస్థ యట్లు వచ్చినది. ఇకను విశ్వామిత్రుని సంగతి అందరకును విశదమె. అస్మదాదుల విషయము చెప్పెడిదేమున్నది. ఉత్తరగీతలయందుకూడ "పృథివ్యాంయానిభూతాని జిహ్వోపస్థనిమిత్తకం" అనికూడకలదు. దీనిగురించి మరికొంతవిపులముగ నీయధ్యాయాంతమందు వ్రాయబడినది.

> రాష్ట్రేస్మిన్మమమానసేస్తి విపులో భీష్మాఽనలాద్రిస్సదో
> ద్వాంతైర్గాంధికమృచ్ఛిలాసముదయైఃక్రోధాఽనలోజృంభితైః
> పార్శ్వస్థానహాతి స్వయంచదహతె ప్రార్థ్యాసి శాంతింవద 16
> ప్రహ్వోస్మ్యంబ!దయానిధే!కురుకృపాం త్వత్తశ్శరణ్యాఽనహి॥

క్రోధమును వర్ణించుచున్నాను. నామనోరాజ్యమందొక భీకరమగు అగ్నిపర్వతముగలదు. అది గంధకము, మృత్తిక, రాలు, మొదలగు ( lava ) వానినెల్లప్పుడును వెల్రగక్కుచు తన్నుదహించుకొనుచున్నది. దీనికిశాంతి యెట్లుకలుగునో నాకేమియు దోపకున్నది. ఓజననీ! నీకునోసిలొగ్గి ప్రార్థించుచున్నాను. నాయందు దయకలిగి దానిని శాంతించునట్లుచేయుము.

> ఆశానామ మదీయసాధుదుహితా కన్యాఽఽదిత్వాశయా
> యాచంతే క్రతుభోజినోపి బహవోమేదీయతాం దీయతాం
> నోదత్తాతుమయా నతేస్థిరతరా స్సంప్రార్థనీయా ఇతి 17
> క్షుబ్ధాం చంచలమానసాం త్రికరణైర్దాస్యామి తేపాల్యతాం॥

ఆశయనునొక కన్యక నాయొద్ద కలదని దేవతలు చాలమంది తమకివ్వవలయునని కోరుచున్నారు. వారలందరు నంతగా గోరదగిన వారుకారని వారికీయం దలంపులేదు. కాని యిపుడు నామనో వా

క్కాయకర్మలచే సీకర్పించుచున్నాను. కనుక నీవుదానిని పరిపాలన చేసికొనుము. అనగా కోరికలన్నియు నీయధీనమై యుండుగాక.

శ్రీద్ధాదారుమయేచ భక్తికవచే స్వాధీనవ్యాన్నావికె
సత్వాఖ్యోరుసతాకికావిలసితే స్వాభ్యాసయోగప్లవె
ఆసీనస్య మమా౽నుకూలమరుత స్వాధీనబంధస్యమే
మోహోత్తుంగతరంగ భీమపయసో భీతిః కుత శ్యాంభవి! 18

ఇఁక మోహము ;— శ్రీద్ధయను మ్రానితోఁగట్టబడి భక్తి యను కవచమునుధరించి (మన తెనుఁగుటోడలకుఁగూడ రాగిరేకుతో గవచమువేయబడుట యాచారమైయున్నది.)స్వాధీనమైన అంతరంగ మనెడి నావికులు కలిగి, సత్వరూపమైన తెరచాపలను ధరించి అభ్యాసయోగమనెఁడు పడవపైఁగూరుచున్నట్టియు ననుకూలవాయువులు కలిగినట్టియు ఓడమానుత్రాళ్ళు మొదలయినవాని ముడులన్నియు స్వాధీనమైయుండగా అనుకూలమైన సుషుమ్నామార్గముగ వాయువు చలించుచుండగా, బంధత్రియమును స్వాధీనమైయుండ మోహమనెడి యుత్తుంగ తరంగములుగల, అగాధజలమువలన నాకేమిభయము!

దుర్గే!హం కలిదోషకంటకకృతె నిష్కంటకః కంటకో
ద్వావెతౌ మదమత్సరౌచ నిరతాభ్యాసా దుపానత్కృతౌ
దుస్సంగద్విపగండభిత్తినలక ప్రిధ్వంసదీక్షాక్షమం 19
దృష్ట్వామాం నృహరిం సదా౽శివశివా దూరాత్పలాయంతివై

ఓదుర్గాంబ! మదమత్సరములను, రెంటిని, చెప్పులట్లు ధరించుచున్ననాకు, కలిదోషములనెడి ముండ్లు నాకెట్లు గ్రుచ్చుకొనఁగలవు! మఱియు దుస్సాంగత్యమనెడి యేనుఁగుకుంభస్థలమును పగులఁగొట్టు సామర్థ్యముగల నారసింహుఁడనైన నన్నుఁజూచి అమంగళము లనెడి నక్కలు దూరముగఁ బాఱిపోవుచున్నవి.

దివ్యంనామ ధునోతి పాపనిచయం సవ్యాఽపసవ్యం కృతం
తచ్చాజ్ఞాప్రథమాక్షరేణ భవతిస్వాఽధారగాంత్యేనచ
ప్రియ స్తచ్చతురాననస్య జవనం యానం విహంగస్తథా
ప్రాణఃప్రాణవతాం విభావ్య యఇదం జానాతి ధన్యఃఖలు20

( Riddle ) లోకములో నొకానొక దివ్యనామము గలదు. అది సవ్యముగ నుచ్చరించినను సరే లేక అపసవ్యముగ నుచ్చరించి ననుసరే పాపమును పారదోలును, అది ఆజ్ఞాచక్రమందలి, ప్రథమాక్షరముతోను ఆధారచక్రముయొక్క అంత్యాక్షరముతోను రాజిల్లుచున్నది. మఱియునది బ్రహ్మకు వాహనమగును. పక్షికూడయగును. ప్రాణులయొక్క ప్రాణముకూడ యగును. దీనినెవరు తెలుసుకొందురో వారు ధన్యులగుచున్నారు.

హంసస్త్వం మయిచాస్తి మానససరోభూయః పిబంస్తత్పయో
దుగ్ధాహార్యేంద్రియశుక్తిజైర్మనసజైర్ముక్తాఫలైస్తోష్యసి
యానంచేత్కమలాసనం సహముదా హృత్కోటరాంతస్థితం
నోడ్డీనేనఫలం విహాయసి గరుచ్ఛక్తిం వృథా మాకురు॥ 21

హంసరూపముగ ప్రాణమును ప్రేషించుచున్నాడ.

ఓహంస- నాయందుకూడ మానససరస్సుకలదు. ( మనసే యొకసరస్సని తాత్పర్యము. ) దానియందుఁగల నీటిని గ్రోలియుండుము ముక్తాఫలములున్న పట్టుటకు శక్యముకాని ఇంద్రియములనెడి ముత్యపుజిప్పలయందుదయించు ముత్యములను క్రొత్తక్రొత్త వానినన్నిటిని దిని యుండవచ్చును. ఒకవేళ నేను బ్రహ్మగారికి వాహనమని ఆయనయొద్దకు వెళ్ళవలెనని యంటివేని, ఆయనయు నాహృదయాకాశమందే కలడు. కనుక వృథాగా నీరెక్కలశక్తినంతటిని నాకాశమునందు ఖర్చుపరచకుము. కేవల కుంభకరూపమును దాల్చి యుండుమని కోరుచున్నాను.

హంసేందూ తవహంస చారుగరుతా వశాంతముడ్డీయసే
కింత్వేకేన గరుద్వ్యలేన సతతం ద్వాభ్యాం వినాప్యేకదా

"దం పంకడో" అని సదాకసరత్తు జేయుకాలమందు శిష్యులను హెచ్చరించుచుందురు. శ్వాసనిరోధమును జేయగలిగిన మానవునికి ఆహారనిద్రలుండవు. మలమూత్రో త్సర్జనముండదు. శరీరమునకు శైథిల్యముండనేరదు. దీనినే కేవల కుంభకమనియందురు. ఇదియె విదేహ కైవల్యమన్నను కసరత్తు (Gymnastics) యొక్క ఉపయోగ మేమన! శరీరమందు సామాన్యముగా నడచు శ్వాసలను ఉద్రేకింప వాటిని మనప్రయత్నమువలన ఆపివేయుట. అందువలన విశేషమైన వాయువలోపలకు జొరుచుకొని దానియందుగల ప్రాణవాయువను (oxygen) ను శరీరమందు లయమగునటులజేయును. తద్వారాశరీర దార్ఢ్యముహెచ్చును.

పద్మేపంకజలోచనే సరసిజావాసె ధృతేందీవరే!
ఫుల్లాంభోరుహదివ్యగంధవదనే! త్వత్పాదపంకేరుహె
నత్వాద్యైవసమర్పయామి యుగపత్షద్మప్రియా యాస్తవ
ప్రీత్యైషణ్మమపంకజాని జనని! స్వీకృత్య ధన్యం కురు॥ 63

ఓ జననీ! నీకు కమలయనిపేరు. (లక్ష్మి) పంకజములవంటి నేత్రములు కలదానవు, పద్మమందు కాపురమున్నదానవు, వికసించి న పంకేరుహముయొక్క దివ్యగంధము కలదానవు, నీపాదములునుబద్మ ములంబోలును. దీనినంతటిని జూడగ్గాఁ నీకు బద్మమన జాలప్రీతి కలదనితోచుచున్నది. కనుక నాయొద్దనున్న షట్పద్మములను నీకర్పిం చుచున్నాను. వానిని స్వీకరించి నన్ను ధన్యుని జేయుము. మనకు 6 చక్రములేగాక 8 చక్రములు అకుళ, సహస్రారములతో నగుచు న్నవి. ఈవిషయమందరికి తెలియక పోవుటచే మేము కొత్తగ కనిపె ట్టితిమని వక క్రొత్తమతస్థులు బయలుదేరి కొంతమంది బుద్ధిహీను లను మోసపుచ్చి వేషధారణచేసుకొని విర్రవీగుచున్నారు. అట్టి మోసగాండ్లు ఉపశమించెదరుగాక. దీనికి శృతి, అష్టా చక్రానవ ద్వారా దేవానాంపూరయోధ్యా అని అరుణమందుగలదు. మరిన్ని

అట్టి సహస్రారమునుంచి అమృతవర్షము కురియునని మరియొకచిత్రమైనసంగతిని మేమేకనిపెట్టితిమని ఇంకొక ప్రస్తావన చేయుచున్నారు ఇదిన్ని మనకున్నదే. క్రొత్తకల్పన కాదు. ఎట్లన! "సహస్రారాంబుజారూఢాసుధాధారాభివర్షిణీ" అని లలితా సహస్రనామమందుకలదు. అదియె పరమశివుడుండు స్థానమనియును దానినుండి అమృతవర్షము పడుచుండుననియును అట్టి అమృతపానము చేసినవారికి జరామరణములుండవనియును ప్రతీతికలదు. గాని నవీనపద్ధతికాదు. గనుక బుద్ధిమంతులగువారు తగు విమర్శచేసి మనశాస్త్ర సాంప్రదాయమును సమగ్రముగ దెలుసుకొని మెలకువతో మెలగవలయును.

ఆజ్ఞాయాంభువనానిపశ్యసి తథా స్వప్నాంశ్చకంఠేస్థితా
శేషే.త్వం హృదయాలయేచ భవతీం బ్రహ్మేతి వైజ్ఞానికః
ఆహుఃకుండలినీతి యోగనిపుణా మాయేతి కేచిత్పునః
కేచిచ్ఛూన్యమితిబ్రువీమ్యహమపి త్వామేవసర్వేశ్వరీం॥ 24

నీవు ఆజ్ఞాచక్రమందుప్రవేశించి జాగ్రదవస్థను కంఠమందుండి స్వప్నములను, హృదయమందుండి గాఢసుషుప్తినిగల్పించుచున్నావు. కాబట్టి జ్ఞానులు నిన్ను బ్రహ్మయందురు. యోగశాస్త్రవేత్తలు కుండలినీయని పిలుచుచున్నారు. మాయావాదులు మాయయనుచుండిరి. శూన్యమని మరికొందరనుచున్నారు. కాని నేను మాత్రము నీవేసర్వేశ్వరివనియును, సర్వశక్తివనియును పిలచెదను.

విద్యారణ్యులు, నేత్రేజాగరణంకంఠేస్వప్నస్సుప్తిర్హృదంబుజే అని వారి పంచదశియందు వక్కాణించియున్నారు.

ధత్సేత్వం శిరసీందుమౌళిదయితే! శుభ్రాంశుఖండంముదా
తత్రైవాహమఖండసోమసుషమాం స్వైరం వహామ్యన్వహం
ముక్తాహారఉమే తవాఽస్తి మమచాఽహారః ఫలైః కేవలైః
హేలాశోభితమందహంసగమనం శ్వాసాఖ్యమేతన్మయి॥ 25

పరదేవతకును నాకును, సమాన ధర్మములను చెప్పుచున్నాను శిరస్సునందు, నీకు చంద్రరేఖ కలదు. నాకునుగలదు. సహస్రార మందు చంద్రమండలము కలదని ప్రసిద్ధమె. ముత్యములతోఁగట్టబడిన హారము నీకుగలదు. నాకు నాహారము సాత్వికమై అల్పమైనను ఫలాహారముకలదు. హంసనుబోలు మందమైనగమనము, నీకుఁగలదు శ్వాసలు ( హంసయొక్కగమనము ) నాకునుగలదు. అనగా శ్వాసల నిరోధము చేయలేకుంటినని తాత్పర్యము.

భేదఃకిం తవమేచ మేచకకచే! భండాసురోన్మూలిని!
క్షుద్రేచ్ఛాపరికల్పనై కచతురో నున్నస్త్వసౌ భండిమా
ఆలస్యం మమరక్తజం ప్రమథితం తద్రక్తబీజస్త్వయా
శుక్రప్రాణమపీద్ధసుద్ధ్రుతేమ మె! సామ్యం సమస్తేష్వపి॥ 26

ఓ దేవి! నీకును, నాకున్ను చేష్టలతోఁగూడ సామ్యముగలదు. ఎట్లన! భండాసురవధ నీవుచేసితివి. తుచ్ఛకోరికలను ( భండిమ — అనగా అజ్ఞానము ) అజ్ఞానమును నేనుకొట్టితిని. రక్తబీజుఁడు నీచే కొట్టఁబడినాడు, నారక్తసంబంధమైన సోమరితనమును నేనుకొట్టితి. లలితోపాఖ్యానమందు దేవి రక్తబీజుడను రాక్షసవధ కావించెనను గాధకలదు. వారాహిఅనెడు నీమెయొక్క శక్తిచే శుక్రుడనురాక్షసుడు చంపబడెనని లలితాసహస్రమందు జెప్పబడినది. విశుక్రప్రాణ హరణావారాహీవీర్యనందితా అటులనే నేను శుక్రప్రాణ హరణము చేసితిని.

సామ్యంప్రాప్తముమే?త్వయాసహమయాకార్యాసపర్యాధియా
దేయంనోమమసన్నిధౌ తదధికం నప్రాప్త మంబత్వయా
యాచేత్వామధికం కురుష్వతనయం మాందానశౌండంతతో
వాంఛంతి ప్రసభంపరాజయమయే!పుత్రాజ్జనాః కింనహి॥ 27

ఇట్లుండనీయొద్ద లేనివస్తువధికముగా నాయొద్ద మరేమియులేదే నేను దేనితో నీపూజచేతును. మానసికపూజయే చేయవలయు. కాని-చో నన్ను నీకంటె నధికైశ్వర్యవంతునిగాను, దానశీలునిగను జేయుము. ఏమినీకింతసాహసమనియడిగెదవేమో లోకములోనిజనులు తమకంటె తమసంతానమధికులై యుండవలెనని కోరుట చూచుట లేదా! పుత్రాదిచ్ఛేత్పరాజయం అనుమాట నీవెరుగనిదా!

యోధర్మఃకథితః పురాణపురుషైః ర్జాతానుసార శ్చ్యభ
స్తద్ధర్మానుగుణక్రియైకనియమా స్సంసేవ్య వృద్ధాన్పునః 28
స్వేచ్ఛాకల్పితమాలయాచ మనసా వోపాంశువా దేవతాం
ధ్యాయంతః క్రమశః ప్రతీకరహితం నిర్యాంతి ఃజ్ఞాః పదం॥

తపమాచరించు పద్ధతి చెప్పుచున్నాను.

ఏధర్మ మేజాతివారి కుపదేశింపబడినదో అట్లు చేయుచున్న వారలై యుండవలెగాని యితరుల ధర్మముల నాచరింపఁ గూడదు. 'ముఖబాహూరుపజ్జానాం పృథక్కర్మాణ్యకల్పయత్' అని మను శ్మృతియందుగలదు. ఇదియునుంగాక 'పరధర్మోభవేత్యాజ్యస్సురూప పరదారవత్' అనికూడ చెప్పఁబడినది కాఁబట్టి యట్లుచేయుచుఁ బెద్దలను సేవించుచు (సత్సంగతిః కథయకింనకరోతిపుంసాం అని భర్తృహరివాక్యము గలదు.) తనయిష్టానుసారము జపమాలను తీసుకొని మాలయనగా, రుద్రాక్షమాల, స్పటికమాల, తులసిమాల ఇందేదియులేనిపక్షమందు, వ్రేళ్ళయందుండు పర్వములమాల, మొదలైనవి అసమర్థులు, తీసుకొనవచ్చునుగాని యిదియొక్కటియు కాక అక్షరమాల, అనగా, అకారాదిక్షకారాంతమువరకు 50 వర్ణములను మాలగా గ్రహించి ఉపాంశువుగా నుచ్చరించుచు (విధియజ్ఞాజ్జపయజ్ఞో విసిష్టోదశభిర్గుణైః ఉపాంశుస్స్యాచ్ఛతగుణస్సహస్రోమానసస్మృతః అను మనువు చెప్పినరీతి మంత్రానుష్ఠానము గావించుచు క్రమశః

ప్రతీకమును వదలి సాకారబ్రహ్మనిష్ఠానామత్యంతంభయమూచిరే అని విద్యారణ్యులనినారు. అప్రతీకాలంబనాన్నయతీతి బాదరాయణః అని వ్యాసమహర్షి బ్రహ్మసూత్రములయందు తనపేరుదహరించుచు బ్రతీకమునువదలి ధ్యానముచేయనలయునని ఘంటాపథముగ జెప్పినాఁరు ) విష్ణుపదమును బొందఁగలఁడు. విష్ణుపదమన వైకుంఠ

లోకములో ప్రతీకోపాసన (అనగా విగ్రహారాధన) యందు అనేక వేల రూపకల్పనలనుచేసి లోకములోని పెద్దలందరును సేవించుచుండుట మనము చూచుచునే యున్నాము. అందుకనుగుణ్యముగా నామములును కలవు. వీటికి స్థానములును, వారి వారి యిష్టానుసారము జెప్పుచున్నారుగాని ఇదియును నిశ్చయమై యుండలేదు. ఇందులో నీనిజస్వరూపమేది! నాకుఁగనపరచి కాపాడుము. పతంజలిః స్వాధ్యాయాదిష్టదేవతా సంప్రయోగః అనగా తానుపాశించు దైవముయొక్క స్వరూపసాక్షాత్కారము అభ్యాస దార్ఢ్యము వలన కలుగగలదని చెప్పబడినదిగాని ఇట్లున్నదని సిద్ధము కాదు. ఇందుకు నిదర్శనము, ప్రహ్లాదుడు, కరీంద్రుడు, ద్రౌపది ధ్రువుడు మొదలగువారలే.

మన్యుఃకారణమేనసా మితియజుర్మంత్రైశ్చఘుష్టంపురా
మూఢైర్నోవిదితం యథైవశలభా దీపేదహంత్యాత్మనః
శాంతాస్త్యజయాయ ఘోరవిపినం గత్వా సతీంచాత్మజా
న్త్యక్త్వా తీవ్రతపశ్చరంతి కిమహో! కింమె గతిః పావని॥ 30

క్రోధము పాపహేతువని మన సంధ్యావందనమందలి "సూర్యశ్చమామన్యుశ్చ" అనేమంత్రమందుఁ జెప్పఁబడియున్నప్పటికిని మూఢులకిది తెలియదాయెను శాంతులగువారలు, ఘోరారణ్యమునందుఁజేరి దారపుత్రులనువీడి తీవ్రతపం బాచరించుచున్నారు. ఓజగజ్జననీ! నాకేమిగతి! ఇచ్చట మన్యుః క్రోధము, పాపహేతువయని వక్కాణించబడినది. దీనికికొంత ఉపపత్తి చెప్పకతప్పదు. అది ఏదన! జ్ఞానేంద్రియములవలన మనకు పాతకమేమాత్రముకు అంటనేరదు. శ్రోత్రముతో శబ్దమును త్వగింద్రియముతో శీతాతపములను చక్షురింద్రియముతో పదార్థముల రూపమును జిహ్వేంద్రియముతో రుచులను, ఘ్రాణేంద్రియముతో వాసనలను గ్రహింతుము.

ఇంద్రియమువలన పాతక మేమున్నది ! ఇటుపైని కర్మేంద్రియముల విమర్శచేతము. వాగింద్రియముతో దూషణ తిరస్కారములు చేతుము. ఇది పాతకముకాదా! పాణీంద్రియముతో కొట్టుటయు పాతకమె. పాదేంద్రియముతో తన్నుదుము. ఇదియును పాతకమె. పాయ్వింద్రియముతో మలోత్సర్జనము చేతుము. దీనివలన నేమాత్రము పాతకములేదు. ఇక ఉపస్థేంద్రియము. ఇదియె సమస్తానర్థహేతువ వీటికన్నిటికిని మూలమహంకారము. గనుక 'మన్యుః కారణమేనసాం' అని వక్కాణించబడినది.

గాయత్రీంలలనేత్యనూద్య విరళం ముక్తాదివర్ణాననాం
భిన్నంతత్సవితుర్వరేణ్యమనకృత్తేజః పరంధీమహి 31
యామాయా త్రిగుణాత్మికా సహచరీ యాబ్రహ్మణఃపేటికా
సైవాస్మాన పిమోహయేది తినుమః కంఠాంతచక్రాననాం॥

గాయత్రీదేవిని, మొదట ధ్యానశ్లోకమందు "ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయైర్ముఖైః" అని పంచరంగులుగల ముఖములుకలదానినిగా ధ్యానించి దానికి విరుద్ధముగా మూలమంత్రమందు "సవితుర్వరేణ్యంధీమహి" అని మంత్రముచ్చరించుచున్నాము. దీనియందర్థమేమన ! సత్వరజస్తమో గుణాత్మికమగు యే మాయ, బ్రహ్మకు సహచరియై పెట్టెలో బెట్టినట్లు దాచుచున్నదో యామెమనలనుగూడ మోహపెట్టగలదని ముందామెను ధ్యానించుచున్నాము.

ముక్తాదివర్ణాననామనగా? ముక్తా—విద్రుమ — హేమనీల — ధవళ— ముక్తా=ముత్యములరంగు 2 పగడపురంగు 3 బంగారురంగు 4 నల్లనిరంగు 5 తెల్లనిరంగు కలదిగా జెప్పియున్నారు దానియర్థమేమన !—

మూలాధార, స్వాధిష్టాన, మణిపూరక, అనాహత విశుద్ధ చక్రములైదు శక్తిచక్రములనియు ఆజ్ఞాచక్రము మాత్రము, శివ చక్రమనియు గాయత్రీ పంచాంగమందు విశ్వామిత్ర మహర్షిచేఁ జెప్పఁబడియున్నది.

ఇట్లు నిత్యము సగుణమైన సంధ్యావందనము చేయుచున్న సత్పురుషులంగరును, సభాస్థలియందు ఆనాడెమేము అద్వైతులమనిన యెవరు వారిమాటలను నమ్మెదరు! అద్వైతికిమా టలుండునా! మాటలాడు మానవుడెన్నటికైనను అద్వైతికాగలడా! ఇంతస్పష్టముగా మనమతముండ పండితులందరును పత్రికాముఖము న నేడుకూడ, కక్షతో పోరాడుట మనము చూచుచునేయున్నాము. కనుక బుద్ధిమంతులందరు, తమమతగ్రంథమును స్వయముగ విమర్శ చేసి తెలిసికొనవలయునేగాని అందరికిని అద్వైతమే బోధించెదమన్న సాధ్యపడునని నాకు తోచదు. మన సంస్కృతభాష మెత్తనిది. అందుకు బుద్ధిమంతులు వారికిష్టమువచ్చినట్లు అర్థముచేయుచున్నారు మతమును పాడుచేయక యెవరిమతములో వారి నుంచుటయే ఉత్తమ మతమని నాకుఁ దోచుచున్నది.

> రేమూఢాః! పురుషాధమాః కథమిమాం విస్మృత్య జీవంతి రే?
> కోభేదః పశుపక్షిణాంచభవతాం ధర్మం యదత్యక్ష్యథ
> విశ్వాసః కథమత్రవః పునరిదం లప్స్యామహె మానవం 32
> జన్మైతద్బహుదుర్లభం నసుకృతై ర్రాప్యం వినాప్రాణినాం॥

ఓరోరి! మూర్ఖులారా! ఇట్టి మహాశక్తి నిమఱచి మీరలెట్లు జీవించుచున్నారు. మీకును బశుపక్షులకును భేదమేమున్నది! 'తరవోపిహిజీవంతిజీవంతిమృగపక్షిణః సజీవతిమనోయస్యమననేనసజీవతి॥అని. విచారణలేక జీవించుమానవుఁడు, పశుపక్షితుల్యుడఁని యోగవాసిష్ట మందుఁజెప్పఁబడినది. వ్యవసాయకునిపాలైన్న దునువ్యర్థము కాజాలదు.

వకప్పుడు తానను కున్నంత ఫలము ఫలించకపోయినపుడును విసువు జెందక పాటుపడుచుండిన మరుచటి సంవత్సరము ఫలించకుండ నుండ గలదా! ఫలోన్ముఖమైన మామిడిచెట్టు ఋతుకాలమొచ్చిన, దాని ఫలమెవరాపగలరు! ఆపలేరు. వ్యవసాయానుగుణ్యమైన ఫలప్రాప్తి నొందుచున్నారు. దీనికి నిదర్శన మేమన? వక కళేబరమును వదలి నజీవునికి మరియొక జన్మము వెంటనేవచ్చునని, మనకు శాస్త్రము కలదు. వ్యాససూత్రము ' నాఽతిచిరేణవిశేషాత్ ' అచిరకాలము లోనే జనించునని భావము. శ్రుతిః — దుర్నిష్ప్రపతరంయో యోహ్యన్నమత్తి యోరెతస్సించతి తద్భూయఏవభవతి అనికూడ గలదు. అట్టి జన్మమెత్తునపుడు దుష్కృతము చేసికొన్నజీవులు, దక్షిణాయనములో మరణించి క్రిమి-కీటకాదులై తిర్గి ఉత్తరాయణ మొచ్చినగాని మానవదేహము నొందలేరు. ఇది మనవారు కనిపెట్టిన చిత్రపద్ధతి. దక్షిణాయనమందు చనిపోయినవారికి పుణ్యలోకము లేదన్నమాట ఇదియె. దీనికర్థమేమన; దక్షిణాయనములో మృతి నొందిన జీవులందరును మేఘమండలముదాటి సూర్యమండలము వరకు బోజాలక on account of the greater density of Atmosphere భూసామీప్యమునందేయుండి, చంద్రకిరణప్రసారముచే మంచుక్రింద మారి ఆయా పచ్చిఆకులపైజేరి కంబళిపురుగు మొదలగు జన్మము లను వెంటనే యెత్తుదురు. మృజ్జలవాయు సంయోగమయ్యేనేని విత్త నము మొలవకమానదు. పనసపండులోని గింజలును, గుమ్మడికాయ లోని గింజలును, యింటిలోదాచిన పెండలపు తలకాయలనుగూడ మొలచుట మనము చూచుచునేయున్నాము. కనుక అట్టి పాపకాల మరణము రాకుండగ మిమ్ములను మీరే కాపాడుకొనవలయునని హెచ్చరించుచున్నాను. ఇందుకు సంసారపరిత్యాగమక్కరలేదు. అడవులలోకి వెళ్ళనక్కరలేదు. భోజనముమాని ఉపవాసములుండ నక్కరలేదు. గురువును వెతుకుతూ దేశములందంతటను తిరుగనక్క రలేదు. కష్టపడి సంపాదించుకొనినదంతయు ఇతరులకు పంచిపెట్ట

నక్కరలేదు. మనన మొక్కటి సన్మార్గప్రవర్తనమొక్కటియు నున్నచాలును. కావలసినవన్ని వాటిలంతటఅవెవచ్చును ఏదియు తరువాయియుండచాలదు. ఇదియె రాజయోగము.

ఏకం జ్ఞానమలం క్రియా నఫలదా ఇత్యాహవిజ్ఞానవా
న్కర్మైవాఖిల మీప్సితం వితరతీత్యన్యఃపునః కర్మఠః
పక్షౌద్వా శకునేరివోర్ధ్వగమనే చావశ్యకేద్వేనృణాం
శ్రీరామం గురురాడువాచవిశదం తేనాశ్రయే త్వామహం॥

జ్ఞానమొక్కటియె చాలునని జ్ఞాని యనుచున్నాడు కర్మలే సకలార్థసిద్ధిని గలుగజేయుచున్నవని కర్మఠుఁడనుచున్నాఁడు. కర్మ, జ్ఞానములు రెండును పక్షికి రెండు రెక్కలవలె నుపచరించుచున్నవని శ్రీరామునకు వసిష్ఠమహర్షి యుపదేశించెను. ఉభాభ్యామేవపక్షా భ్యాంయథాఖె పక్షిణాంగతిః। తథైవ జ్ఞానకర్మభ్యాం జాయతేపర మంపదం॥ గనుక నేనేమి చేయవలయునో తోపకున్నది కాన నిన్నే సదాసేవింతును. నిశ్చయజ్ఞానమొక్కటియె చాలును. కాని అట్టి నిశ్చయజ్ఞాన మెవరికికలదు! "అకృత్వావృత్తివిలయంచాఽభూత్వా బ్రహ్మతత్స్వయం అహంబ్రహ్మేతి యోబ్రూయా జ్జిహ్వాంతస్య వికర్తయేత్॥ అనునట్లు వృత్తిశూన్యము చేసుకొననిదీ మేము బ్రహ్మ లమనుకొనువారి నాలుక కోసివేయవలయునని శాస్త్రము చెప్పు చున్నది.

ఏకాలంబనమానసాః పునరిదం ఘిగ్మానవం దుస్తరం
హ్యావర్తం ప్రవిశంతి నాస్త్యపచితి స్తాభ్యామభాభ్యాంవినా।
యేషామేకమపీహ నాస్త్యసకృదావృత్యా మ్రియంతేధ్రువం
ఛందోగా స్సతతంబ్రువంతి కిమహో! కింమెగతిః పావని! 34

కర్మశూన్యుడైన జ్ఞానియు, జ్ఞానశూన్యుడైన కార్మికుఁడును తిరుగ మానవజన్మమొందుచున్నారని శాస్త్రమున్నది. ఎవరికి గర్మ

_నములు రెండును లేవో వారు నిరంతరము క్రిమి కీటకములవలె పుట్టుచుఁ జచ్చుచు నుందురని ఛాందోగ్య శ్రుతి చెప్పుచున్నదే ఛా॥ శృతిః;— అథైతయోఃపథోర్నకతరేణచతా నీమాని క్షుద్రాణ్యసకృదావృత్తీనిభూతాని అనినట్లు వారు పుట్టుచు గిట్టుచుందురు. కనుక ఏమియు యెఱుగని నాకేమి సాధనము!

విజ్ఞానం శ్రవణేన వై వివిదుషో స్సంజాయతే నోఽధికం
జిజ్ఞాస్యఃస్వయమేవతత్తుమనసైర్యద్యద్గుణభ్యశ్శ్రితం
అభ్యాసేన ఘనాంతరాయరహితం విద్రావ్యయోగాగ్నినా
నిర్బీజేన సమాధినా తదుదితం ప్రాప్నోతి నాఽవర్తతే॥ 35

శ్రవణమువలన పదార్థజ్ఞానము కలుగునుగాని అధికము కలుగనేరదు. ( ఆత్మావా అరే ద్రష్టవ్య శ్శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః అశ్రవణము చేసినదానిని తాను మననము చేసుకొని నిశ్చయజ్ఞానమును బడయవలయు. పిమ్మట నిరంతరాభ్యాసముచేత యోగప్రభావము కలవాఁడై యంతరాయములను బాపుకొని పునరావృత్తి రహితమైన స్థితిని బొందగలడుగాని కేవల శ్రవణముచేనెవరికిని మోక్షము కలుగగలదని యనుకొనకూడదు. కపిలః— నశ్రవణమాత్రా త్తత్సిద్ధి రనాదివాసనాయా బలవత్వాత్ అనగా అనాద్యవిద్యావాసన బలముగ నుండునుగాన దాని నాశముకై తీవ్ర ప్రయత్నము చేయవలెనుగాని వేరుదారిలేదని ఖండనగ చెప్పియున్నారు. అయిన లోకములో కొంతమంది మహానుభావులు 'గర్భ ఏవశయానస్సన్వామదేవోఽవబుద్ధవాన్' అని విద్యారణ్యులు జెప్పినారు. దానికర్థమేమన! వారు పూర్వజన్మమందుజేసిన తపోబలముచే నిట్టి జ్ఞానసిద్ధి కలుగ గలదని శంకరభగవానుడు వారి సర్వవేదాంతసిద్ధాంతసారసంగ్రహమందు స్పష్టపరచియున్నారు. కనుకయేదోవక జన్మమందు తీవ్రమైన అభ్యాసము, చేయనివారి కేమియును

గలుగనేరదు. ఇదిన్ని గాక నిత్యము పాఠశాలలయందు చదువు కొనుచున్న విద్యార్థులలో సహితము ఎవరెంత తీవ్రకృషిచేయుదురో వారంతవిద్యాధికులగుచున్నారు. అట్టి శ్రద్ధలేనివారు మూర్ఖులగు చున్నారు.

అయిన నిది ద్వైతమా! అద్వైతమా! యను సందేహనివృత్తికై ముందు వివరించుచున్నాను. ఇందుదహరించబడిన యోగశాస్త్రము, మంత్రశాస్త్రము రెండురెక్కలవలె అభ్యాసకులకు, విహంగమమార్గమున వెళ్లుటకుపచరించగలవు. గాని అవి లేకపోయినవారికుత్తమగతి కలుగదని నేనునను. వారునుపిపీలికామార్గముగా వెళ్లగలరు గాని, ఇంతశీఘ్రముగ ఫలించునదికాదు.

ద్వైతంత త్తదుపాసనంహిసతతం చాహంగ్రహేస్త్య స్మితా
సంప్రజ్ఞాతమిదం వికల్పసహితం మిశ్రం చతాత్కాలికం। 36
ప్రాణేచాస్తమితె నకించిదపిత ద్బ్రహ్మైవ న బ్రహ్మవి
ద్ధ్యానాదిత్రితయంచనాస్తిహితదామాయాఽభవత్సామయా॥

ఉపాసనలయందుత్తమమైన, 'అహంగ్రహో' పాసనయందు గూడ అస్మిత (అనగా నేను ఉపాసించుచున్నానను జ్ఞానము) కలదు కనుకనే, దీనిని సంప్రజ్ఞాతసమాధియనియు, సవికల్పమనియునందురు. ఇందు, మిశ్రకుంభకమేగాని కేవలకుంభకసిద్ధిలేదనియు నిది తాత్కాలికమేగాని శాశ్వతముకాదనియుఁ జెప్పుదురు. ప్రాణవాయువులస్తమించినవెనుక, కేవలబ్రహ్మమేకాని, బ్రహ్మవేత్తకాదు. అట్టి స్థితియందు ధ్యానము గాని, ధ్యాతగాని, ధ్యేయముగాని, వుండనేరదు. అప్పుడుమాయయేమాయెనన! ఆమయముకలదాయెననితాత్పర్యము అనగా తొక్కఁబడిపోయెను. అనగా మాయ పాషాణాదులయందె ట్లున్నదో అట్లుండును గాని నాశమగునని నాఅభిప్రాయముకాదు.

ఈఘట్టమందింకొక యనుభవముకూడ చెప్పెదను. ఏమన! ముందొకటిని, వెనుకొకటిని నిలువుటద్దములనుంచి వాటిమధ్యనున్న

మనుజుని ప్రతిబింబముల నంతములై యగుపడునట్లు మనోబుద్ధులనెడి అద్దములమధ్యనున్న యీజీవుడును ఎడతెగని కల్పనలనుజేసికొనుచు విరామములేని సంకల్పములతో పుట్టుచుండుననుటకు సందేహము లేదు. గనుక ముందు మానవులెల్లపుడును మనోబుద్ధులనునిరోధించుట ప్రయత్నించవలయును.

దీనికి సాధనమేమన, ముందు ప్రతిమానవుడును, బుద్ధినిహరించుటకే ప్రయత్నించవలెను. బుద్ధినశించిన కేవలమనస్సు పాపహేతువ కాజాలదు. ఎట్లన, పశువులు, ఆహారనిద్రలుకలిగి, సంతానమునుగూడ కనుచు జీవించుచుండుట మనము చూచుటలేదా! అటువలెనే ప్రారబ్ధ క్షయమైన వెనుక మానవుడు స్థూలదేహపాతానంతరము క్రమముక్తుడగుటకు సందియములేదు. అట్టిపైని మనోనాశనము కూడ కలిగి కేవల జీవమాత్రావశేషుడై విదేహముక్తుడుకాగలడు. అనగా జీవము పోదు. మంగలమున పోసి వేయించిన గింజలకెట్లు మొలచు శక్తిలేదో అటువలెనే మనోనాశనమైనవెనుక జన్మరాహిత్యమగుట కావంతయు సందియములేదు.

మనస్సేశరీరబీజము — శంకరులు శతశ్లోకియందు 'మనోబీజై రేతైః' అనిచెప్పియున్నారు గనుక దానినాశనమునకై సర్వదా పాటుపడుచుండవలెనుగాని మరియొకపనిలేదు.

> మోక్షస్యాస్తి హిసాధనం శృణుతభో శ్రుత్యంతసారం వచః
> సర్వేషామపి జన్మనాం భువిసదాహ్యేకం మనః కారణం
> తచ్ఛేదేతి సవాసనం చవియతః ప్రాణైస్సమం స్పందతే
> తత్ప్రాణంధర కింభవేచ్ఛగగనాచ్చాన్యాద్ధిశూన్యంఖలు॥37

మోక్షమునకు సాధనభూతమైన శృతిసమ్మతమైన: మాట నొక్కదానిని శ్రద్ధతో నాలకింపుడు. సమస్తమైన త్రివిధజన్మలకు మూలముకారణశరీరమె ( అనగా మనస్సు ) అది పూర్వజన్మకర్మవాసనలతోఁగూడి ప్రాణములతో, గదలుచు నీవ్యాపారముల నన్ని

ట్టిని జేయించుచున్నది. కనుక అట్టిమనస్సుయొక్క ప్రధానాంశమైన వాయువును, హరించిన దానిలో శేషించియుండు కేవలాకాశములో నుండి యేమియుబుట్టజాలదు. అనగామనస్సు, పంచీకిరణవిభాగప్రకారము ఆకాశ + వాయువులయొక్క సమ్మేళనవలన బుట్టుచున్నది. గనుక అట్టిదానిలోని ప్రధానాంశమయిన వాయువును యోగబలముచేహరించిన ఆకాశముకూడ నశించును. అనగా శ్వాసలు నడచునంతవరకును మనఅంతరశక్తి పైకి పోవుచున్నదని యర్థము. దానినాపిన ఆవైభవమంతయు కనపరచగలదు. శ్వాసలు నడుచుటకు అనకాశములేనప్పుడు శ్వాసలెట్లాడగలవు? శ్వాసలాగినమరేమున్నది. మోక్షమునేకోరువారలీదారినే నడువవలయునుగాని వేఱుదారి యేది! 'నతస్యప్రాణాఉత్క్రామంతి అత్రైవసమవలీయంతె ' అనుశృత్యనుసారమయిన స్థితిపట్టనేరదు. ఇంతటి యుత్తమస్థితికి రాజాలనివారలైనను మార్గాంతరమందు దీక్షనుపూని పాటుపడి శమదమాదులు కలిగి సంచరించెడి యితర మతస్థులుకూడ ఇట్టి ఉత్తమపదవికి గ్రమముగ్తులై రాగలరు అందులకేమాత్రమును సందేహములేదు. దీనికి నిదర్శనముకూడ మనశాస్త్రములే చెప్పుచున్నవి. శ్రుతిః 'రమణీయభరణాః రమణీయాంయోని మాపద్యేరన్ ' అని దానియందలి చరణశబ్దమునకు కార్ష్ణాజిని అనుమహర్షి స్వభావమని అర్థముచెప్పినట్టు వ్యాసమహర్షి తనబ్రహ్మసూత్రములయందుచెప్పియున్నారు. అందుకు నిదర్శనముగా మన మహమ్మదీయులలోను పాశ్చాత్యులలోనుకూడ నిట్టిమహానుభావులను చూచుచునేయున్నాము కనుక మనమతము సర్వమతసమ్మతమైనది గాని మతియొకటికాదు. ఒక్కబ్రాహ్మణులకేజెప్పటడినదిగాదు.

ఏతద్వైశ్రుతిచోదితం మమమతం నైతన్మతం నూతనం
ద్వైతంనాపి చతత్వవిద్భవ ముదాగ్రంధైరలం తాంస్త్యజ
స్వాంతర్జ్యోతిరవేహి శాంతమనసా విద్యుత్ప్రభాభాసురం 38
కాలంమాగమయ క్షణం గతమిదం నాయాతి నూత్యేవహి॥

శృత్యనుసారమైన ప్రాచీన మతమె. నా యీపుస్తక మందలి మతము క్రొత్త మత మని భా వి ం ప ( గూ డ దు. యిది ద్వైతము మొదలైన మతములవలె మరియొక విరుద్ధమైన మతముకాదు. ప్రాజ్ఞులైనవారలందరును బ్రహ్మతత్వమును తెలిసి కొనుటకు గ్రంథములను వదలి అందలి తత్వము మాత్రముగ్రహిం చి స్వాంతర్జ్యోతిని దెలిసికొని మెలకువతో సంచరించెదరు గాక. వృథా ప్రసంగములుమాని మతకక్షలను వదలి పాటుపడెదరుగాక! పోయినకాలము మరల రాజాలదు. ఈదారపుత్రాదులు మనలను దరించలేరు. 'ఉద్ధరేదాత్మనాత్మానం' అని చెప్పబడినది. వారినిమి త్తము సంసారసేవకులై, వారివారి జీవితమునంతటిని గడపివైచి, కొంప నాలుగుచూరులంటుకొన్న తరువాత చల్లార్చుటకు నూయి త్రవ్వుటకు బ్రయత్నించినవానివలె హాస్యాస్పదులై మెలగవలదు. మీమీఆయుర్దాయములో మీకున్న జాగ్రదవస్థయందు మీజీవునికి అధఃపతనము కాకుండపట్టుకొనుట కెంతకాలము పాటుపడుచుండిరో విమర్శచేసికొని జీవింపుడు గురువులైనవారలు మంచిచెడ్డలను బోధించెదరేకాని మోక్షమనుదాని నెవరును మిఠాయియుండవలె నోటికందిచ్చి తినిపించలేరు. మీమీఉత్తమాధమ గతులకు మీరే కారణముగాని దారపుత్రాదులు కాజాలరు. అందుకొక్క నిదర్శన ము జెప్పెదవినుడు. మేహరణము, వేసినమనుజునికి మత్తుమందివ్వక శస్త్రవైద్యము చేయవలసి వచ్చుచున్నది. అట్టితటి నీబంధుజన మంతయు పెరటిలోగూర్చుని యేడ్వవలసినదేగాని దానికి వారేమైన సాయపడగలరా! కాబట్టి యట్టి దుస్థితికి రాకుండగ నీజాగ్రితలో నీవుండుము.

కాష్టేచాగ్నిరుదేతి తత్కథమహో! నిష్పేషితేమానవైః
సింధౌవా బడబానలోప్యసదృశై స్సంక్షోభితే మారుతైః

బ్రహ్మేదం పరిదృశ్యమాన మఖిలం త్వంచాఽసితత్త్వతః
స్వాంతశక్తిమవేహి తీవ్రమనసై ర్గూఢా మఖండోజ్వలాం॥3॥

కర్రను కర్రతో రాపాడించిన, నిప్పుపుట్టుచున్నది. నీటియందు విరుద్ధవాయువులయొక్క దెబ్బలవలన బడబానలముదయించుచున్నది అట్టితటి సర్వము బ్రహ్మమైనపుడు (సర్వంఖల్విదం బ్రహ్మ) ఆసర్వములోని వాడవేగదా నీవు. శాస్త్రప్రకారము నీవా బ్రహ్మమె (తత్వమసి) అయితివికదా? అట్టితటి నీఅంతర్జోతిని తీవ్రమైనదీక్షతో సేవించితివేని నీనిజశక్తియొక్క సామర్థ్యమును నీకే తెలియును! ఇప్పుడు దీనిని ద్వైతమందురా! అద్వైతమందురా!

ద్వైతులన! రామోపాసనచేసినమాత్రన కాజాలరు. రామానుజ! అన్నమాత్రన వైష్ణవులును కాజాలరు. ఉపాసకులందరును ద్వైతభావనతో నుపాసించుచున్నారుగాన అట్టివారలందరును ద్వైతులేకాని ఇతరులు కాజాలరు. ఉపాసనాదార్ఢ్యము కలిగి ద్వైతభావన నశించి సవికల్పసమాధిని జేరి సుఖించు పుణ్యపురుషులందరును విశిష్టాద్వైతులనదగుదురు. ' బ్రహ్మైవాహం నేహనానాస్తికించన ' యను శ్రుత్యుక్తరీతిని కేవల జడులై నిర్వికల్పసమాధినిజేరి సుఖించు మహానుభావులుగాని సభాస్థలియందు వాగ్వ్రియమునుచేయు పండితులందరును విభూతి ధారణమాత్రన అద్వైతులెన్నటికిని కాజాలరు. అద్వైతికి మాటలులేవు. ఈసంగతి యోగవాసిష్టమందు రామచంద్రుడు వసిష్టుని నీవెవరని యడుగ నేమియుఁ జెప్పజాలక యూరకుండెను. అంతట రామచంద్రుడు తిర్గి ప్రశ్నింపగా, ' మౌనమేవోత్తరంతవ ' అనిచెప్పియున్నారు. అనగా, నీకుసమాధానముజెప్పక యూరకుండుటయే నీవడిగినదానికి సమాధానమని బదులు చెప్పెను. దాని యభిప్రాయమేమన! తాను బ్రహ్మననియనిన, బ్రహ్మముః మాట్లాడునదికాదే! అందుకు తాను బ్రహ్మమెట్లని యనగలడు! ఇక నేను వశిష్టుననియనిన సర్వంబ్రహ్మమని బోధించుచు

వచ్చిన మహర్షి నేను వశిష్టునని జెప్పిన స్వవచన వ్యాఘాతమొచ్చునని యోచించియె, మౌనమే నీకు సమాధానమని దానికి ప్రత్యుత్తరము జెప్పెను. అద్వైతి యెట్లు మాటలాడగలడు? ఇట్లు పరిసంగతిని మనమందరము భారత సోదరులమే, అయితే కొంతమంది మొదటితరగతి బడిపిల్లలు, కొంతమంది 2వ తరగతిపిల్లలు మరికొంతమంది 3వ తరగతివారలుగ నున్నాము. దీనికి కలహమెందులకు? ఈమూడవతరగతి వారలిప్పుడీలోకమందుండిరా! అట్లుండిన వారు సభాస్థలియందు నిలచి, మాట్లాడుదురా? మాటలాడువారందరును అద్వైతులు కాగలరా! గనుక యెవరిమతానుసారము వారలనుండనిచ్చి వారిమతానుసారముగ నడువనిచ్చిన, నదియె చాలునని నాసిద్ధాంతము. కులోచితధర్మపథమును వీడని సత్పురుషులందరును యేమతస్థులైనను నాకుంబూజ్యులేగాని సందేహములేదు. నీయందుగల నీచిచ్ఛక్తి నారాధించుకొని చిత్తస్థైర్యముగలిగి సర్వంబ్రహ్మమని తెలుసుకొని కారణశరీరనాశముచేసికొని యుండువానికి కలహమెందులకు. ఈపనిని జేసికొనుటకెవరికి సాధ్యపడదు? దీనికి మతభేదములెందులకు? ఇట్టి మహాసామ్రాజ్య వైభవము ననుభవించు పుణ్యపురుషులెక్కడ లేరు! అట్టివారలే యజ్ఞములు, యాగములు జేసినారు! వాటిఅన్నిటితోను అందరకును నిమిత్తములేదు. మనపతంజలియు 'యథాభిమతధ్యానాద్వా' అని అనియున్నారు. దానికర్థమేమన? వారి వారియిష్టానుసారము ధ్యానము చేయమనిరిగాని ధ్యానములేని ప్రసంగములుజేయమని యెవరును, యెక్కడను జెప్పియుండలేదు కనుగ ప్రాజ్ఞులగువారందరును కులోచితరీతిని మెలగవలయునని తాత్పర్యము. ఇంకొక నిదర్శనముకూడ జెప్పెద ఏమన! 'శుక్రహైఖుదా' అని జపించు మహమ్మదీయులునుగూడ ఉత్తమలోక ప్రాప్తి నొందుచున్నారుగాని చెడిపోనేరరు. ఏరూపకమైన కర్మయును యెన్నడును వ్యర్థము కాజాలదు.

యా నీరోదరబాష్పశక్తిరఖిలా యంత్రేషు సాదృశ్యతే
తాంత్రోజ్జృంభితశక్తిరేవ ఝడితి స్ఫూర్జత్యహీనప్రభా
శక్తేర్నైవపృథక్స్థితిః క్వచిదత స్సామేతి యాశక్తిగ్రస్తే
సంత్యజ్ఞా ఖలుసర్వవస్తునివహే పర్ణేషు శంకుర్యథా॥ 40

ఇచ్చట సర్వవ్యాపకమైన శక్తిస్వరూపమునుజెప్పుచున్నాను. యింజనులకు ( Steam ) ఆవిరిని పంపెడు (Boiler) బోయిలరుతో కాగుచుండెడు నుదకమందింత శక్తి కలదని యింజనులు చేయుచున్న పనులద్వారామనకు బోధయగుచున్నది. తామ్రతంతువులయం దింత శక్తి కలదని విద్యుద్దీపముల (Eletric lights) ద్వారా మనకు విశద పడుచున్నది. గాని శక్తి కెల్లెడలను, పదార్థమును వదలి ప్రత్యేకస్థితి కానవచ్చుటలేదు. అందువలననే తార్కికులును ‘ అప్రకాశకత్వ మేవజడత్వం అనియున్నారు. విద్యారణ్యులును 15 అ॥ 23 శ్లోక మందు ‘అసత్తాజాడ్యదుఃఖేద్వేమాయారూపంత్రయంత్విదం

అసత్తానరశృంగాదౌ జాడ్యంకాష్ఠశిలాదిషు
ఘోరమూఢధియోర్దుఃఖమేవం మాయావిజృంభితా॥

వేదాంతులును—యా—మా—సామాయా అనఁగా, యేది లేనో అది మాయ యని పిలువబడుచున్నదని చెప్పినారు. దానికర్థ మేమన! శక్తికెల్లపుడును పదార్థమునువీడి ప్రత్యేకస్థితిలేదన్నమాట గాని కేవలము లేదని తాత్పర్యముకాదు. మాయయు ననాదియే యని చెప్పబడినమాట అపసిద్ధాంతమగును గనుక దాని అర్థమిట్లు యుక్తియుక్తముగా చెప్పవలెనుగాని మనశ్రుతుల కపార్థముచేయ రాదు. గనుక శక్తియు, సమస్తవస్తువులయందును పత్రమందు ఈ నెలవలె వ్యాపించి యున్నది. బ్రహ్మముతోకూడ వీడకనేయున్నది. గాని లేకపోలేదు. నీయందును అట్టిచిచ్ఛక్తి లేకపోలేదుగనుకనే నీయం తశ్శక్తి నుపాశించుకొనుము.

తాంపాషాణనిభాం గుహోపరిగతాంమూలామవిద్యాంశనైః
శుద్ధాలైశ్శుభకర్మభి శ్శకలవన్నిర్భిద్య తద్గహ్వరే
న్యస్తం స్వస్యధనం లభేత సుకృతీ కశ్చిత్సుఖం చాశ్నుతే 41
కేచిత్కామవనే చరంతిపశువ త్సంమోహితా మాయయా॥

ఆబ్రహ్మ గుహయొక్క ముఖద్వారమందు పెద్ద పఱుగువలె నడ్డముగానున్న యీమూలా విద్యను శుభకర్మలను గునపములచే ముక్కలుచేసి ఆగుహాంతర్వర్తియగు బ్రహ్మమును పొందవలయునే గాని శుష్కలాపములుచేసిన నేమిప్రయోజనము! అట్టి కర్మశీలుర గువారలే ఆయానంద వైభవము ననుభవించు చున్నారు గాని చాలమంది కోరికలనెడు నరణ్యమందు గడ్డితిని యిదియె సుఖమని భ్రాంతులై పశువులవలె చరించుచున్నారు.

పిమ్మట బ్రహ్మకర్మ సాధ్యముకాదు నిత్యసిద్ధవస్తువె యన్న సంగతిని వివరించుచున్నాను.

యాఽజానందఘనం పిధాయజగతాం దుఃఖం సృజత్యన్వహం
తామారాధ్య మహత్తరేణతపసా సంప్రాప్య తస్యాఃకృపాం
బ్రహ్మానందఘనో భవేదుపలవత్తిష్ఠేత్తనైవోపలః
సాధ్యంబ్రహ్మనకర్మభి స్సనతమా సాధ్యాజగన్మోహినీ॥ 42

శృతిః— " అజామేకాంలోహితశుక్ల కృష్ణాంబహ్వీం ప్రజాంజనయంతీగ్ం సరూపాం " అనునట్లు యేత్రిగుణాత్మకమగు మాయ ఆనందఘనుడైన బ్రహ్మమునుకప్పి నానావిధ దుఃఖములను సృజించుచున్నదో ఆమెను, తీవ్రతపంబొనరించి ఆమెదయను సంపాదించి మరల తన ఆనందరూపమును బొంది :పాషాణమువలెనుండి కల్పాంతరముండగలఁడు. శృతిః— ' ఉపలవత్తిష్టాసేచ్ఛిద్యమానో పినకుప్యేతనకంపెత ' అనునట్లుండగలడు, అనగా బ్రహ్మము పాషా

ణతుల్యమని తెలుచున్నది. అట్లుకాదేని రాతితో సామ్యము శృతి యందు చెప్పఁబడదు. ఈయంశమును శ్రీరాముడు వసిష్టమహర్షిని ప్రశ్నించినపుడు -నీ క్రింద రీతి నాయన ప్రత్యుత్తర మిచ్చెను. మనకంటె పాషాణాదులున్నూ తరుగుల్మలతాదికమునూ అతిశయ ముకాదు. మనదే ఉత్కృష్టజన్మము. బుద్ధ్యాదింద్రియసంఘమంత ఉండినమీాదట వాటి దుశ్చేష్టలనడచినైచినగాని దాని సొగసు తెలి యదని ప్రత్యుత్తరమిచ్చెను. కావున మనమట్టి ఇంద్రియావరోధ మును తప్పించుకొని బ్రహ్మానంద సుఖమును పొందవలయును. అందుచే మాయ కర్మలచే తొలగిపోవునుగాని బ్రహ్మకర్మసాధ్యము కాదు. ఈసంగతినే శంకరభగవత్పాదాచార్యులవారు వారి సర్వ వేదాంతసిద్ధాంతసార సంగ్రహమందు నీరీతిని వ్రాసియున్నారు. 'ఉత్పాద్యమాప్యం సంస్కార్యం వికార్యంచ,చతుష్టయంచతుర్విధం కర్మసాధ్యం బ్రహ్మనైతచ్చతుర్విధం' మరిన్నీ బ్రహ్మకర్మసాధ్యమని చెప్పగూడదు. కర్మలకు వినియోగము జెప్పకతప్పదు. ఇదియె క్లిష్ట సమస్య. దీనితత్వమెరిగినవారలే ప్రాజ్ఞులు. ఇదియె ఉపాసనాకాండ యందలి ప్రాశస్త్యము.

ఇందు జీవన్మువిదేహ ముక్తలక్షణములు జెప్పఁబడుచున్నవి.

ప్రాణాయస్యసముద్గతా స్తుగగనం సూక్ష్మం శరీరంగతం
తస్యస్యాత్పునరేవ జన్మధనినాం గేహే శుచీనాం పునః
యస్యైతద్విలయం గతం హిపవనే ముక్తోవిదేహీభవె
చ్ఛిన్నోప్యత్ర నకంపితేహి జడవల్లీనస్తదా బ్రహ్మణి॥ 42

ఎవనిప్రాణము లాకాశమునకెగసి పోవునో వానితోబాటు సూక్ష్మశరీరముకూడ పోవునని చెప్పబడియున్నది. వ్యాససూత్రము —తదంతరప్రతిపత్తౌరంహాతి సంపరిష్వక్తఃప్రశ్ననిరూపణాభ్యాం—అను నట్లు ప్రాణములు ( సంపరిష్వక్తః అనగా కూడుకొని యర్థము )

సూక్ష్మశరీరముతోఁగూడి వెడలుచున్నవని తాత్పర్యము. అట్టివారికి శ్రీరిధనవంతుల పవిత్రకుటుంబ మందు జననము కలుగును. 'శుచీ నాంశ్రీమతాంగేహే యోగభ్రష్టోభిజాయతే' అనిగూడ గీతావా క్యముకలదు. అట్లు ప్రాణోత్క్రమణము చేసుకున్నవారలు క్రమ ముక్తులగుదురుగాని సాక్షాన్ముక్తులు కానేరరని తాత్పర్యము. వారే జీవన్ముక్తులనబడుదురు. ఇక సాక్షాన్ముక్తులెవరన యెవరియొక్క ప్రాణములు యీశరీరమందులీనమైపోవునో వారిప్రాణములుత్క్రమిం చవు. వారికి పునఃజన్మము రానేరదు. వారే విదేహముక్తులగుచు న్నారు. విదేహులనగా! విగతదేహధర్మము కలవారనికాని విగత దేహః అనగా పోయినదేహము కలవారగుదురనికాదు. దగ్ధపటము వలెను భర్జితబీజమువలె వారిదేహముండునని విద్యారణ్యులుకూడ యీవిషయముః ఖండితముగాఁజెప్పియున్నారు. అట్టిస్థితి సంప్రా ప్తమైనవెనుక అనగా నిర్వికల్పసమాధిలో జేరినవెనుక ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసములులేక తద్వారా ఆహారనిద్రాదికములులేక పాషాణము వలె తెగకొట్టినను గదలకయుండును. వారలేముక్తులు. ఇతరులంద రు తత్వవేత్తలు గావచ్చునుగాని ముక్తులుమాత్రముకానేరరు.

నిష్కామాజితేంద్రియా స్సుకృతిన శ్చాత్మైకకామాస్సదా
బ్రహ్మీభూయ భవంతి శుష్కతృణవత్సంన్యస్య రాజ్యాదికం
ఏకెనై వహి వాంఛితేన సతతం దూయే నమెఽన్యచ్ఛివె
సూక్ష్మందేహిమమావకాశ మధునా పశ్యామి జీవేశ్వరం॥44

ఇట్లుండ జితేంద్రియులగు మహానుభావులు రాజ్యాదికముల నుకూడ త్యజించి కేవల బ్రహ్మలై సుఖమును బొందుచున్నారు. ఈనాజీవేశ్వరదర్శనము చేయవలయునను కోరిక యొకటి కలవాడనై చాలబాధనొందుచుంటిని. నాకొక కొంత నవకాశమీయవలయునని ఆపరదేవతను ప్రార్థించుచున్నాను. నాకిక దెలియవలసినదిగాని పొం దవలసినదిగాని ఎంతమాత్రమునులేదని నిశ్చయముగా తెలుసును

గాని ప్రారబ్ధవేగముచే నేమాత్రమును స్థిరచిత్తుడనను కాలేకుంటిని బ్రహ్మవేత్తకు నాకు బ్రహ్మతత్వము తెలియలేదేయానే విషయము గూడ నుండదు. అట్టిదుఃఖమున్న బ్రహ్మవేత్తయనిపించుకొనజాలదు.

కష్టంనైవహి వేదశాస్త్రపఠనం తత్వోపదేశః పరాక్
శిష్టాఽచారవిధింవిధాయ పశువ ద్గాత్రస్యవా పోషణం
కష్టాత్కష్టతరం యమాదిసహితప్రాణా నిలారాధనం
దృష్టెనష్టమతి స్తథా నహికలౌ పుణ్యైర్వినాలభ్యతే॥ 45

వేదశాస్త్రపఠనమందంత కష్టము కానరాదు. ఇతరుల కుప దేశించుటలోను కష్టముకానరాదు. శిష్టాచారమునువదలి పశువువలె గాత్రపోషణ చేసుకొనుటయందును గష్టములేదు. ఇక కష్టమేమన గా యమనియమమాసనాది అష్టాంగములతోడను గూడిన యోగా భ్యాసము కష్టతరమైనది. యమనియమాదులు యోగికి మిక్కిలి అవసరము. ఎట్లనగా! రోగికెంత మంచిమందిచ్చినను గేదెపెరుగు, ఆవ, బచ్చలి, దివాస్వాపము నిషిద్ధ మెట్లు వర్జములో అటువలెనే యోగికిన్నీ యివిలేనిదీ యోగవైభవమేమియు గానరాదుకాని వీని తోను సాధకమొనరించు మహానుభావునికి యోగబలము దినదినప్రవ ర్ధమానమై కనబడకమానదు. తరువాత (యదృశ్యంతన్నశ్యం) అన్న మాట మరువకుండు స్థితి కేవల పుణ్యాపరిపాకముచేతగాని లభించ నేరదు. యిందు మరియొక విశేషముగలదు. ఏమన ప్రాణవా య్వారాధనయైనపిమ్మట, దృష్టెనష్టమతిః అనిచెప్పితి ఆమాటలకర్థ మేమన! ప్రాణవాయువున నారాధించువారలకు అణిమాద్యష్టైశ్వర్య సిద్ధి బహుసులభమగును. అట్టిదానితో రమించుచు నుండక ముం దునకు బ్రయత్నింపవలెనుగాని యీయవాంతరఫలములే యుత్కృష్ట మైనవని యూహించి గారడీచేయుచు గాలము గడపకూడదు. అన్ని టిలోను తాను తెలుసుకొనినదానిని తాను ముందాచరించుట బహు

కష్టము. దీనిని నెవరికి బోధించిన నేమిబాధయున్నది! సమస్తమతముల వారలు దీనిని తెలుసుకొని అభ్యాసకులై Mesmerism, Hypnotism మొదలైన గారిడీచే జీవించు పాశ్చాత్యులను మనమెరుగుదుము. గనుక సర్వజనోపయోగమై యలరారునది మన ఆర్యమతమె. క్రైస్తవులు మొదలగువారివలె మనమతము ఇతరమతస్థులను వారి వారి మతములను విడనాడి తమమతములోనికి రమ్మనమని యెన్నడును బోధించదు. వారివారిమతములో నుండియే వారువారు ముక్తులు కావచ్చునుగాని దీనికేమాత్రమును సందేహము లేదు. ఈనామతము బ్రాహ్మణులను యజ్ఞోపవీతము తీసివేయమని చెప్పదు. శూద్రులను యజ్ఞోపవీత ధారణ చేయమనియు జెప్పదు. కాని అందరు సమసుల స్థలగుటకు సాధనములను బహుస్పష్టముగ జెప్పగలదు. ఇందుకు నిదర్శనము, దక్షిణదేశమందు పుట్టి మాలవాడై ధన్యుడైన 'సందనుడును, మహమ్మదీయులలో కబీరును, మొదలగువారలనేకులు గలరు.

ఏతస్మాదిహజీవజా శ్శివమయా స్సృష్టా లతాభ్య స్సృతాః
తేషాంచాపి నరోత్తమ శ్శివతమ స్తస్మిన్ప్రధానం రజః
తజ్జిత్వాపిచ సాత్వికేన తపసా సత్వాధికస్సన్క్రమా
ద్బ్రహ్మానందరసైకపూర్ణజలధి స్స్యా న్నిస్తరంగః ప్రభుః॥46

సృష్టియందంతటను జీవజములు హెచ్చు వానిలో నరుడధికుడు. పుంలింగగ్రహణముచేయుటచే మగవారలింకను నధికమైన వారలనియుఁ జెప్పఁబడినది. నరునియందు రజోధిక్యము కాన్పించుచున్నది. పాషాణాదులు, తామసదోషదూషితములు. దానంజేసి ప్రాజ్ఞుడైనమానవుడు తనయందలి రజోగుణములను సాత్వికమైన తపస్సుచే నిర్మూలించి సాత్విక ప్రధానుడై బ్రహ్మానంద సముద్రుడై నిస్తరంగాంతరంగుడై, సమస్త చరాచర ప్రపంచమునకును ప్రభువై యుండనోపు.

ఇంత సుఖబోధకముగ శ్రుతులన్నియు ఘోషించుచుండ ద్వైతులమని కొందరును, విశిష్టాద్వైతులమని మరి కొందరును కలహించుటకు కారణమేమో నాకుఁదోపకున్నది. కాని ద్వైతమనునది ఉపాసకుల కుపాసనాకాలమందు చిత్తమేకాయత్తమై నిలుపుటకు సాధనమై ఉపచరించుచున్నది. ఉపాసనలన్నియు ద్వైతములు కావా! అభ్యాసదార్ఢ్యము కలిగిన పైని విశిష్టాద్వైతియగును. అనగా జీవన్ముక్తుడగును. అనగా తానుచేయు ఉపాసనలన్నియు ప్రణవమై నిలచిపోవును. అట్టి స్థితి నిలబడిపోయి నిర్వికల్పక సమాధినిచేరి ప్రణవముకూడ నశించి అద్వైత బ్రహ్మసాక్షాత్కారము కలిగి విదేహముక్తుడగును. ఇవియన్నియు అద్వైత మతములోనివేగాని ఇతరములు కావు. అట్టి స్థితిలో మేము విరుద్ధ మతస్థులమని ఇతరులను నిందింపబూనిన వారికింకను దానియథార్థము తెలియలేదని చింతించవలయునేగాని బుద్ధిమంతులెవరును కలహింపగూడదు. ఇంకను ఇతరమైన యవనులు మొదలగువారలును ఇట్టివారలేగాని యెవరిని యెవరునూ కూడ నిందించకూడదనియె నాసిద్ధాంతము. వారివారి కులోచిత మర్యాదలలో దగిలి యోగ్యతగా మెలగు క్రైస్తవులందరును నాకు పూజ్యులే.

కర్మలయొక్క ఆవశ్యకత ఎంతవరకనగా!

యావజ్ఞ్ఞానఘనో నశించతి జలం తాపత్రయా గ్నౌభృశం
యావత్తాని చరంతి తాన్స్వవిషయాన్యా వన్మనోధావతి 47
యావన్నాస్తముపైత్యహం జలనిధౌ బ్రహ్మె మృతేశాశ్వతే
తావత్కర్మచరేత్సదా త్రికరణై ర్నాన్యోస్తి పంథాస్మృతః॥

ఇట్టి సాధకమెంతకాలము చేయవలయుననిన!
దానికుత్తరవును జెప్పుచున్నాను. ఆధ్యాత్మిక ఆధిభౌతిక ఆధిదైవికములనెడి తాపత్రయమందును జ్ఞానమేఘము, తన యమృత

వర్షముచే చల్లార్పలేదో యెంతవర కింద్రియములు విషయములను గూర్చి పరుగులిడుచుండునో యెంతవరకు మనస్సు దయించుచుండు నో యెంతవరకు నేసనుబుద్ధి శాశ్వత బ్రహ్మసముద్రమందు మునిఁగి పోదో అంతవరకుఁ ద్రికరణములచేతను కర్మలు చేసెయే తీర వలెను. ఇంతకన్న వేఱుదారిలేదు.

అయితే యితరమార్గములన్నియు 'నరితనాముత్తమంప్రతం' అని చెప్పినట్లు ఏదానికదియె యుత్కృష్టమని చెప్పియున్నారు. దాని తత్వమేమన! ఈకల్పించబడిన మంత్రశాస్త్రము, యోగశాస్త్రము, కర్మకాండయు, అద్వైతబ్రహ్మ సాక్షాత్కారమునకు సాధనములని తోచకమానదు. యెట్లనిన సంగీత పాటకునికి పక్కవాద్యములన్నియు ఎట్లు హెచ్చరికజేయునో అటువలెనే ఈకర్మకలాపమంతయు అభ్యాసకునికి ఆవశ్యకమేగాని ఇందులో నిరర్థకమైన దేదియునులేదు. అట్టిసాధకబలముగల మహానుభావుడు "పుంఖానుపుంఖవిషయేక్షణ తత్పరోపి బ్రహ్మావలోకనధియం నజహాతియోగీ, సంగీతభావలయ వాద్యవశం గతోపి మౌళిస్థకుంభ పరిరక్షణధీర్నటీవ॥ అనినట్లు దార పుత్రాదుల తో క్రీడించుచున్నను కాకాక్షిన్యాయముగ తిర్గి వెంటనే వృత్తులను మరలించుకొనుచుండును. దీనికి మరియొకయుదాహరణ ముకూడ కలదు. యేమన! జ్ఞానులు వారివారి విలాసానుసారముగ చరించుచుందురు "కృష్ణోయోగీ శుకస్త్యాగీ జనకోరాజకర్మకృత్ వశిష్ఠఃకర్మకర్తాచ కర్కటీషిశితాశనః సర్వేషాంజ్ఞానామేకంతుతత్త్వక్ర ర్మపృథక్ పృథక్" అని శిష్టసాంప్రదాయము కలదు గాని పెద్దలిట్లేల యాచరించిరనగూడదు.

ప్రిత్యక్షా త్ఖలువస్తునిశ్చయమతిః కర్మాణినాపేక్షతే
కార్యం నశ్వరమేవకర్మజనితం బ్రహ్మైవరోక్షంస్థిరం
కర్మధ్వస్తముదేతి సత్త్వమఖిలం నాన్యం సముజ్జృంభతే
శక్తేః పైత్యవినాశినీ భువియాథా కృష్ణాభ్రకే పార్థివే॥ 48

“ యథావస్తుయథాజ్ఞానం ప్రమాణేనవిజాయతే నాపేక్షతే చయత్కించత్కర్మవాయుక్తకౌశలం ” అని శంకరభగవానులుచెప్పినట్లు వస్తుజ్ఞానము, వస్తుసాక్షాత్కారమువలననే కలుగుచున్నది. కర్మజనితమైన కార్యములన్నియు నశించునవియేకాని బ్రహ్మమాత్రము అపరోక్షమును స్థిరమునయియున్నది. అదియెట్లు లభింపగలదనగా! కర్మలవలననే ఆయావస్తువులయందు గల సత్వమంతయు పైకుబుకును. ఎట్లన గేవలమృత్తికావిశేషమైన కాకిబంగారము శతపుటపాకమయినచో పైత్యనాశనముచేయు దివ్యౌషధముక్రిందమారుటలేదా! దీనినే కృష్ణాభ్రకమని వాడుదురు.

స్వాంతస్థాం జగదాత్మికాం ద్విజవరాః కైశ్చిన్మకారాదిభిః
కామాంధాభవలంపటా అపిధినా త్వామర్చయంత్యన్వహం
తేనూనం శ్రుతిసమ్మతం తవమతం కుర్వంతి నిందాస్పదం
జాయంతేబహుపాపయోనిషు పునస్తైరద్యమానాః పునః 40

తనయందుండు నిజశక్తినారాధించుటకై వామాచారపరులైన కొంతమంది ఆభాగము సమగ్రముగ తెలుసుకొనజాలక ఆభాగమందు జెప్పబడిన మకారపంచకములో వారికిష్టమయినవాటిని మాత్రమే గ్రహించి తమకహితమైనవాటిని వదిలి ఇచ్చవచ్చినట్లాచరించి వేదవిహితమయిన ఈతంత్రమును నిందపాలు జేయుచున్నారు. అందులకే వారాయాదుష్కృతముల ఫలమనుభవించుచు పుట్టుచు జచ్చుచున్నారు. శ్రుతిః॥ “ అద్యమానాః స్వకర్మభిః” అనిఅరుణమందుగలదు. మంత్రశాస్త్రములో ఈవామాచారపద్ధతియు, దానిలోనిదూతీయాగమును బహుచిత్రమయినవి. ఇది మనుష్యమాత్రునకు సాధ్యముకాదుగనుక దీనినివదలి కౌళమార్గమందు ప్రవేశించితిని. వామాచారమయోగ్యమని నాఅభిప్రాయముకాదు.

సత్యం వస్తునదృశ్యతే నయనయో స్సింధ్వభ్రిసంధేర్బహి
ర్యాతానారివ బాంధవా శ్చవితథా నాకాయధా సన్ముఖాః
వ్యత్యస్తీకరణే కిమంబ! కుతుకం జ్యేష్టాసి మాయాత్మికే! 50
మాంమామోహాయమోహాయాద్యలలితేసందర్శయాత్మేశ్వరం

వాస్తవముగా గండ్లయెదుటఁగనుపడుచుండు పడవ ప్రయాణ
మై కొంతదూరము పోవుసరికి, భూమ్యాంతరేఖHorison దాటిపోయి
న కనపడక పోవును. భూగోళశాస్త్రజ్ఞులు ఈ యుదాహరణమునే
తీసుకొని భూమిగుండ్రముగ నున్నదనుటకుప పత్తిని గల్పించుకొను
చుండిరి. మరియు, క్రొత్తక్రొత్త పడవలా భూమ్యంతరేఖ దాటి
లోపలకువచ్చి నిశ్చయముగ కండ్ల కగుపడుచున్నవి, అటులనే నిన్న
లేని బాంధవులు నేడు వాస్తవముగ గండ్లకగుపడుచున్నారు. ఈభూ
మ్యంతరేఖవలె వున్న వస్తువుల నెంతమాత్రము గనఁబడకుండ చేయు
ట లేనివానిఁగనబఱచి అల్లరిపెట్టుచు తలక్రిందులు చేయుటలో
నకేమి ఉత్సాహమమ్మా! తల్లీ ? నీవున్నా బ్రహ్మగారితోపాటు
పెద్దదానవే గనుక నన్నీలాగున మోసపుచ్చి చికాకుపెట్టక, నాజీవే
శ్వర సందర్శనము కావింపుము. శంకరులు "మడస్మాకమ
నాదయః" అన్నట్లు మాయయు బ్రహ్మతోబుట్టినదేకాని క్రొత్త
గవచ్చినదికాదు. అట్టి బ్రహ్మతోపాటుపుట్టి బ్రహ్మనుకూడ తన
ఇచ్చవచ్చినట్లు త్రిప్పుచున్నదే? అట్టిమాయ నతిక్రమించుట సుఖసా
ధ్యమా? సాక్షాత్తు తాను బ్రహ్మయైనగాని, మాయ నతిక్రమిం
పగలుగునా? బహుకష్టము.

సౌభాగ్యంతవవిస్మృతం చిరతరం స్తుత్వర్థమేతచ్ఛివె!
గాఢంతం పరిరభ్య తిష్ఠసి కథంసందర్శయాత్మేశ్వరం
యాచేనాహమయె: నకించిదపితం సంప్రాప్తకామోస్మ్యహాం
దాతానైవ నతస్యచాస్తికిమపి స్థాణు స్తథా నిర్గుణః 51

ఓహో! నీసౌభాగ్యమేమని చెప్పుదు! లోకమందు చిరకాలమునుండి వ్యాపకమైయున్నది. సరియె. అయితే యింతదృఢముగ నీ భర్తను కౌగలించుకొని కూర్చుంటివిదియేమి చిత్రము! ఒక్కసారి యాయనను నాకు గనబఱచుము. కనబఱచిన మాత్రిన నాయనను నేనేమియుఁ గోరను. ఏలనన! నేను సమస్తములైన కోరికలను తీరిన వాడను. నేనేమైన కోరిన నాయన యేమియు యిచ్చువాడు కాడు. ఆయన దేదియునులేదు. కేవలస్థాణువు,నిర్గుణుడునైయున్నాడు. గనుక నేనేమైనగోరినను లాభములేదుగావున నొక్కసారి యాయనను నాకగుపరచుము.

తద్విష్ణోర్హృదయం త్వదీయమభవ ద్దేహం పురాచంచలె!
దేహార్ధేనచ తావకేన ఘటితం పశ్చాచ్ఛివస్యైవహి
కించైతత్సకలం తిరోహితమభూ ద్బ్రహ్మణి తద్బ్రహ్మణ 52
స్సూక్ష్మందేహి మమావకాశ మధునాపశ్యామి జీవేశ్వరం.

ఏమి యీఅన్యాయము! పూర్వము విష్ణుమూర్తియొక్క ధర్మపత్నివై ఆయన హృదయము నాక్రమించితివి. తరువాత శివునియొక్క యర్ధాంగము నాక్రమించితివి. ఇప్పుడు బ్రహ్మను సర్వమును మ్రింగివైచితివి. నాకించుకంత యవకాశమీయరాదా! ఆయన నొకసారి చూడగోరుచున్నాను. యేమి నీకీ యుద్రేకము క్రమక్రమముగ హెచ్చుయినట్లు కనబడుచున్నదే !.

ధావత్యంబపరాంగ్ముఖాన్యణుమాయైన్న శ్వేంద్రియాణ్యాశుగైః
ప్రత్యాహారవిధౌ నచాస్మికుశలో ధ్యానం కథం? ధారణా
ప్రత్యావర్తయ కాతరోస్మి సకలాం జానామితె చాతురీం
త్వంవై చిత్రవిచిత్రనాటకనటీ త్వంవై జగన్మోహినీ॥ 53

శ్రుతిః, పరాంచిఖాని వ్యతృణత్స్వయంభూః- అను రీతిని నా యింద్రియములన్నియు ప్రపంచముఖమై పరుగులిడుచున్నవి. వానిని

పరిత్యాహారముచేయుటలో నేను సమర్థుడను కాజాలకున్నాను. పరిత్యాహారమేలేనివానికి ధ్యానమెట్లు ? ధారణయెట్లు ? కావున జాల బయము నొందుచున్నాను. నీవు వానినిమరలించి యంతర్ముఖమగునట్లు చేయుము. నీచాతుర్యమంతయు నాకు సమగ్రముగఁ దెలియును. జగన్నాటక నటనమందు నటివై నీవు నడిపించుటలేదా! నీవేకాదా జగత్తునంతటిని మోహపుచ్చుచున్నదానవు.

> త్రింశద్వత్సరశిక్షితాన్యపి కథం! సర్వేంద్రియాణ్యుత్సుకా54
> ధ్యానోన్ముక్త మహోరగా ఇవశివె! శబ్దాహతాః పక్షిణః
> ధావత్యేవహి పంచవింశతిగణం శాంతోస్మి నోమేసఖా
> పరిహార్యాస్మ్యంబ! నిధేహితానికుశలం త్వత్పాదుకాపంజరే॥

ముప్పది వత్సరములనుండి నాయింద్రియములను విషయాదులనుండిమరలమని శిక్షించుచుంటిని. అప్పటికిని ధ్యానములోనుండి వదలిపెట్టిన వెంటనే, కరతాళధ్వనిచే నెగరిపోయెడి పక్షులవలెనే విషయములను గూర్చి పరుగులిడుచున్నవి, ఇవి అన్నియు 25 గుంపుగజేరి నన్నల్లరి పెట్టుచున్నవి. నేనొంటిగానుంటిని. నాకితరులెవరున్ను సాయముచేయకున్నారు. కాని వానినన్నిటిని నీపాదుకాపంజరమందునిచి నన్నల్లరిపెట్టకుండ చేయుమమ్మా! అట్లు చేసితివేని నాకిక నసాధ్యమేమున్నది! స్వస్వరూపాను సంధానముచేసికొనుచు నిర్వికల్పకసమాధినిజేరి శాశ్వత సుఖము నొందగలను. కనుక దానికంతకును నీవే సాధనభూతురాలవు తల్లీ!

> మాలాం త్వల్లలితాంగకై ర్విరచితాంస్వీకృత్యత్రింశత్సమా
> శుద్ధాపంచదశీ మయైవజపితా కోట్యర్థముత్కంఠయా
> తృప్తిర్నాస్తి పథాకుశేన లలితే! త్వంబ్రహ్మణ శ్శక్తిదా
> శక్తింమే సమయేచ దేహిభువనం నోచేదశక్తంభవేత్॥ 55

ఇచట నాడుపాసనాపద్ధతి నంతయు వెల్లడించి నాకుంగల యాసక్తి నింక నాపరదేవతా సమక్షమందు వెల్లడించుచున్నాను. ఇంతవరకు, లోకములో నందరును స్వీకరించిన పద్ధతినంతటిని విడచి రుద్రాక్షమాలలు మొదలయిన మాలికలను, అక్షరమాలికనుగూడ విడిచి నీదివ్యాంగములమాలికనే సర్వోత్కృష్టమైనదిగ స్వీకరించి నామనస్సునకెట్టి ప్రయాసము కలిగినప్పటికి దానినెల్ల బహుశ్రమతో సహించుకొని ముప్పది సంవత్సరములనుండి నీదివ్యమంత్రమున అర్థవత్తుగ దెలిసికొని అత్యాదరముతో నేటికి 65 లక్షలు తపమొనరించితిని ఈకుళపథముతో నాకు దృప్తి కాలేదు. సమయాచారపద్ధతికె దగినశక్తి చాలకున్నది. కనుక నాకట్టిశక్తి నిమ్ము. అట్లనెదవేమనిన! నీవు బ్రహ్మకుగూడ శక్తి నిచ్చుదానవుకావా? అట్లు చేయనియెడల లోకమంతయు శక్తిశూన్యమైపోగలదు, శాస్త్రములన్నియు నబద్ధములై పోవును.

ఇందాపరదేవతయొక్క అంగములను మాలనుతీసుకొని జపమొనర్చితినని యంటిని. అందలిప్రశస్తిని జెప్పుచున్నాను.

కష్టంనైవ కరాంగులీషుగణనం రుద్రాక్షమాలాసు వా
కష్టం స్యాఽక్షరమాలికాసు ఘననం సృష్ట్యాదికైస్తైః క్రమైః
నోచేచ్చిత్రవిహారమూర్తివిలసద్దివ్యాంగమాలాసు వా 56
హస్తాభ్యాం గమనం యథానసుకరం తీవ్రప్రయత్నాద్వినా

లోకములో జపముచేయుటకు విధానములనేకములు కలవు. వానిలోతమతమ చేతివ్రేళ్ళపై లెక్కించుటయు రుద్రాక్షమాల, తులసిమాల, స్ఫటికపుపూసలమాల మొదలైన మాలికలనుదీసికొని జపించుటయు కష్టముకాదు. తనయందుగల షట్చక్రములయందును ప్రకాశించెడు నక్షరమాలతో జపించుట కష్టము, వానిలో సృష్టిక్రమమనియు స్థితిక్రమమనియు సంహార క్రమమనియు మూడు

విధములు సృష్టిక్రమమనగా! అంనమః, ఆంనమః, ఇంనమః,—ఈం నమః,— అని అకారాది క్షకారాంతము 50 వర్ణములనున్నూ ఉచ్చరించుచూ వెళ్ళి మరల అకారాది క్షకారాంత ముచ్చరించుచు గణనచేయుట సృష్టిక్రమము ! స్థితిక్రమమనగా! అకారాది క్షకారాంతము ఉచ్చరించి మరల క్షకారాది అకారాంత ముచ్చరించుట. సంహారక్రమమనగా! 6 చక్రములయందునుగల అక్షరములు ననులోమ విలోమముగను నుచ్చరించుట. ఇట్లుకాదేని తనచిత్త విహార మూర్తియగు దైవముయొక్క దివ్యాంగములయందు సంఖ్యానియమము చేసికొని లెక్కించుట. రెండుకాళ్లనున్నూ బైకెత్తి చేతులతో నడచుటవంటిది. ఇదిచాల దుస్తరము, దీనికై మానవులందరును విశేషానందముతో బాటుపడినగాని లభించనేరదు. రుద్రాక్షలతావళము పుచ్చుకొని జపించునంతకాలము నామనస్సు ధావనము చేయుట మానలేదు. తరువాత నీనిధానము స్ఫురించఁగా దీనితోనభ్యసించుచుంటిని, దీనివలనఁజాల సొగసుదనములు కానబడుచున్నవి. అభ్యాసనులు కానివారలకెంత చెప్పినను ఉపయోగములేదని యింతటితో విరమించెదను.

ధర్మోపార్జిత హేమరత్నఘటిత ప్రాసాదమధ్యేవస
న్యావజ్జన్మ సుఖంనయామి దివసా న్త్వన్మంత్రదీక్షాపరః
జిహ్వోపస్థకపాటకౌ తుళిధిలౌ ద్వే తత్రసంస్థాపితౌ
ద్వారం శత్రుసమావృతంచలలితే! శాంతిః కథంశాంభవి॥ 7

ధర్మోవిశ్వస్య జగతః ప్రతిష్ఠా—ధర్మేసర్వం ప్రతిష్ఠితం అను శ్రుత్యుక్తరీతిని ప్రోచితధర్మమందు సమస్తమున్నూ గలదు గనుక, అట్టిధర్మముచే సంపాదింపఁబడిన బంగారు మేడయందాసీనుడనై నా కుఁదటస్థింపబోయెడు జన్మల న్నిటియందును నీమంత్రదీక్షచేయువాడనై సుఖముగ దివసంబులు గడపగలవాఁడనగుదును. కానిదానికి

బహుశిథిలమైన జిహ్వోపస్థలనెడి రెండుగుమ్మములయందును రెండు తలుపులు కలవు. ద్వారము శతృసమావృతమై యున్నది. అట్టితఱి నాకేమి నిలకడ కలుగఁగలదు! పృథివ్యాం యాని భూతాని జిహ్వోపస్థనిమిత్తకం అని ఉత్తరగీతావాక్యము. ఇంద్రియ సంఘాత మంతటిలోను జిహ్వోపస్థలు రెండేమిక్కిలి యనర్థదాయకములైనవి. గనుక వీనినే విశేషించిచెప్పినారు. ఇతరమైన జ్ఞానేంద్రియములవలన పాతకమేమున్నది! అవి విషయములను తెలిసికొనును. అనగా శ్రోత్రము, శబ్దశ్రవణము, చేయును. దీనిలోపాతకమేమున్నది! త్వక్, ఇది చల్లదనము వేడిమి, మొదలగు వానిని తెలుసుకొనును. చక్షుః, ఇది రూపమును తెలుసుకొనును. అంతటిరూపజ్ఞానము కలిగినంతట నా మానవుడు వికృతిని పొందకపోయినప్పుడు పాతకమేమున్నది? ఇగయె దశవిధమన్మథావస్థలకును కారణము. దృఙ్మనస్సంగసంకల్పః జిహ్వా, ఇదియే యితరమైన ఇంద్రియములనన్నిటిని బోషించి అల్లరిబుట్టించుచున్నది. ఘ్రాణము వాసనలను దెలిసికొనును. ఇక కర్మేంద్రియముల నాలోచించి నూతము వాక్, మాట్లాడును. అయితే అన్యదూషణ పాతకమె కాని ఉపస్థేంద్రియపాతకమంత యనర్థదాయకముకాదు. పాణి, పాద, పాయ్వింద్రియములు, అంత ఘోరపాతకములను చేయగలవికావు. ఉపస్థేంద్రియమే తనకుఁగూడి రానియనర్థసంపాదనచేయుచున్నది. జిహ్వేంద్రియముకన్నను పాతకహేతువగుచున్నది. కనుక బుద్ధిమంతులగువారికింతకంటె విశదీకరించవలసిన జరుగురులేదని యింతటితో విరమించితి. ఇందలి పర్యవసానమేమన! ఉపస్థేంద్రియ చాపల్యమువంటిదే, జిహ్వేంద్రియ చాపల్యమును కనుక ఈరెంటిని నిరోధించుటావశ్యకము.

రుద్రా మాం బహురోదయంతి సతతం త్వంచాసి రుద్రప్రియా
మాం మాఖేదయ ఖేదయేతి సతతం ప్రభ్రాహి తత్సన్నిధౌ
గాథాప్యస్తి పురాతనీచ భువనే సర్వార్థదే త్వంబికా
నాస్తాకేంద్రపదే మమాస్తి భవతా మేకం వచస్త్వద్వినా॥ 58

నమకభాష్యమందు రుద్రులు 11 గురని చెప్పఁబడినది. తద్విభాగమెట్లనగా! జ్ఞానేంద్రియములు 5 ను కర్మేంద్రియములు 5 నుమనస్సొకటి పదకొండగుచున్నవి. ఇవియె రుద్రులని పిలువంబడుచున్నవి. రోదయంతీతి, రుద్రాః అనగా నేడ్పించునవి గనుక రుద్రులని వీనికిఁ బేరు. కనుక నివినన్ను మిక్కిలి యేడ్పించుచున్నవి. నీవు రుద్రుని భార్యవుగాన ఆయన సన్నిధానమునకు నిత్యము వెళ్ళెదవు గనుక నన్నింతగా నేడ్పించవలదని సిఫార్సు చేయవలెనని వేడుచున్నాను, అంతేగాని నాకింద్రినిపదవి నీయవలయునని కోరుటలేదు. మఱేకోరికలును లేవు. నీవు వాక్సహాయముజేసిన చాలును.

> ఆనందాశ్రుపరిప్లుతాక్షియుగళ స్సానందరోమోద్గమో
> బ్రహ్మానందరసానుభూతపరవా న్విస్మారితక్ష్మాతలః
> క్షేత్రిజ్ఞం తమసఃపరం విరజసం మిత్రిం చసంప్రాప్యహా
> ధ్యాయేహందిననాథకాంతిమధురా మానందసందోహినీం॥ 59

ఆనందాశ్రుపూర్ణలోచనుండనై ఆఆనందముచేగల్గిన గగుర్పాటు కలవాఁడనై బ్రహ్మానంద రసావేశముచే మరచిన ప్రపంచముకలవాడనై సత్వస్వరూపుడగు క్షేత్రిజ్ఞుని బొందినవాడనై సూర్యునికాంతివంటి కాంతిగలిగి యానందరసప్రాప్తినొందించుచున్న యా పరదేవతను ధ్యానించుచున్నాను. సమాధికి పూర్వావస్థ ఇట్టిది. ఈ స్థితి, యిరుప్రక్కల సమానబరువుగల త్రాసువలెనుండును, అక్కడ అభ్యాసకులు విసుకుజెందక తీవ్రముగ నభ్యసించిరేని సమాప్యవస్థ బహుసన్నిహితమైయుండును సూర్యుని కభిముఖమైన వక Lence భూతద్దము తనయందుప్రతిబింబించిన సూర్యకాంతిచే ఇతరపదార్థములనెట్లు కాల్చగలదో అటులనే జ్ఞానసూర్యునకభిముఖమైన అంతఃకరణము బుద్ధ్యుదప్రాయమైన లోకమును కాల్చునన్న సందేహమేమున్నది. ! ధ్యానమందిట్టి యద్భుతశక్తి కలదు. గనుక సిది సర్వోత్కృష్టమైనది.

అభ్యాసైః పరిగృహ్యమూలకుహరా త్తాభీమశక్తిం శనై
ర్నీత్వామూర్ధ్ని నిధాయసంయమవశాదాప్నోతిసిద్ధింక్రమాత్
తస్మాద్యోగవిశారద శ్శివమయం పారింభజత్యాదరా
త్ప్రత్యగ్రూపచిదాత్మనఃపరమితి స్వేచ్ఛాకృతింమంత్రవిత్ ॥60

నిత్యాభ్యాసపాటవము కలిగినయోగి మూలాధారశక్తిని సహ
సారమందుచేర్చి అణిమాద్యష్టసిద్ధులను బడయుచున్నాడు. అందు
వలన ప్రాణమేసర్వోత్కృష్టమైనదని అనుచున్నాడు ప్రత్యగ్రూపమై
న చిదాత్మకంటె వేరైనదని ఉపాసకుడు తన దైవమునునమ్మి సేవిం
చుచున్నాడు యోఽన్యాందేవతాముపాస్తె అన్యోసావన్యోహమస్మీతి
నసవేద యథాపశురేవసః—అట్టివాడు పశుతుల్యుడని శ్రుతి చెప్పు
చున్నది. ఉపాస్యోపాసకభేదమిక్కడ అభ్యాసదార్ఢ్యముచేమానవు తె
రుంగుదురు. ఈసంగతులన్నియు అభ్యాసకుని ఇష్టానుసారము సేవిం
చవచ్చును. కాని ఏమియుచేయక వ్యర్థాలాపములు చేయుచు కాల
ము గడపకూడదు.

అంగుష్టాకృతిమేత్య యస్తుదహరె శేతే యథా స్వీయయా
శక్త్యాచాపి విమోహితస్తదితితం చైతన్యమాత్మాభిదం
నిత్యం బుద్ధ మఖండ మద్భుతరసం సర్వేశ్వరంజ్ఞానినో 61
బ్రహ్మేత్యాహు రహంనమామి సకలాధారేతి తామీశ్వరీం

యేఆత్మతనస్వీయశక్తిచేగూడి అంగుష్టరూపమును దాల్చి
(శ్రుతి॥ అంగుష్టమాత్రః పురుషః—నిత్య శుద్ధ బుద్ధ ముక్తస్వభావమై
చేతనరూపమై రాజిల్లుచున్నదో దానిని జ్ఞానులు బ్రహ్మమనుచు
న్నారు. దానినేనేను సర్వాధారశక్తియనుచున్నాను. All pervading
universal energy మంత్రశాస్త్రమునకును జ్ఞానశాస్త్రమునకును
సంబంధమిక్కడేయున్నది. 'తపసాబ్రహ్మవిజిజ్ఞాసస్వ' అని అన్నారు
గాన తపస్సుచేతనే బ్రహ్మను తెలుసుకోనగును

## ఇటుపైని బ్రహ్మలక్షణములు చెప్పబడుచున్నవి

సత్యజ్ఞానసుఖాత్మకం హి భువనే బ్రహ్మత్రిధాభాసతే
సత్యేనైవశిలాదిషు స్ఫురతివై ద్వాభ్యాం చధీవృత్తిషు
శాంతేష్వేవ తపోధనేషు నియతం త్వేతత్త్రయం దృశ్యతే
సత్యంతజ్జడమేవ చేతతి సదా మాయా జగత్కారిణీ॥ 62

"సత్యంజ్ఞానమనంతంబ్రహ్మ" అను శ్రుత్యుక్తరీతిని బ్రహ్మ మూడువిధములుగ భాసించుచున్నది. శిలాదులయందు సత్యరూపుడై యున్నాడు – విద్యారణ్యుల పంచదశయందలి 15 వ దీపమందు — మృచ్ఛిలాదిషు సత్త్వైవవ్యజ్యతే నేతరద్వయం సత్తా చితిర్ద్వయంవ్యక్తం ధీవృత్త్యోర్ఘోరమూఢయోః శాంతవృత్తౌత్రయం వ్యక్తంమిశ్రం బ్రహ్మేద్ధమీరితం అని చెప్పియున్నారు ఆప్రకారముగ 3 లక్షణములును సర్వత్ర కనబడుటలేదు — ఘోరమూఢ వృత్తులుగల అస్మదాదులయందు సత్యజ్ఞానలక్షణములు రెండును భాసించుచున్నవి. శాంతవృత్తిగల తపోధనులయందు ఆనంద లక్షణము కూడ —నొకానొకప్పుడు భాసించుచున్నది. విద్యారణ్యః 15-13 నఘోరాసునమూఢాసు శాంతానుభవఈక్షతే శాంతాస్వపిక్వచిత్కశ్చిత్సుఖానుభవఈక్ష్యతాం, దీనివలన—త్రికాలాబాధ్యమైనది సత్యత్వముతప్ప మరియొకటి కాజాలదు. గనుక సత్యమైనదెన్నడును జడమువలె సాక్షీభావమును బొందేయుండును కాని వికృతినిపొందునది కాదు. గనుక కేవలనిర్గుణబ్రహ్మ జడమె కాని చేతనముకాదు.

శుక్రంనాస్తిహి చేతనం తదపరం ప్రేతశ్చనో చేతనం
కించత్కాలమిమాతుచేతనదశా దృశ్యాన సర్వేష్వపి
ఆనందోపికదాచిదేవ మునిహృద్జ్ఞేయోనసార్వత్రికః
సత్యం తజ్జడమేవ చేతతి సదా మాయా జగత్కారిణీ॥ 63

పురుషశరీరమందుత్పన్నమైన శుక్రము జడమె, పేత్రమును జడమె — ఈప్రాణములు శరీరమందు గదలుచున్నంతవరకె—యీ చేతనధర్మము, ఇట్టివారినిగురించియే, వ్యాసమహర్షి , హృద్యపేక్ష యామనుష్యాధికారత్వాత్ = అనుసూత్రమందు మనుష్యులకొరకె యీశాస్త్రములనుపదేశించుచుంటినని వక్కాణించియున్నారు. ఆశాస్త్రమందు బ్రహ్మప్రస్రితులయొక్క విమర్శనముతప్ప మరేమియు లేదు. నేనువ్యాసమహర్షికి వ్యతిరేకము జెప్పితినను దురభిప్రాయమును బుద్ధిమంతులెవరును బొందఁగూడదు. యిటులనే బ్రహ్మయొక్క ఆనందవైభవమును మహాతపస్సంపన్నులైన మునీశ్వరులకేగాని యితరత్రస్ఫుటమగుటలేదు. కనుక శ్రుతియందు జెప్పఁబడిన యీమూడులక్షణములు నేకకాలమందు బ్రహ్మకు గానవచ్చుటలేదు. వక కాలమందొకటి మరివక-చోట మరివకటిన్ని కనుపించుచున్నది. గనుక బ్రహ్మజడమని నేనుజేసిన సిద్ధాంతమునకు కొంత సమాధానము చెప్పవలసిన పూచీనాయందున్నది. గనుక కొలదిగ విస్తరించుచున్నాను. వ్యాసులవారును కపిలమహర్షియొక్క మతమునుఖండించిరనగా వారిపైని వీరికి ద్వేషభావమా!యనిన అట్లుకాదు. వారప్పుడువేయుచున్న అద్వైతపథమునకు కపిలుని మతము నిరీశ్వర వాదమగుటచే వారిని నిరానచేసినారు. ఇదియునుంగాక పతంజలినికూడ ధిక్కరించినారు. వీరు ఈశ్వరుడని-ఇంకొకరిని దెచ్చిపెట్టినారు. అందువలనవీరి ఉభయులను తీసివేసినారు. కాని వీరిని నిందించడపు తలంపుతో ఇట్లనినారని యనగూడదు. అటులనేనేనును జగత్తుయందు బ్రహ్మయొక్క స్వరూపమెట్లున్నదన! దానిని విమర్శించుటలో ప్రకృతిని స్వాధీనముచేసుకొనిన బ్రహ్మము, జడముగాని చేతనముగాదని స్పష్టముగజెప్పితిని నాపుస్తకమందు జగద్విమర్శన, శాస్త్రవిమర్శనచేయబడినది. ఆసందర్భములో బ్రహ్మజడమేగాని చేతనమెంతమాత్రమునుగాదనిజెప్పితి. వ్యాసులు తమసూత్రములు మనుష్యులకొరకుబోధించుచు మనుష్యునియందు చేతనత్వమును పొందిన బ్రహ్మనుగురించి

అట్లుచెప్పిరిగాని వారికిని నామతమునకును ఎంతమాత్రిమును భేధ మున్నదని బుద్ధిమంతులనుకొనగూడదు. పెద్దలు వ్రాసిన మాటల కన్నిటికిని సమరసచేయుటయే నాపుస్తకముయొక్క ముఖ్యోద్దేశము గాని అన్యముకాదు. నా అభిప్రాయమును సాంతముగ విమర్శించి నన్ను మన్నించెదరని నమ్ముచున్నాను. బహ్మచేతనమనే యడల నిర్వికారత్వ సిద్ధికాచాలదు. శ్రుతులబద్ధమైపోతవి. అందులకు బ్రహ్మజడమనిన నిర్వికారుడు, నిస్సంగుడు, నిర్లెపుడు అనువిశేషముల న్నియు, సరిపోతవి. లేనియెడల అపశిద్ధాంతమైపోవును. స్వంత నిర్ణయమందు నీవిషయము, బహు స్పష్టముగ జెప్పంబడినది. అట్లు గాక, చేతనమని వప్పుకునేయెడల, Majority లో జడత్వసిద్ధియగు చున్నది. యెట్లనిన! అచేతనము జడమే, తరువాత ఆనందవైభవము కలిగినపైని, 'వృక్షఇవ' 'ఉపలఇవ' అనిస్థాణువులతో ఉపమా నము జెప్పిరిగాన, జడత్వమునకే Majority వచ్చుచున్నది. అందు లకు బ్రిహ్మ జడమేకాని చేతనముకాదు. ఈఆనందలక్షణము జడమందువా యని శంకించిన శంకించవచ్చును. అయితే జడమునకై అని అనినారుగాన, జడత్వమునకే మొగ్గుగలదని వప్పుకొనకతప్పదు. గనుక బ్రిహ్మము జడముగాని చేతనముకాచాలదు. చేతనధర్మము లన్నియ ప్రికృతివి. — బ్రిహ్మనిర్వికారుడు.

యత్రైనాం పరిముహ్య తిష్టతి సుఖం కుడ్యాదికం స్యాజ్జడం
యత్రైషా స్పురతిస్పుటం బహువిధం తచ్చేతనంకీర్త్యతే
విష్టాయామపి కీటకాది జననం విద్యుచ్ఛమేఘోదరే
సత్యంతజ్జడమేవ చేతతి సదామాయా జగత్కారిణీ॥ 64

యేయేపదార్థములందు, శక్తి తిరోహితమై, బ్రహ్మముకేవల సత్య స్వరూపుండై యుండునో, యవి, గోడలు, మేడలు, పాషాణాదులు, జడములగుచున్నవి. అనగా జ్ఞానానంద లక్షణ

ములు, తిరోహితమైనవని భావము. ఏపదార్థమందు — బ్రహ్మ అణగి మాయయొక్క విజృంభణము కాన్పించుచున్నదో అది చేతన పరిణామమును బొందుచున్నది. ఇది — పేడలో పురుగుల వలనఁ దెలియుచున్నది. ఆకాశమందుజేరిన మేఘమాలికలసంఘట్టనవలన, మెరుపులు, పిడుగులు, కూడ కలుగుచున్నవి. అది — ప్రచండవాయువులచే నన్యోన్యము విశేషముగ గ్రుద్దుకొని — ఇట్టి విపరీతముల నొకప్పుడుకనపఱచుచున్నవి. దీనివలన సర్వపదార్థముల యందును బ్రహ్మయు, ఆయనశక్తియు, నెడతెగక, కలిసియే సర్వవ్యాపకమైయున్నట్లు తోపకమానదు. అందువలన — బ్రహ్మ సత్యమనియు — మాయ జగత్కారిణియనియు దిరిగి — ఇందు దుదహరింపబడినది. విద్యారణ్యః

ఉర్వ్యామప్యుదకేషు, చాప్యుడుపతా వప్యస్తి చోష్ణద్యుతౌ వహ్నౌదిక్షువిదిక్షువాయు నభసో స్థిర్యక్ష్వతిర్యక్షుచ। అస్త్యంతర్బహిరస్తి సత్య సతివా సారేష్వసారేష్వపి।సర్వత్రాస్థిసదస్థికింబహునిగా త్వయ్యస్తి మయ్యస్థిచ॥ — ఇంకొక సంగతిగూడనున్నది. ఏమన ? అనందస్ఫూర్తిగల మహర్షులయందును మాయయొక్కవిజృంభణము వారి తపోబలముచే నణచి వేయబడినదిగాని, శక్తిని నాశనమెవరు చేయఁగలరు!

బ్రహ్మేదం నపుమాన్నచాపియువతిర్నాన్యత్కి మప్యస్థితత్
ప్రత్యక్షం నితరాం పరోక్షమపినో కించాపరోక్షంస్థిరం 65
తామాలింగ్య నిజామజాం విధిరభూత్కర్తృత్వధర్మాంచిత
స్తాభ్యాం వ్యాప్తమిదం ప్రకాశతమసా మైక్యంయథాచిత్రకం॥

ఈచెప్పబడిన బ్రహ్మ పురుషుడును కాడు, స్త్రీయునుకాదు మఱియొక తెలిసికొనదగిన పదార్థమున్నుగాదు. యెట్లులనగా ప్రత్యక్షమునుగాదు, పరోక్షమునుగాదు — ఇకనేమియనగానపరోక్షమెట్లగునో

అటులనేయున్నది. అట్లుండ దనసుజగుణము నాశ్రయించి యీసృష్టి సంతతిని జేయుచు విధి యనిపించుకొనుచున్నాడు. ఆనిజగుణ విశిష్టుడైన, బ్రహ్మతో వ్యాపకమైన ప్రపంచ మెట్లున్నదనిన — నలుపు తెలుపు — Lights & Shades తో కూడి కాగితముమీద వ్రాయబడిన, బొమ్మవలె గనబడుచున్నది. Lights&Shades తీసివేసిన యెడల, ఆ ఫొటోగ్రాఫులో మతేమున్నది! కేవలము కాగితమే మిగులును. అటులనే యీబ్రహ్మశక్తులతో జగత్తంతయు గల్పింపబడినది. అనగా బ్రహ్మలేకపోయినను యేమియులేదు. శక్తి లేకపోయిన నేమియులేదు. అయితే ఇందు ప్రకాశతమసాం — అని బహువచన గ్రహణము చేయబడినది. దాని కర్థమే మనగా, Differences of lights & shades యుండిననేగాని యొక్కమాదిరి Light న్నూ యొక్కమాదిరి Shade ను నున్నంతమాత్రాన, యే బొమ్మకున్నూ relief రాదు solidity కనపడనేరదు. అందువలన బహువచన గ్రహణమావసరము. యీవిషయము చిత్రలేఖకుల Artists తప్ప నితరులకుఁ దెలియదగినవిషయముకాదు. మాయాశబలితుడుకాని బ్రహ్మకు సృష్టించుదమన్న కోరిక ఏది ?

ఆనందాన్మానవానాం దశశతగుణితో శాశ్వతో బ్రహ్మణోద్ధః
తం త్వానందం విసృష్ట్వా క్షపయసి కిము రే! దుర్మతే! కాలమన్యైః
తుచ్ఛైస్తై రింద్రియార్థైః క్షణమపి నహి తే శర్మతద్భ్రాంతి రేవ
శ్రుత్వామద్వాక్యమస్మా ద్భజభజ సతతంచిత్కళాంశర్మ దాత్రీం॥66

బ్రహ్మానందము మనుష్యానందముకన్న, చాలరెట్లెక్కువైనదని శ్రుతి జెప్పుచున్నది. అట్టి ఆనందమునువీడి, ఓదుష్టమానసమా! నీవేల! నితరమైన తుచ్ఛపు గోరికల వెంటదగిలి కాలము గడుపుచుంటివి. అవి అన్నియు భ్రాంతికాని వేరుకాదు. గనుక నామాట విని, సమస్తమైనకోరికల నీయకలిగిన యీ పరదేవత నాశ్రయించు

మా! పరదేవతా కటాక్షము కలిగిన వెంటనే బ్రహ్మానందమేగాక, మరి వేఱేమున్నది, యస్యానో పశ్చిమం జన్మయదివాశంకరస్స్వయం। తేనైవ లభ్యతేవిద్యా శ్రీమత్పంచదశాక్షరీ॥ అని కలదు. ఇంతేగాక, శ్రీవిద్యోపాసకులకు, భుక్తియు, అంత్యమున ముక్తియు గూడ గల దని, వాడుక ప్రసిద్ధముగ నున్నది.

జీవస్యబ్రహ్మణోవా ప్రకృతిపురుషయో ర్నారమప్యంతరంతత్
బ్రహ్మైవేదం వివర్తం జగదివ సలిలా ద్భాతి తుంగోర్మిజాలం
తస్యైషాస్పందశక్తిః ప్రథిత గుణమయీచేష్టతేతేనసాకం
భేత్తుంశక్యానతస్మాత్సురభి రివసుమాదేకమేవా ద్వితీయం॥ 67

జీవునికి, బ్రహ్మకునుగాని, ‘ జీవోబ్రహ్మైవనాఽపరః’ — సాంఖ్యులు విభజించిన, ప్రకృతి పురుషులకుగాని, స్వల్పమైనను భేద ములేదు. సముద్రమునుండి తరంగములు లేచుచున్నట్లు, బ్రహ్మము నుండి జగత్తంతయు లేచుచున్నది. ఇట్లుండ, శక్తి యేమిచేయుచున్న దన — ఆబ్రహ్మముతోగూడ చరించుచున్నదిగాని, పువ్వులనుండి, పరిమళమును, లవణమునుండి ఉప్పదనమును, బెల్లమునుంచి తీపిని, వేరుచేయ సాధ్యపడనట్లు, యాశక్తిని బ్రహ్మమునుండి వేఱుచేయసా ధ్యపడదు. కావున నీబ్రహ్మశక్తులన్నవి, రెండు నొక్కటేగాని రెం డెన్నడును కాజాలవు.

విష్ణుశ్శేతే భుజంగేనహికిము వలయా స్తాన్కపర్ద్దీబిభర్తి
స్థాణోర్లింగం తథైవ స్మరహర సదనేమేఖలాచాస్యసూనోః
ధాత్రీభారం విధత్తే హరిరితి యదిదం భోగిరూపంజగత్యాం
మూలాధారస్థశక్తిః పరశివవనితా సైవసా సార్ధనారీ॥ 68

విష్ణుమూర్తి శేషశయ్యపై బవళించియున్నాడు. సాంబమూర్తి యు, పాములనే కంకణములుగ ధరించి యున్నాడు. ఏమి! యొక్క కంకణమైన నెవ్వరైన నివ్వకపోతిరా! శివాలయములలోని లింగము

లన్నియు నాగాభరణమునసే ధరించినట్లు గనబడుచున్నవి. విఘ్నే శ్వరుని, మొలతాడుగగూడ, పామునే కట్టియున్నారు. భూభార మంతయు నాదిశేషువు పైనున్నట్లే ప్రసిద్ధికలదు. ఈపాము రూప ముగనుండునది, జగత్తునందున్న దేమి! మూలాధారసామీప్య మునం దున్న కుండలినీ శక్తిగాక మఱేమున్నది! పపునశ్చరణ గాయత్రీపం చాంగమందు — సార్థత్రివళయాంస్వయంభు లింగపరివేష్టినీం| ప్రసుప్త భుజగాకారాం అని జెప్పియున్నారు. దీనినేసర్పాకృతిగవర్ణించిరి.

> కిం న్వేతత్కమలం వదంతి నిలయం విష్ణోఃప్రియాయా శ్శుభం
> కిన్వేతచ్చతురాననః కమలభూ ర్జాతో హృదంభోరుహాత్
> కింతద్విష్ణుపదం ప్రమేయరహితం హృత్కోశమధ్యస్థితం
> కించిన్మాన్యదితి స్మరామి లలితే సర్వంతదాధ్యాత్మికం॥ 69

లక్ష్మికి వాసస్థానము పద్మమనియు, బ్రహ్మకమలములోనుండి యే ఉద్భవించెననియును హృదయాకాశముకు మేరలేదనిన్నీ చెప్పిన దంతయు, ఆధ్యాత్మికమనియే నేతలంచెద —— మనపెద్దలు, అక్షరా భ్యాసకాలమందే పంచాక్షరీమంత్రమును, అక్షరములను ఉపదేశించు చున్నారు. వారేపనిజేసినను, ఏమాటాడినను, విశేషార్థములోకూడి నవేగాని, నిరర్థకములైన వేవియునులేవు. ఇంకను రామాయణకథ అంతయు, ఆధ్యాత్మికముగానే కల్పించబడినది. అట్లుకాదేని, దశర థుని, కుమారుడు దశకంఠుని సంహరించెననిన ఎట్లు సమన్వయిం చగలదు!

> ఏతావద్విచితం మయాతి గహనం శాస్త్రం పురాణంతథా
> ప్రాప్తంనైవతతోఽధికం యదుదితం శ్రీకృష్ణయోగీశ్వరైః
> శాంతాత్మాహమహంస్వయం విదితవా నాత్మానమేవాత్మనా
> నిర్మధ్యాస్మిభవతు తేపిగురవో మన్మార్గబద్ధాదరాః॥ 70


ఇంతవరకకరణ్యప్రాయములగు శాస్త్రముల నన్నిటిని వెదకి చూచితిగాని శ్రీకృష్ణభగవానులచే అజ్ఞనుసరుప దేశింపబడిన దాని కంటె నతిశయమైనదేమియు నాకగుపడలేదు. నేనేకాంతమునజేరి నా అంతరాత్మచేనాఆత్మస్వరూపమును తెలిసికొంటినిగాన, పెద్దలందరును నామార్గము నాదరించెదరుగాక! స్వయంకృషివలన దెలిసికొనిన విష యము మరచిపోదు, గాని కొంచమూలస్యమగును. ఐననేమి! ఇదియె ఉత్తమపద్ధతి. శృతి — నాయమాత్మాప్రవచనేన లభ్యః అనికూడ గలదు.

ధన్యోహంకృతకృత్యఏవలలితే వాంఛానమేశోకికే
యాచేత్వామధునాథ వేద్యదిజను ర్ద్వేపేస్తు తేసన్నిధౌ
వేదాంతశ్రవణే నమేస్తిధిషణామంత్రేన యజ్ఞాదికే
త్వయ్యానందఘనే విశంతుసకలాబుద్ధ్యాదయ స్సాత్వికాః॥71

ఓలలితా? నేనింతవఱకు నీయుపాసనచేసి ధన్యుడనైతిని. నా కేమాత్రము ఈలోకములో గావలసిన వాంఛలేమియునులేవు, కాని నాకింతమాత్రాన జన్మరాహిత్యమగునని నమ్మకములేదు. వేదాంత శ్రవణమందాసక్తిలేదు, మంత్రములక్కఱలేదు, యజ్ఞాదిక్రతువుల నే చేయలేను. కాని నాసమస్తవృత్తులును సాత్వికములైనవై నిన్నాశ్ర యించియుండవలెనను కోరికకలదు. దానినిమాత్రము నీవనుగ్రహిం పక తప్పదు. నీయనుగ్రహమును సంపాదించగలిగితినేని నాకు లో కములో నసాధ్యమేముండును!

దీనిరహస్యము మనము సమగ్రముగ తెలిసికొని, మనజీవిత మును వ్యర్థముకాకుండగ కాపాడుకొనుచూ, సంసారమందేయుండి, సన్మార్గప్రవర్తకులమై ఉత్తమగతినిపొందుటకుప్రయత్నించవలయును. కర్మలను కర్మలే సంహరించవలయునుగాని మరివకలాగున సాధ్యము కాదు. అయితే 'జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసాత్కురుతే' అని చెప్పినదాని కర్థమేమన! జ్ఞానమనగా! శాస్త్రజ్ఞానముకాదు. సర్వం

బ్రహ్మమనే నిశ్చయజ్ఞానమని తాత్పర్యము. అట్టి జ్ఞానోదయము కలవారలై, పాషాణమువలెనున్న మహానుభావునికి ప్రారబ్ధమేది! కర్మయేది! నేననేజ్ఞానమేది! మనస్సేది! అట్టిస్థితి వచ్చేవరకున్నూ కర్మలను వదలకూడదు. ఇట్టిస్థితిని పొందుటకే, ఈగ్రంథారంభశ్లోకమందు ' శ్రీమాతా ' అని వక్కాణించి ప్రారంభించితి. లోకములో తల్లిదండ్రుల ఉభయులలోను, తల్లియే పిల్లలయందెక్కువ ప్రీతికలిగి యుండునుగాన ఈమెద్వారా, పాషాణప్రాయుడైన, బ్రహ్మమును జేరగోరితి. ఇందు నాయనుభవ మింకొక్కవిషయమును జెప్పెద. ఏమన! ఒకానొకప్పుడు, నాముందుజన్మమేమిజేసెదవని మాపరదేవత నడుగ, ఆమె నాకిట్లుత్తరవునుజెప్పెను. నేను పూర్వము కర్కటక లగ్నజాతకునిగ నుంటిననియును, ముందు మేషలగ్నజాతకుడుగ పుట్టెదననియును, సూత్రప్రాయముగ జెప్పినది. దానిని పట్టి నేనిట్లూహించుకొంటిని.




ప్రస్తుత మీజన్మయందు నాజాతకమిది. ఇందలి గ్రహస్థితి అంతయు ఇట్లేయుండి లగ్నములుమాత్రము మారుచుండినట్లు కనబడుచున్నది. ఆమారుటవలన కలిగిన విశేషములు నేను వ్రాసిన ' ఖేటకదర్శన ' మందు వివరించబడినవి. ఇందప్రస్తుతముగనుక నింతటితో విరమించితి.

ఇంతటి అభ్యాసదార్ఢ్యము కలిగినమీాదట ఇంకను 'త్వయ్యా నందఘనే' అని మొందులకంటినన!

" When in the slippery paths of youth,
With heedless steps I ran,
Thine arm unseen conveyed me safe,
And led me up to man.

అని 'వర్డ్స్వర్తు' Wordsworth అనుపాశ్చాత్య మహాకవి జెప్పినట్లు నన్ను శైశవమారభ్యా కాపాడుచూ వచ్చిన, నాయిష్ట దైవమునునేనెట్లు మరువగలుగుదును! గనుకనేనీమెనేనాజీవితాంతము వరకును, ముందుజన్మలయందునుగూడ నుపాశించుచుందును.

శృణ్వన్నిత్యమిదం ధునోతిదురితం నీచోపి ప్రాతఃక్రిమాత్
ధ్యాయం స్తత్పదపంకజే ప్రతిదినం శ్రేయః పదం చార్ఛతి
ఆహేద్ధం కుశలస్త్రిలింగమనుజః కౌండిన్యగోత్రోద్భవ
శ్రీమాన్జమ్మలమడ్క వంశతిలక శ్రీసూర్యనారాయణః॥ 72

ఈగ్రింధమును వినునట్టి పతితుడుకూడ, పాపమును బోగొట్టు కొని, క్రమముగ నాపరదేవతా పాదారవిందధ్యానముచేయుచు ఐహిక సుఖముల నన్నిటిని యథేచ్ఛగపొంది మోక్షమునుగూడ పొందగలడు.

అని, త్రిలింగదేస్థుడును కౌండిన్యసగోత్రసంభవుడును, జమ్మలమడక వంశజుడునైన సూర్యనారాయణ పలికెను.

ఇందు చెప్పబడిన విషయములలో కొన్ని తొందరబాటుమాటలున్నట్టు కనబడుచున్నవి. వాటిని, బుద్ధిశూన్యమై కేవలమనఃకల్పితములగు స్వప్నకాలములయందు మానవులు చేయు ప్రసంగముల వంటివని యూహించి నన్ను క్షమించెదరుగాక.

మరియు, శాస్త్రసాంప్రదాయములలో నేమైన పొరబాట్లున్న వుండవచ్చును. నేను మిక్కిలి అసంస్కారినిగాన వాటిని యుక్తి యుక్తముగ బోధచేసిన ముందు సవరణ చేసికొనుచున్నాను.

యావద్గ్రంథమిమంభూమ్యాంపఠేయు ర్విబుధా నరాః
తావత్స్యాచ్ఛివంమేస్యా దితిమత్వా ప్రకాశితం॥ 73

ఎంతవరకు పెద్దలీ గ్రంథమును లోకములో బారాయణచేత్రోచుందురో అంతవరకు నాకును క్షేమము కలుగగలదనే విశ్వాసముయు దీనిని ప్రకటించుట కంగీకరించితి. నేనీగ్రంథ ప్రాస్తావిక శ్లోకములో, పరదేవతాపదధ్యానముచువదలి పరుగులిడుచున్న నామనస్సును పట్టుటకు కళ్ళెములనుగా నీగ్రంథరచన చేయుచుంటినని మనవిచేసితి. అయితే ప్రకటించు టెందులకని, ఎవ్వరైనను ప్రశ్నించ వచ్చును. దానికిది యర్థమని విశదపరచినాను.

ప్రమోదే వత్సరే మాఘే మమజన్మ దినే శుభే
జయత్యాం భానుసప్తమ్యాం ప్రమోదేన ప్రకాశితం॥ 74

చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్యశ్శుభంభవతు.

ఇతిమణిద్వీపం.

సమాప్తం.

ఈగ్రంథము మహిషూర్ గ్రామమున 1908 సంవత్సరములో ప్రారంభించబడి ప్రమోద సంవత్సర మాఘ శుద్ధ సప్తమి రోజున అనగా నాజన్మదినమైన రథసప్తమిరోజున పూర్తి చేయబడినది.

ఈగ్రంథమును ప్రకటించదలచి పండిత పరిష్కారము చేయించునపుడు పెద్దలందరును దీని కాంధ్రతాత్పర్యముకూడ నుండినగాని, ఉపయోగించదని చెప్పుటచే, దానికై యోచించుచుండ బ్రహ్మశ్రీ బుర్రా బాలకృష్ణమూర్తిశాస్త్రిగారు తామీపనిని జేసెదమని పూనుకొని కడుశ్రద్ధవహించి అచిరకాలములో మాకిది పూర్తిచేసి ఇచ్చినందులకై వీరికి మాసంఘమువారు కృతజ్ఞతా పూర్వకమైన వందనముల నర్పించుచున్నారు.

ఇట్లు,

ప్రకాశకసంఘము.

**JAMMALAMADAKA BROTHERS,**

PUBLISHERS OF

**Sri Lalita Grandha Mala Series,**

***Ramarao Peta.***

***COCANADA,***

***East Godavari District.***

# శ్రీమత్పంచదశీస్తోత్రం

కల్యాణామృతవర్షిణీం కులపథధ్వాంతైక సంచారిణీం
కల్యాణాంబునిధిం కళావిలసితాం కందర్పసంజీవినీం।
కర్మారణ్యవిహారిణీం కువలయా వాసాం క్రితుధ్వంసినీం
కాంతాం కర్మఫలప్రదాం హృదిసదా ధ్యాయామి కామేశ్వరీం॥

**2**

ఏకామేకరసాం తరంగకలితాం తామేథమూనాంశివా

హ్రీంకారాచ్ఛ సుజాత మౌక్తికమణే హ్రీంకారసౌదామిని
హ్రీంకారాంబుజభృంగికే నతిరియం హ్రీంహ్రీం నమో హ్రీంనమః।

## 6

హంసే హంసరథాధిరూఢగమనే హర్యక్షయానప్రియే
హస్త్యశ్వాది పదాతికావిలసితే హంసాగ్ని సోమేక్షణే।
హాహాకారకృదుగ్రరాక్షసగణే హత్యాదిపాపాపహే
వందేత్వాం హరిణేక్షణే హరనుతే హానిర్నఘే జాతుహే॥

## 7

సారాసారవిచక్షణే సహృదయే సర్వేశ్వరాలింగితే
సానందే సకలార్థదాయిని సుధా ధారాభివర్షప్రదే।
సంసారార్ణవతారణైకచతురే సంగీతలోలోద్యమే
సర్వోత్కృష్టపదప్రదాననిపుణే త్వాం నౌమి సిద్ధేశ్వరి॥

## 8

కంజాతాయతలోచనే కవికులత్రాణే క్వణత్కంకణే
కావ్యాలాపవినోద భాసురముఖే కాంతార్ధదేహాంచితే।
కోపాటోపవిదగ్ధశత్రునివహే కాంతామణే క్లీంనుతే
ధన్యస్త్వాంసముపైతి శాంతమనసా కంఖంనమః క్రోంనమః॥

## 9

హేరంబప్రసవిత్రిహాటసనిభే హృష్టాంతరంగేనమో
హేలాలాంఛితమందహంసగమనే హుంహుంకృతానీకిని।
హస్తన్యస్త సమస్తలోకనివహే హస్తాంబుజాబ్జేనమో
హాహావీజితచామరే హాతతృషే హారాననేతేనమః॥

## 10

లీలామానుషవిగ్రహాం లఘుతరాం లంబోదరాహ్లాదితాం
లాభాలాభవివర్జితాం లయకరీం లక్ష్మీం లసత్పద్మనీం।
లోలేందీవరలాంఛితాం లవమనూద్దిష్టాగకూటత్రియాం
లబ్ధైశ్వర్యసమున్నతిం హృదిసదా వందేజగచ్చంద్రికాం॥

## 11

హ్రీంకారాద్రిగుహాప్రచండ నినదత్కంఠీరవే హ్రీంనమో
హ్రీంకారేభసమూహకేళికుతుకే హ్రీంకారచింతామణే।
హ్రీంకారాక్షరవందివందితపదే హ్రీంకారచింతాపరే
హ్రీంకారప్రసవిత్రి నౌమిసతతం హ్రీంహ్రీంనమో హ్రీంనమః॥

## 12

సర్వజ్ఞేసకలేష్టదేసురుచిరే సర్వాత్మికే సర్వగే
సర్వానందకరే సమస్తజగదుత్పత్త్యాదిదక్షేనమః।
స్వాధ్యాయప్రతిభే సుమంగళకరే సౌందర్యరత్నాకరే
త్యక్త్వాన్యాన్ఛరణంగతోఽస్మి నసహే మాంపాహితాపత్రయాత్॥

## 13

కంసధ్వంసకరీం కృతాంతశమనీం కాకాసురోన్మూలినీం
కందర్పానలదర్పహాం కరితునిభాం కామేశ హృద్భృంగికాం।
కల్లోలామృతసాగరైకనిలయాం కుందప్రసూనప్రభాం
కాళీంకామకళాం ప్రహృష్టమనసా త్వామర్చయామ్యుత్సుకః॥

## 14

లక్ష్మ్యాంలక్షణలక్షితాంగలతికాం లబ్ధాకృతిం భావయే
లంకానాయక నాశహేతుజననాం లబ్ధోన్నతిం చింతయే।
లీలాలాలస కామినీజననుతాం లోలేక్షణాం లాలయే
లింగాలింగనతత్పరాం లిపిముఖీం లాస్యప్రియామాశ్రయే॥

## 15

హ్రీంకారేందుకళావతంసరుచిరాం హ్రీంకారగానోత్సుకాం
హ్రీంకారాంబరభాస్వదర్కవిమలాం హ్రీంకారభూభృన్నిభాం।
హ్రీంకారద్రుమకోటరాంతరశుకీం హ్రీంకారకందాంకురాం
హ్రీంకారాదిసమస్తమంత్రజననీం హ్రీంహ్రీంనమోహ్రీంనమః॥

## 16

శ్రీమంత్రాక్షరమాలికాస్తవమిమం యోవాపఠత్యన్వహం
తద్దేహేత్రిగుణాత్మికా శివతమా లక్ష్మీర్వసత్యాదరాత్।
జిహ్వాగ్రేచసరస్వతీ హృదిపునస్సర్వేశ్వరీ చిత్సుఖీ
తద్గోత్రంసుఖమేధతే సుయశసా ప్యాచంద్రతారాగణం॥

Burdwan

1—9—22

ఈస్తోత్రము మంత్రతుల్యమైనదిగనుక గురుముఖతః ఉపదేశమును పొందిపఠించవలయును.

ఇచట పంచదశీ మంత్రముయొక్క ఔన్నత్యమును కొంత విశదపరచెద. ఏమన? ఇదియు గాయత్రీమంత్రముతో అక్షరముల లోను, మహిమలోనుగూడ తుల్యమైనదియె. ఎట్లన! గాయత్రియందు 24 అక్షరములు గలవు. పంచదశియని పేరుపెట్టుకొని 24 అక్షరముల నెట్లుధరించినదనిన?

పంశదశి = అనగా = 15 —— దీనిలోని 3 బీజాక్షరములను తీసివేయగా, 12 అక్షరములు మిగులును. ఈ ఒకొక్క బీజమందు 4 గేసి అక్షరములు గలవు 4 × 3=12 నూ,

మొదటివి—12 నూ, మొత్తం 24

అక్షరములగుచున్నవి=గాయత్రికి అర్థమేమన? బుద్ధివృత్తులను బాగు చేయుటయే దీనియందలి ఫలితము. దానితోనే సమస్తకార్యములును సిద్ధించగలవు. ఆఅర్థమునే శంకరభగవానులు పంచదశికిని జెప్పిరి గాన రెండును సమస్తవిధములా సమానములని వప్పుకొనక తప్పదు. గనుకదీనియందా మంత్రాక్షరములే ప్రతిశ్లోకమందు 10 దేశి కూర్చబడినవిగనుక మంత్రతుల్యముగ పఠించవలయునని యభిప్రాయము.

# కామదహన స్తోత్రం

1

శంభో త్వం చతురాననోఽసి జగతాం ప్రాణోఽసి భూతాధిపో
వ్యానస్త్వం కులపాలక స్మరహరో జీవేష్వపానాభిధః।
త్వద్రూపం ప్రణవాత్మకం శివకరం సేవే శివం దేహి మే
నోచేత్త్వచ్ఛివనామకం శివకరం వ్యర్థం యశః స్యాద్ధ్రువం॥ 1

2

శంభో! తావకలోచనానలశిఖా దగ్ధస్స్మరః పామరః
సంజాతః పునరప్యనూనబలవా న్నీరోగోఽభవత్తామసః।
వ్యర్థం వీర్యమహో! తవైవ శృణు మే స్నిగ్ధం వచ స్సాంప్రతం
మూలం తస్య మనస్తదేవ హరనో జాయేత లోకే పునః॥ 2

3

శంభో! పన్నగభూషణోఽసి గిళితం తత్కాలకూటం పురా
బాధం తే విషయేంద్రియేషు విషధరాధత్తుం సమర్థోనహి
తస్మాత్తాన్సకలాన్దదామి కృపయా స్వీకృత్యదుశ్చేష్టితా
న్ధన్యం మాం కురు దేవదేవ! కరుణాసింధో! నమస్తే నమః॥ 3

4

ఐశ్వర్యం తవ సేనకాస్తురుచిరం నూనం లభంతే ప్రభో!
కింభిక్షాశన మీశ్వరస్య తవహి యుక్తం నమృత్యుంజయ।
మద్దత్తం పరమామృతం హిమకరస్రస్తం యథేష్టం పిబ
పార్వత్యా గణనాయక ప్రభృతిభి ర్మయ్యేవవాసం కురు॥ 4

5

కిం తే మూర్ధ్ని జటాకలాపఉరగాః కంఠే కిమంగేష్వహో
కింతద్భస్మ కపాలభోజనమిదం కిం తే! దిగేవాంబరం।

ఆ!!జ్ఞాతంవిచ్ఛినోపికుండలధరాం భార్యాంమనోన్మాదిత
స్వాసేతేహృద యాలయే కులసతీ తుభ్యం దదామ్యేహిమాం।

## 6

మాతంగీతవసుందరీ కథమహో! లింగాకృతిస్తేవపుః
పుత్రిః కింను! గజానన స్సుఖతమా శయ్యాపరేతస్థలం।
తత్రాప్యున్నత సార్వభౌమపదవీం ప్రాప్నోషివిశ్వేశ్వర!
జ్ఞేయంనో మహిమాసురా సురగణైర్వందే పదంతేముదా॥ 6

## 7

కైలాసాద్రివిచిత్రచిత్రితమణి ప్రాసాదమధ్యస్థిత
స్ఫూర్జద్ధాటకరత్నమౌక్తిక లసచ్ఛయ్యాధి రూఢాం శివాం।
గాయంతీషు సురాంగనాసు మధురం వృత్తం కృతం యత్త్వయా
తేనస్త్రీగణలాలసస్త్వ మధునా మారప్రియ శ్శంకర!॥

## 8

యద్దక్షాధ్వరవంచనా నలహతా ప్రాణప్రియా సుందరీ
యత్త్వద్భస్మనిధాయమూర్ధ్ని విరహోద్భ్రాంతోసి సర్వాదిశః।
యత్తాప్త్యై కృతవాన్తపశ్చవిపినే ఘోరంసమా శ్శాశ్వతీః
తేనత్వంస్మరవంచితస్త్వమధునా నోవంచక త్ర్యంబక॥

## 9

శక్తిశ్చేత్తవభీమకామహతకం నిర్మూలయక్షోభణం
భీమశ్చేచ్ఛిన తుచ్ఛకామహతకం లోకస్యసంక్షోభణం।
రుద్రశ్చేద్ధనతుచ్ఛకామహతకం శాంతస్యవిద్వేషణం
శూలంచేద్ఘనమస్తికామహతకం నామావశేషంకురు॥

## 10

కింకష్టం!సుమసాయకస్యహననం పంచైవతస్యేషవః
కింకష్టం! విజితస్యచెక్షుధనుషో నిర్వాసయారాత్ఖలం।

కింకష్టం! శుకసైనికావికసనం భీమంపునర్దర్శయ
ద్రాంద్రాంద్రావయ నీచకామహతకం ప్రేతాలయం ప్రావయ॥

## 11

ధిగ్జాల్మన్చపలాత్మకస్మరసదా గూఢం త్యజస్యా శుగా
నిఃశంకద్యుద్ధమరే!పుమానసి యదద్రాగేహిమే సమ్ముఖం।
నారాచాన్నబిభేమి పేలవతరా న్బాహ్వోర్బలం దర్శయా
క్లీబోనాస్మి కరోమి బాహుసమరం భీమోహమేహ్యేహిమాం॥

Burdwan 25—9—22

సమస్తేంద్రియ చాపల్యములలోను ఉపస్థేంద్రియపు లౌల్యమేవిశేషానర్థదాయకమైనది గనుక ఆధ్యాత్మిక స్వరూపుడగు పరమ శివునిట్లు సదాస్తుతిచేయనగును.

— —

146 – 27

# శ్రీ లలితా గ్రంథమాలా రత్నములు

1. మణిద్వీపము.
2. ఖేటకదర్శనము.
3. అసందర్భసంధ్యాసందర్భము.
4. సాంఖ్యసూత్రములు.
5. వేదాంతసూత్రములు.
6. యోగసూత్రములు.
7. ధర్మసూత్రములు
8. సర్వవేదాంతసారసంగ్రహము
9. శతశ్లోకి.
10. ప్రౌఢానుభూతి.
11. యోగతారావళి.
12. హస్తామలక భాష్యము.
13. మనుస్మృతి.
14. సర్వదర్శన సంగ్రహము.
15. లలితోపాసన.

(9–11) శంకరభగవానులు వ్రాసినవి.

ఈ మొదలగునవన్నియును మూలముసహా ఆంధ్రతాత్పర్యము తోకూడ సుకబోధకముగ నుండునటుల ప్రచురించబడును.

2-1-53

Rs. 2-0-0